

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

ఎన్నికల ముందు యువతకు అనేక హామీలిచ్చి వారి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వారి నెత్తిన భస్మాసుర హస్తం పెట్టారు. ఖాళీగా ఉన్న 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసి.. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానంటూ యువతను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వచ్చాక ఎలాంటి జాబ్ క్యాలెండర్ విడుదల చెయ్యకుండా నిరుద్యోగులను వంచించారు. వచ్చే ఎన్నికల్లో యువతే వైసీపీకి తగిన బుద్ధి చెప్పాలి.

- నారా చంద్రబాబునాయుడు

అవే అబద్ధాలు మళ్లీ వల్లెవేత
జగన్ ఒంగోలు సభపై
మండిపడ్డ సోమిరెడ్డి
6

త్వరలోనే
తెదేపా బీసీ డిక్లరేషన్
- కొల్లు రవీంద్ర
9

ఇసుక దోపిడీమురా
మొత్తం జైలుకే: పట్టాబి
10

## టీడీపీ- జనసేన తొలి జాబితా నేడే

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం-జనసేన మధ్య చర్చలు కొలిక్కి రావడంతో అభ్యర్థుల తొలి జాబితా శనివారం ప్రకటించనున్నారు. ఉదయం 11గంటల తర్వాత ఇరుపార్టీల అధినేతలు ఒకే వేదికపైకి వచ్చి అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటిస్తారు. జాబితా ప్రకటనకు ముందు అందుబాటులో ఉన్న ముఖ్య నేతలతో తెలుగుదేశం అధినేత చంద్రబాబు కీలక సమావేశం నిర్వహించనున్నారు.ఈమేరకు అచ్చెన్నాయుడు, యనమల రామకృష్ణుడు, పయ్యావుల కేశవ్, కొల్లు రవీంద్ర, చిన రాజప్ప, నక్కా ఆనందబాబు,తదితరనేతలకు అధిష్టానం నుంచి పిలుపు వెళ్లింది. సీట్ల సర్దుబాటు, అభ్యర్థుల ప్రకటనపై ముఖ్యనేతలతో అధినేత చర్చిస్తారు. భేటీ అనంతరం కీలక ప్రకటన చేస్తారని పార్టీ వర్గాల సమాచారం. స్పష్టమైన అవగాహన కుదిరిన స్థానాలతో తొలి జాబితాను ప్రకటించి కార్యకర్తల్లో జోష్ పెంచాలని ఇరుపార్టీల యోచనగా ఉంది. ఉమ్మడి కార్యాచరణను వేగవంతంచేసే దిశగా తెలుగుదేశం-జనసేన కసరత్తు ముమ్మరంచేశాయి.ఎవరు ఎక్కడ పోటీ చేయాలనే అంశంపై పార్టీ నేతలు, శ్రేణులకు స్పష్టత ఇచ్చే ప్రక్రియను చంద్రబాబు, పవన్ కల్యాణ్ వేగవంతం చేశారు. శుక్రవారం సాయంత్రం చంద్రబాబు, లోకేష్ హైదరాబాద్ నుంచి ఉండవల్లి నివాసానికి చేరుకోగా.. పవన్ కల్యాణ్ విడిగా అమరావతికి చేరుకున్నారు. దీంతో అభ్యర్థుల ప్రకటనపై ఇరు పార్టీల నేతలు, కార్యకర్తలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. ఈనెల 28న తాడేపల్లిగూడెంలో తెదేపా- జనసేన ఉమ్మడిగా నిర్వహించే భారీ బహిరంగ సభకు ముందే జాబితా ప్రకటనకు ఇరుపార్టీల అధినేతలు నిర్ణయించారు.

# తెదేపా ఊపిరి బీసీలు
# ఈ బంధంతో బెంబేలెత్తుతున్న జగన్‌రెడ్డి

- అసత్యాల ప్రచారానికి దిగజారిన జగన్ మూక
- తాత రాజారెడ్డి హయాం నుంచి కొనసాగుతున్న బీసీ విద్రోహ వైఖరి
- నిధులు, నియామకాల్లో బీసీలకు మొండిచెయ్యి
- జగన్‌ను నమ్మలేమంటున్న బీసీలు
- నాలుగు దశాబ్దాలకు పైగా బీసీలకు అండగా నిలుస్తున్న తెదేపా
- బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం చేస్తామన్న చంద్రబాబు

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన మూడునెలల్లో ముగియనుంది. గత సంవత్సరం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారపార్టీకి తెదేపా చేతిలో ఎదురైన ఘోర పరాజయం, ఇటీవల తరచుగా రానున్న ఎన్నికల్లో జగన్ ఓటమి తథ్యమంటూ వస్తున్న సర్వేలు, జగన్‌రెడ్డి సొంతంగా చేయించుకున్న ఐ ప్యాక్ సర్వేలు, 'గడపగడపకు ప్రభుత్వం' కార్యక్రమంలో వైసీపీ శాసనసభ్యులకు ఎదురైన భారీ నిరసన, ముఖ్యమంత్రి సభలనుంచి పారిపోతున్న జనం, ఇటీవల ముగిసిన శాసనసభ చివరి సమావేశాల్లో జగన్‌రెడ్డికి ముఖం చాటేసిన మంత్రులు, సొంత పార్టీ ఎమ్మెల్యేలు, తెదేపా అధినేత చంద్రబాబు సభలకు వస్తున్న ప్రజా స్పందన, హోరెత్తుతున్న యువనేత లోకేశ్ శంఖారావం, తెదేపా-జనసేన పొత్తు... వీటితో తన సినిమాకు త్వరలో తెరపడనుందని ముఖ్యమంత్రికి స్పష్టమైంది.



- మిగతా 2లో...

41 కౌంట్‌డౌన్ కామెంట్రీ



ఒంగోలులో ఇళ్ల పట్టాల పంపిణీ ఓ సువర్ణాధ్యాయం. ఇది దేశంలోనే ఒక చరిత్ర. ఆస్తిమీద అక్కచెల్లెమ్మలకు హక్కు కల్పిస్తున్నది -వాళ్లను మిలియనీర్లు చేయడానికే. ఇది నా సంకల్పం.
- సీఎం జగన్మోహన్ రెడ్డి

ఇవ్వామిచ్చేశామని
ఇళ్లపట్టు.. ఇచ్చామని!
డప్పుకొట్టి చెప్పడాన్ని
గొప్పేమది జలగన్నా!!

బతిమాలి బామ్మాలి..
బాలినేన్ని బుజ్జగించె!
జనంమీద ప్రేమలాగ
గొప్పేమది జలగన్నా'!!

సెంటుభూమి -సైటు మీద
కోట్ల లెక్క -తేలె గదా..
ఆ సీక్రెట్ తెలియనిదా..
గొప్పేమది జలగన్నా..!!

ఒంగోలును అలకగానె
రాష్ట్రానికి పండగా..!
లెక్కలతో ఆశపెట్టు..
ఫ్యాను పార్టీ దండగ!!

-మహాదేవ

# జగన్ కుట్రలను ఛేదించుకుని పోరాడాలి

- ఎన్నికల కురుక్షేత్రంలో సై అంటూ ముందుకు కదలాలి
- వైసీపీ అరాచకాలను ఎదిరించి గెలవాలి
- సత్యవేడు నియోజకవర్గ ప్రజలకు భువనమ్మ పిలుపు

5



## అండగా ఉంటాం.. ఆందోళన వద్దు

5 కార్యకర్తల కుటుంబాలకు భువనమ్మ భరోసా..

## జగన్ ఇసుక దోపిడీపై నేడు టీడీపీ, జనసేన ఆందోళనలు

- అచ్చెన్నాయుడి పిలుపు

2

## సెంటు స్థలాలు, ఇళ్లు రెండూ పెద్ద స్కాం

పేదల ఇళ్లనిర్మాణ హామీలో మాటతప్పి, మడమ తిప్పిన జగన్
- కనకమేడల

8

# మంత్రాలయంలో మహా మాయగాడు



- సైలెంట్ క్రైం క్రోకడైల్.. బాలనాగిరెడ్డి
- ఐదేళ్లలో రాజకీయ రైతు ఆస్తి 1800 కోట్లు
- సెగ్మెంట్‌ను ఫ్యామిలీకి పంచేసిన ఎమ్మెల్యే
- చేతికి మట్టి అంటకుండా అక్రమ దందా
- కనుసన్నల్లో ఇసుక, మద్యం, గ్రావెల్ మాఫియా

- వివరాలు 7వ పేజీలో..

# తెదేపా ఊపిరి బీసీలు

## ఈ బంధంతో బెంబేలెత్తుతున్న జగన్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో దింపుడు కళ్లం ఆశగా కుటిల రాజకీయాలకు దిగజారింది జగన్‌బృందం. తెదేపా-జనసేన పొత్తుకు ఆటంకాలు కల్పించడం, తెదేపాకు సంప్రదాయంగా మద్దతిస్తున్న వెనుకబడిన తరగతుల వారిలో (బీసీల్లో) అపోహలు కల్పించడం ఈ కుట్రలో భాగాలే.

### బీసీలు తెదేపాకు వెన్నెముక

1982లో తెలుగుదేశం ఆవిర్భావం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక, రాజకీయ మార్పుకు నాంది పలికింది. అప్పటి వరకు అగ్రకులాల కనుసన్నల్లో నడిచే రాజకీయం కొత్తరూపు సంతరించుకుంది. జనాభాలో అర్ధభాగం పైగా ఉండే బీసీలు రాజకీయ సాధికారతకు బహుదూరంగా ఉండిపోయారు. ఈ పరంపరను స్వర్గీయ నందమూరి తారక రామారావు సమగ్రంగా మార్చివేసి బీసీలకు శాసనసభ, స్థానికసంస్థల్లో సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కల్పించి వారిలో నూతన చైతన్యానికి పునాదివేశారు. ఆసమయంలో ముందుకొచ్చిన బీసీ నాయకులు దశాబ్దాల పాటు రాష్ట్ర రాజకీయాల్లో ప్రధానపాత్ర వహించారు. ఆ విధంగా తెలుగుదేశం పార్టీ, బీసీల మధ్య అవినాభావ సంబంధం ఏర్పడి ఇప్పటి వరకు కొనసాగుతోంది.

2019 ఎన్నికల్లో తెదేపాకు పెద్దఎత్తున వ్యతిరేక ఫలితాలు వచ్చినా.. గౌరవనీయమైన 40శాతం ఓట్లను పొందగలిగింది. అత్యధిక జనాభా అయిన బీసీల మద్దతు ఉండటం వల్లే అది సాధ్యమైందని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఓటమి అంచున ఉన్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఈ బంధాన్ని ఇలా కొనసాగించకూడదని కుట్రలకు తెరతీశాడు. ఇందులో భాగంగా తన అవినీతి మానస పుత్రిక 'సాక్షి'లో అవాకులు, చవాకులు, అసత్యాలతో రోత రాతలు మొదలు పెట్టించాడు. సాక్షి శుక్రవారం సంచికలో బలహీనమైన, పొసగని సమాచారంతో బీసీలు చంద్రబాబుకు దూరమవుతున్నారని ఒక అసత్యకథనాన్ని వండి వడ్డించాడు.

### జగన్‌రెడ్డి బీసీల వ్యతిరేక నైజానికి నిదర్శనాలు

41 సంవత్సరాలుగా తెదేపాకు అండగా నిలిచిన బీసీలను పార్టీకి దూరం చేయడం తన తరం కాదని తెలిసినా జగన్ రెడ్డి నైరాశ్యంతో కుట్రలకు తెరతీశాడు. అయితే గత ఐదేళ్లుగా జగన్ రెడ్డి పెత్తందారీతనాన్ని, స్పష్టమైన బీసీల వ్యతిరేకతను నిశితంగా గమనించిన బీసీలు ఆయన ఉచ్చులో ఎట్టి పరిస్థితుల్లో పడరనే నిజాన్ని ఆయన తెలుసుకోలేని స్థితిలో ఉన్నారు. తన తాత కాలం నుంచీ వెల్లడైన ఈ పెత్తందారీ మానసికత, బీసీలను అవమానిస్తూ వస్తున్న తీరుకు పెద్ద చరిత్రే ఉంది. క్లుప్తంగా..

1. చేనేతవర్గానికి చెందిన జింకా వెంకట నర్సయ్యను దారుణంగా హత్యచేసి, ఆయన బ్రైరైటీస్ గని ఆక్రమణతో ప్రారంభమైన జగన్ తాత రాజారెడ్డి పెత్తందారీ, దోపిడీ ప్రస్థానం అప్రతిహతంగా నేటికీ కొనసాగడం బీసీలు ఎన్నటికీ మరువలేరు
2. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు చంద్రబాబు 10శాతం పెంచగా, దానికి కోతపెట్టి 16,800 మంది బీసీలను రాజకీయ ప్రాతినిధ్యానికి దూరం చేసిన ఘనత జగన్ రెడ్డిది.
3. గత ఐదేళ్లుగా బీసీలపై జరుగుతున్న నిరంతర దాడులు, వందలాది హత్యలు దేనికి తార్కాణం? తోట చంద్రయ్య, కంచర్ల జల్లయ్యయాదవ్ వంటి ఎంతోమంది బీసీలు నిర్దాక్షిణ్యంగా హత్యకు గురైనా ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌రెడ్డి నోరు విప్పి ఖండించి, వాటిని ఆపడానికి ఎట్టిప్రయత్నం చేయలేదు.
4. సామాజిక న్యాయమంటూ నిరంతరం కపట నాటకాలు ప్రదర్శించే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కనుసన్నల్లో బీసీ మంత్రులకు ప్రత్యక్షంగా జరిగిన పలు అవమానాలను రాష్ట్ర ప్రజానీకం ప్రత్యక్షంగా చూసింది.
5. తన సామాజిక వర్గానికి చెందిన సామంతుల ముందు బీసీ మంత్రులు మోకరిల్లడం, కూర్చోవడానికి కనీసం వారికి కుర్చీకూడా ఇవ్వకపోవడంతో సభాంతం వరకు బేలగా నిలుచుండిపోయిన ఘట్టాలు బీసీల మనసుల్లో బలంగా నాటుకుపోయాయి.
6. బీసీలు ఎక్కువగా ఉండే జిల్లాలన్నింటిపై పెత్తనం సాగించేందుకు తన కులం వారిని నియమించుకున్న ముఖ్యమంత్రిని వంచనకు గురైన బీసీలు ఎన్నటికీ నమ్మలేరు.
7. నామినేటెడ్ పదవులు, సలహాదారుల నియామకాల్లో సగభాగం బీసీలకు ఇస్తామన్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి, ప్రధాన పదవులన్నీ తనవర్గం వారికి ఇచ్చుకొని.. బీసీల్లో సామర్థ్యరాహిత్యంవల్లనే వారికి ఇవ్వలేక పోతున్నామని అవమానకరంగా శాసన సభ సాక్షిగా మాట్లాడటం జగన్‌రెడ్డి బీసీ వ్యతిరేక మానసికతను స్పష్టం చేసింది.
8. గతంలో చంద్రబాబు ప్రభుత్వం చేపట్టిన బీసీ భవనాల నిర్మాణాన్ని అర్థాంతరంగా నిలిపివేయడం, చేతివృత్తులపై ఆధారపడే బీసీలకు ఎంతగానో ఉపకరించిన 'ఆదరణ' పథకాన్ని రద్దుచేయడం, బీసీ సంక్షేమ నిధుల్ని దారి మళ్లించడం, పలు బీసీ సంక్షేమ పథకాలరద్దువంటి చర్యలు ముఖ్యమంత్రి బీసీ వ్యతిరేకతను ఎత్తిచూపుతున్నాయి.
9. ఇసుకదోపిడీ వంటి జగన్‌రెడ్డి నిర్దాక్షిణ్య చర్యలతో 40లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడగా, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, స్టడీ సర్కిళ్లు, విదేశీవిద్య లాంటి పలుపథకాల రద్దువల్ల బీసీలు తీవ్రంగా నష్ట పోయారు.
10. 56 బీసీ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటుచేసి బీసీలను ఏదో ఉద్ధరించామని డాంబికాలు పలికిన జగన్‌రెడ్డి.. ఒక్క కార్పొరేషన్‌కు కూడా ఒక్క రూపాయి నిధులు ఇవ్వకుండా నయవంచనకు పాల్పడ్డాడు.

### బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పాలనలో దాడులు, హత్యలు, అరాచకాలు, ఆక్రమణలు, అవమానాలకు బీసీలు నిరంతరం గురైన నేపథ్యంలో వారి రక్షణకోసం వచ్చే ఎన్నికల అనంతరం తెదేపా-జనసేన ప్రభుత్వం ప్రత్యేక చట్టం చేస్తుందని ప్రకటించిన చంద్రబాబు వెనుకబడిన తరగతుల వారి మనసులు గెలుచుకున్నారు. ఈ ప్రకటనతో గత ఐదేళ్లుగా ఎంతో వేదనకు గురైన బీసీలు తెదేపాకు మరింత దగ్గరయ్యారని, దీంతో నైరాశ్యానికి గురైన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తెదేపా నుంచి బీసీలను దూరం చేసే కుట్రలకు తెరతీశారని,ఈ దిశలో ఆయన పరాజయం తథ్యమని పరిశీలకులు అంటున్నారు.

### జగన్‌రెడ్డిపై బీసీ నేతల వ్యాఖ్యలు

ఇటీవలి కాలంలో వైసీపీకి చెందిన బీసీ అగ్రనేతలే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నిజస్వరూపాన్ని వెల్లడించారు. అధికారపార్టీలో సామాజిక న్యాయం నేతి బీరకాయలా ఉందని, బీసీలకు న్యాయం జరిగే పరిస్థితి ఏ మాత్రం లేదని, జగన్ ఒక అర్జునుడిలా, మేమంతా కౌరవుల్లా మాట్లాడతారని జంగా కృష్ణమూర్తి బహిరంగంగా వ్యాఖ్యానించారు. వైసీపీలో బీసీలకు పెద్ద పీట వేస్తున్నా రనేది శుద్ధ అబద్ధమని, బీసీలు అణచివేతకు గురువ తున్నారని నిరసన వ్యక్తం చేస్తూ కర్నూలు లోక్‌సభ సభ్యులు డాక్టర్ సంజీవ్‌కుమార్ అధికారపార్టీ నుంచి వైదొలిగారు. నన్ను నియోజకవర్గ ప్రజలు గుర్తించినా జగన్ ఏనాడూ గుర్తించలేదని అధికారపార్టీకి ఇటీవల రాజీనామా చేసిన శాసన సభ్యుడు కొలుసు పార్థసారథి వాపోయారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో ఇష్టం లేకపోయినా మనసు చంపుకొని పనిచేయాల్సి వస్తోం దని అధికారపార్టీకి చెందిన సీనియర్ బీసీ నాయకుడు మోపిదేవి వెంకట రమణ చేసిన వ్యాఖ్య ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిలోని అపరిచితుడిని బయటపెట్టింది.

జగన్‌రెడ్డి వికృత బీసీ వ్యతిరేకతకు భిన్నంగా తెలుగుదేశం పార్టీ నాలుగు దశాబ్దాలకు పైగా వారికి పెద్దపీట వేస్తూ, వారి గొంతుకలకు బలాన్ని చేకూరుస్తూ, వారి సామాజిక, రాజకీయ, ఆర్థికాభివృద్ధికి అన్ని అవకాశాలను అందించే కృషిచేస్తూ వస్తోంది. అటువంటి చిత్తశుద్ధి కలిగిన పార్టీ నుంచి వెనుకబడిన తరగతుల వారిని దూరం చేయడంలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎట్టిపరిస్థితుల్లోనూ కృతకృత్యుడు కాలేదని రాజకీయ విశ్లేషకుల ఏకాభిప్రాయం.

## జగన్ ఇసుక దోపిడీపై నేడు టీడీపీ, జనసేన ఆందోళనలు

- అన్ని రీచ్‌ల వద్ద నిరసనలకు అచ్చెన్నాయుడి పిలుపు
- కేంద్ర కమిటీ, ఎన్జీటీ తప్పుబట్టినా జగన్ ఇసుక దోపిడీ ఆగలేదని విమర్శ

అమరావతి: నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జీటీ), కేంద్ర కమిటీ తీవ్రంగా తప్పుబట్టినప్పటికీ రాష్ట్రంలో జగన్‌రెడ్డి ఇసుక దోపిడీ మాత్రం అగటం లేదని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. జగన్ ప్రభుత్వ ఇసుక దోపిడీని ఎండగట్టేలా శనివారం (24వ తేదీ) రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఇసుక రీచ్‌ల వద్ద టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టనున్నట్లు ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు తెలిపారు. వైసీపీ అధికారంలోకి రాగానే అప్పటివరకూ టీడీపీ అమలు చేసిన ఉచిత ఇసుక విధానాన్ని రద్దు చేసిందన్నారు.

ఇసుక అక్రమ తవ్వకాలతో జగన్ రెడ్డి 5 ఏళ్లలో రూ. 50 వేల కోట్లకు పైగా లూటీ చేశారు. రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలు నిజమేనని కేంద్ర ప్రభుత్వ పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ (ఎంఓఈఎఫ్) కమిటీ నిర్ధారించింది. అక్రమ తవ్వకాల ఫోటోలు, నకిలీ బిల్లు పుస్తకాలు, తదితర ఆధారాలతో సహా ఎన్జీటీకి కేంద్ర కమిటీ నివేదిక సమర్పించింది. ఈ నివేదిక చూసి విస్మయం వ్యక్తం చేసిన ఎన్జీటీ, దానిని సుప్రీంకోర్టుకు నివేదించాలని ఆదేశించింది. అయినా జగన్ రెడ్డి ఇసుక దోపిడీ మాత్రం ఆపటం లేదు. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నేతల కనుసన్నల్లో 500కి పైగా రీచ్‌ల్లో పర్యావరణ అనుమతులు (ఈసీలు) లేకుండా అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు.

ఈ అక్రమ ఇసుక తవ్వకాలు జరిగే ప్రాంతాల్లో శనివారం రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో టీడీపీ, జనసేన ఆందోళనలు నిర్వహించనుంది. ఇందులో భాగంగా టీడీపీ, జనసేన శ్రేణులు రీచ్‌ల వద్ద నిరసనలు తెలపటంతో పాటు వైసీపీ అక్రమ ఇసుక దోపిడీని ఫోటోలు, సెల్ఫీల రూపంలో ప్రజల్లో ఎండగట్టాలని అచ్చెన్నాయుడు పిలుపు ఇచ్చారు.

## ఆర్టీసీ బస్సులు మొత్తం సిద్ధం సభలకే

- ప్రజలు, విద్యార్థులకు ఇబ్బందులు
- తగు చర్యలు తీసుకోవాలని సీఎస్‌కు అచ్చెన్నాయుడు లేఖ



అమరావతి: ముఖ్యమంత్రి సిద్ధం సభలకు పెద్ద సంఖ్యలో ఆర్టీసీ బస్సులను తరలిస్తుండటంతో సామాన్య ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. ప్రజలు, విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని జగన్ సభలకు ఆర్టీసీ బస్సులను తరలించకుండా ఆదేశాలు జారీ చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)కు అచ్చెన్నాయుడు శుక్రవారం లేఖ రాశారు. గత కొన్ని వారాలుగా వైకాపా నిర్వహిస్తున్న సిద్ధం సభలకు పెద్ద సంఖ్యలో ఆర్టీలు బస్సులు తరలిస్తున్నారు. ఈ నెల 18న రాప్తాడులో జరిగిన సిద్ధం సభకు దాదాపు 3 వేల ఆర్టీసీ బస్సులు, 3 న దెందులూరు సభకు 1200 బస్సులు, జనవరి 27 న భీమిలి సభకు వెయ్యి బస్సులు మళ్లించారు. పెద్దఎత్తున ఆర్టీసీ బస్సులు తరలించడంతో సామాన్య ప్రజలు, ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది పెళ్లిళ్ల సీజన్ కావడంతో ప్రయాణికులు పెద్ద సంఖ్యలో గంటల తరబడి బస్టాప్‌లలో వేచిచూడాల్సి వస్తోంది. విద్యార్థులు తరగతులకు హాజరుకాలేకపోతున్నారు. ఆర్టీసీ బసులే కాకుండా, పెద్ద ఎత్తున ప్రైవేటు బస్సులను, స్కూలు బస్సులను పార్టీ కార్యక్రమాలకు తరలించడంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ఆర్టీవో అధికారులు అధికారపార్టీతో కుమ్మక్కై ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. విద్యార్థులకు పరీక్షల సీజన్ కావడంతో స్కూళ్లు, కాలేజీలు నిర్వహిస్తున్న ప్రత్యేక క్లాసులకు హాజరు కాలేకపోతున్నారు. విద్యార్థులు, సామాన్య ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారపార్టీ కార్యక్రమాలకు ఆర్టీసీ బస్సులు తరలించకుండా ఆదేశాలు జారీచేయాలి. ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలి. ఆదేవిధంగా ఆర్టీసీ బస్సులు అన్ని పార్టీలకు సమానంగా కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సీఎస్‌ను అచ్చెన్నాయుడు కోరారు.

## ప్రజాధనంతో జగన్ హెలికాప్టర్లా: నాదెండ్ల



తాడేపల్లిగూడెం: ప్రజా ధనంతో జగన్ హెలికాప్టర్లు ఎలా సమకూర్చుకుంటారని జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. దిగిపోయే ముందు కూడా జగన్ ఖజానా ఖాళీ చేస్తున్నారు. వైకాపా ప్రచారం కోసం ప్రభుత్వ ధనం ఎలా వాడతారు? హెలికాప్టర్లను అద్దెకు తీసుకోవడంపై విచారణ చేపట్టాలి. జనసేన, తెదేపాతో భాజపా కలవాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షిస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర సాయం అవసరం అని నాదెండ్ల అన్నారు. తాడేపల్లిగూడెం సమీపంలో ఈ నెల 28న జనసేన- తెదేపా సభ నిర్వహిస్తోందని.. ఉమ్మడి ప్రణాళికలను సభ ద్వారా వెల్లడించబోతున్నామని మనోహర్ తెలిపారు. రాజకీయ లబ్ది కోసం కాదు.. రాష్ట్ర భవిష్యత్ కోసమే తమ పొత్తు అని వివరించారు.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### ఎన్ని'కలపై వాలంటీర్ల వల!

అవసరమైతే వాలంటీర్లు ఎన్నికల సమయంలో పోలింగ్ బూత్ ఏజెంట్లుగా కూర్చోవాల్సి ఉంటుందంటూ సెలవిచ్చారు మంత్రివర్యులు ధర్మాన. అంతటితో ఆగకుండా -80 ఏళ్లకు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ఇస్తున్నారని, వాళ్లతో ఓటు వేయించే విషయంలో కీలకపాత్ర పోషించాలనీ పార్టీ కార్యకర్తలకు పిలుపు ఇచ్చినంత సులువుగా సెలవిచ్చారు. వాలంటీర్లకు సర్వీస్ రూల్స్ లేవు. కనుక -బూత్ ఏజెంట్లుగా ఉండేందుకూ అభ్యంతరాలు ఉండవన్నది సదరు మంత్రివర్యుల వాదన. 'ఎవరికి ఓటు వేయాలో చెప్పాల్సింది మీరే కదా!' అంటూ వాలంటీర్లకు మైండ్ సెట్ చేస్తున్న వైనంపై ఎన్నికల సంఘం ఏం సమాధానం చెప్తుంది. కమిషన్ ఆదేశాలు బేఖాతరు చేసినపుడు -కమిషన్ తీసుకునే చర్యలేంటి? అన్నదే సగటు ప్రజాస్వామ్యవాదుల మెదళ్లను తొలుస్తున్న ప్రశ్న. నయానో, భయానో వాలంటీర్ వ్యవస్థను లోబర్చుకుని -కాగల కార్యాన్ని వాలంటీర్లతో నెరవేర్చుకోవాలన్న కుట్రతో ఉంది అధికారపక్షం. వాలంటీర్లకు వందనం పేరిట సత్కారాలు, ఎమ్మెల్యేల నగదు ప్రోత్సాహకాలు, విందులు వినోదాల వ్యవహారమంతా అందుకే. వాలంటీర్ వ్యవస్థను మచ్చిక చేసుకోవడానికి జగన్ సర్కారు రూ.392 కోట్ల ప్రజాధనం వెచ్చించింది. ఈ మాయోపాయాలపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోకుంటే -ప్రజాస్వామ్యానికి తల కొరివి పెట్టినట్లే.

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, న్యాయబద్ధంగా జరుగుతాయని ఆశించే పరిస్థితి లేదు. ఓటర్ల సమోదే తప్పుల తడకగా ఈసీ చరిత్ర సృష్టించింది. పారదర్శక ఎన్నికల నిర్వహణ విషయంలో ఈసీ క్రియాశీలంగా వ్యవహరిస్తుందా? అనేది సందేహాస్పదమే. పిల్లి గుడ్డిదైతే ఎలుక ఎకసెక్కాలు ఆడినట్లు ఏపీలో ఎన్నికల సంఘం మొద్దు నిద్ర నటిస్తుంటే ప్రజాస్వామ్యాన్ని పాతరేస్తోంది అధికార పార్టీ. ఎన్నికల అరాచకాలు, అక్రమాలను ఉక్కుపాదంతో అణచివేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఎప్పుడో స్పష్టం చేసింది. ఎన్నికలు సక్రమంగా, నిష్పక్షపాతంగా జరపడంలో ఈసీ ఆ దిశగా చిత్తశుద్ధిని కనబరచాలి. లేకుంటే ఎన్నికల పవిత్రత -కరిమింగిన వెలగ పండు చందమే అవుతుంది. 324 అధికరణ ప్రకారం ఎన్నికలను స్వేచ్ఛగా, సక్రమంగా నిర్వహించడం ఎలక్షన్ కమిషన్ రాజ్యాంగబద్ధ కర్తవ్యం. కాకపోతే ప్రజాస్వామ్యాన్ని ఓడించైనా తాను గెలిచి తీరాలనుకునే జగన్‌రెడ్డి కుట్రలు, కుతంత్రాలు నెగ్గితే ప్రజాకాంక్షలు కడతేరిపోతాయి. అందుకు ఎన్నికల కమిషన్ దృష్టిపెట్టాల్సింధి ప్రధానంగా వాలంటీర్ల వ్యవస్థపైనే.

గ్రామస్థాయిలో వాలంటీర్లకు వున్న అధికారం సర్పంచులకు కూడా లేదు. సంక్షేమ పథకాలన్నీ జగన్‌రెడ్డి ఇస్తున్నారని, మళ్ళీ జగన్ సీయం అయితేనే పథకాలు అమలవుతాయని ప్రచారం చేస్తున్నారు. జగన్ గెలవకపోతే ఇళ్లు, ఇళ్ల స్థలాలు రద్దు చేస్తారనీ లబ్ధిదారులను బెదిరిస్తున్నారు. ఇంత అప్రజాస్వామిక విధానం ఏ రాష్ట్రంలోనూ లేదు. ప్రజాస్వామ్యబద్ధంగా సాగాల్సిన ఎన్నికల ప్రక్రియను కబ్జా చేసేలా నానా విధ అక్రమాలకు తెగపడుతున్నారు. వాలంటీర్లు ప్రజాధనాన్ని జీతాలు తీసుకొంటూ పాలక పక్షానికి ఊడిగం చేయ్యడం సమర్థనీయం కాదు. ఏవిధంగానైనా తిరిగి అధికారంలోకి రావాలన్నది సీయం జగన్మోహన్‌రెడ్డి ఏకైక లక్ష్యం. అందుకోసం అడ్డదారులు, అక్రమాలతో గెలవాలని చూస్తున్నారు. రాష్ట్రంలో వాలంటీర్లు చేస్తున్న సేవ ఏమిటో? ఆ సేవ ఎవరికో? రాష్ట్రంలో వున్నది ప్రజాస్వామ్యమో? జగన్‌రెడ్డిస్వామ్యమో ప్రజలూ అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. వాలంటీర్లు సైతం అనాగరిక, అరాచక, పనికిమాలిన పనులకు స్వస్తి పలికి ప్రజలకు సేవ చెయ్యడంపై దృష్టి పెట్టి, రాజకీయాలకు దూరంగా ఉంటే మంచిది.

ఎన్నికల దిశగా ప్రభుత్వ దుర్మార్గాల విషయంలో ప్రతిపక్షాలూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం వుంది. ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత కీలకమైన ఓటర్ల జాబితా అంతా అక్రమాలు, లోపాల పుట్ట. ఏ నియోజకవర్గంలో, ఏ పోలింగ్ కేంద్రంలో చూసినా చనిపోయిన వారి ఓట్లు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు, ఒకటికిమించి ఓట్లు కలిగిన వారి పేర్లు జాబితాలో కొనసాగుతూనే ఉన్నాయి. మొదటి జాబితానుంచి తుది జాబితా వరకు అవే తప్పులు కొనసాగితే -అధికారులు జరిగిన తప్పులను ఎక్కడ సరిదిద్దినట్లు? 2024 ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్‌ను నిర్దేశించే అత్యంత కీలక ఎన్నికలు. ఇంతటి లోపభూయిష్టమైన ఓటర్ల జాబితాతో ఎన్నికలు జరిగితే మళ్లీ అసమర్థులు, అరాచకులు, విధ్వంసకులు అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ పరిస్థితి ఏమిటి? ఎన్నికలు సజావుగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా జరిగేటట్లు చూస్తామని ఎన్నికల సంఘం చెప్పుకోవడం సహజం. ఆ పనిని నిర్వర్తించడంలో విఫలమైనట్టే కనిపిస్తోంది కనుక -బాధ్యత కలిగిన పౌరులే అత్యంత జాగరూకతతో వ్యవహరించాల్సిన పరిస్థితి అనివార్యం.

# చేయూతలో చేతివాటం

**అక్కచెల్లెమ్మలను పక్కాగా ముంచిన జగన్‌రెడ్డి**

**ఆర్థికసాయం ముసుగులో నమ్మక ద్రోహం**

**45ఏళ్లు దాటిన మహిళలకు రూ. 3వేల హామీ**

**సాయం చేయకుండానే చేసినట్లు పబ్లిసిటీ**



**ఎన్నికల హామీ మేరకు ప్రతి మహిళకు రూ.3 వేల పెన్షన్ అనుకున్నా ఏడాదికి రూ.36 వేలు, ఐదేళ్లలో రూ.1.8 లక్షలు ఇవ్వాలి. కానీ ఐదేళ్లలో రూ.75 వేలు ఇస్తామని మడమ తిప్పడంతో ఒక్కో మహిళకు రూ.1.05 లక్షల చొప్పున ఎగనామం పెట్టారు. 45 ఏళ్లు దాటిన మహిళలకు రూ.18,750 చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నామంటూ.. మహిళల సంక్షేమంలోనూ జగన్‌రెడ్డి చేతివాటం ప్రదర్శించాడు.**

మాటల్లో.. నా అక్కచెల్లెమ్మలంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పే జగన్‌రెడ్డి చేతల్లో వారిని నట్టేట ముంచుతున్నాడు. సంక్షేమం అమలు చేయకుండా వారి ఆర్థిక ప్రగతికి అడ్డుపడుతున్నాడు. ఎన్నికలకు ముందు చేయూత పథకం కింద 45 ఏళ్లు దాటిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళలకు నెలకు రూ.3 వేల చొప్పున పెన్షన్ ఇస్తానని హామీ ఇచ్చాడు. తీరా అధికారంలోకి వచ్చాక మాట తప్పి మడమ తిప్పాడు. పెన్షన్ కాదు... ఐదేళ్లకు కలిపి రూ.75,000 ఆర్థిక సాయం అందిస్తామన్నాడు. ఆచరణలో ఆ హామీకీ తిలోదకాలిచ్చాడు. పథకాన్ని నాలుగేళ్లకు కుదించాడు. మూడేళ్లు బటన్ నొక్కి హడావుడి చేశాడు. నాలుగో ఏడు ఊసే లేదు. 2023లో వేయాల్సిన చేయూత 4వ విడత సాయం నేటికీ పడలేదంటే మహిళా సంక్షేమంపట్ల జగన్‌రెడ్డి చిత్తశుద్ధి ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు.

ఎన్నికల హామీ మేరకు ప్రతి మహిళకు రూ.3 వేల పెన్షన్ అనుకున్నా ఏడాదికి రూ.36 వేలు, ఐదేళ్లలో రూ.1.8 లక్షలు ఇవ్వాలి. కానీ ఐదేళ్లలో రూ.75 వేలు ఇస్తామని మడమ తిప్పడంతో ఒక్కో మహిళకు రూ.1.05 లక్షల చొప్పున ఎగనామం పెట్టారు. 45 ఏళ్లు దాటిన మహిళలకు రూ.18,750 చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నామంటూ.. మహిళల సంక్షేమంలోనూ జగన్‌రెడ్డి చేతివాటం ప్రదర్శించాడు. పైగా ఇస్తానన్న ఆ కొద్దిపాటి నగదూ ఒకేసారి ఇవ్వకుండా తక్కువ మొత్తంలో ముక్కలు ముక్కలుగా ఇవ్వడం వల్ల వారికి ఏ పనికీ అక్కరకు రావడంలేదు. ఒక్కసారి సాయం చేస్తే మహిళలు సొంత కాళ్లపై నిలబడేందుకు ఉపయోగం ఉంటుంది కానీ చిన్నమొత్తాల్లో ఇవ్వడం వల్ల దీర్ఘకాలిక ప్రయోజనం ఎలా కలుగుతుంది? టీడీపీ ప్రభుత్వంలో మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు పెద్ద ఎత్తున సబ్సిడీ లోన్లు ఇవ్వడం ద్వారా స్థిరమైన ఆదాయం కల్పించేవారు. జగన్‌రెడ్డి వాటన్నింటినీ రాజకీయ కక్షతో ఎత్తేసి చేయూత పేరుతో హడావుడి చేస్తున్నాడు.

**రాజారెడ్డి సర్వేనా?**

రాష్ట్రంలో 45 ఏళ్లు పైబడిన మహిళలు 26 లక్షలమందే ఉన్నారని వారికే పథకని ప్రభుత్వం తేల్చడం దుర్మార్గం. 45 ఏళ్లు పైబడిన వారు 23 లక్షలమందే అన్నది రాజారెడ్డి సర్వేలో తేల్చారా జగన్‌రెడ్డీ? 5 కోట్లకు పైగా జనాభా ఉన్న రాష్ట్రంలో 45-60 ఏళ్ల మధ్య వయసుగల మహిళలు సగటున కోటి వరకూ ఉంటారనేది సామాన్యులెవరైనా అంచాన వేయగలరు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పసుపు-కుంకుమ పథకాన్ని 96 లక్షలమంది అక్క చెల్లెళ్లకు అందిస్తే జగన్‌రెడ్డి 26 లక్షలమందికి కుదించడం మోసం కాదా? ప్రస్తుతం డ్వాక్రా సంఘాల్లో ఉన్నవారిలో అధికశాతం 45-60 ఏళ్ల వయసు మధ్యవారే. ప్రస్తుతం డ్వాక్రా సంఘాల్లో కోటీ 14 లక్షలమంది సభ్యులున్నారు. ఆ లెక్కన చూసుకున్నా ప్రస్తుతం పథకం అంతమందికీ అందాలి. కానీ జగన్మోహన్ రెడ్డి పథకాన్ని 26 లక్షలమందికే కుదించడమంటే ...88 లక్షలమందికి పైగా మోసం చేయడమే.

**సంక్షేమం పేరుతో బెదిరింపులా?**

మరోవైపు వైసీపీకి ఓటు వేసిన వారికే పథకం అందుతుందని బెదిరించడమేనా సంక్షేమమంటే? పథకాల అర్హులంతా వైసీపీ కోసం పని చేయాలని వాలంటీర్లు వేధిస్తున్నారు. కుల ధ్రువీకరణ పత్రాల పేరుతో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది కరోనా సమయంలోనూ ఇబ్బంది పెట్టడంతో మీ సేవా సెంటర్ల ముందు పడిగాపులు కాయాల్సి వచ్చిన ఘటనలు ఎన్నో. మహిళల కులం... ఒక్కో ఏడాది ఒక్కోలా మారుతుంది అనేలా... ప్రతి ఏటా కుల ధ్రువీకరణ పత్రం సమర్పించాలని నిబంధన విధించడం మహిళల్ని ఇబ్బంది పెట్టడం కాదా? జగన్‌రెడ్డి ప్రతిపక్షనేతగా మహిళా లోకానికి అరచేతిలో వైకుంఠం చూపించాడు. అధికారంలోకి వచ్చింది మొదలు... పథకాల అమలులో పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాడు.

**చేయూత పేరుతో వ్యాపారం**

చేయూత ద్వారా ఇచ్చే సొమ్ము ఎవరు ఎలా వాడుకున్నా వారిష్టమన్న జగన్ రెడ్డి.. గొర్రెలు, మేకలు, ఆవులు అందించి...ఆ పాలను అమూల్‌కు మాత్రమే పోయాలనడం, గొర్రెలు, మేకల మాంసాన్ని వలానా గ్రూపువారికి మాత్రమే ఇవ్వాలనడం ద్రోహం కాదా? అమూల్ సంస్థ నుండి వచ్చే కమీషన్ల కోసం రాష్ట్రంలోని పాడి వ్యవస్థను నాశనం చేస్తున్నారు. చేయూత పేరుతో సొమ్ము అందిస్తున్నాం. వ్యాపారాలు చేసుకోవాలని చెబుతూ.. మరోవైపు కమిషన్లు దండుకోడానికి సిగ్గుండాలి. కార్పొరేట్ కంపెనీలు, బ్యాంకులతో ఒప్పందాల గురించి మాట్లాడుతున్న జగన్ రెడ్డికి...వాలంటీర్ల వేధింపుల గురించి, వైసీపీ నేతల కమిషన్ల దందా గురించి మాట్లాడే ధైర్యముందా? చేయూత పేరుతో హడావుడి చేస్తూ మహిళలకు అందించే సాయంలోనూ చేతివాటం చూపడం జగన్‌రెడ్డి లాంటి అవినీతి తిమింగలానికి మాత్రమే సాధ్యం.

-భారతి

■ లెన్స్ టాక్



గోపాలన, పోషణ, రక్షణ దేశసమృద్ధికి సూచిక. అత్యంత భక్తి శ్రద్ధలతో గోవుని పూజించటం మన సంప్రదాయం. శుభాన్ని ఆశిస్తూ గోమాత వ్రతాన్నీ ఆచరిస్తూంటారు. రెండు కోరికల్ని మనసులో అనుకొని గోవుకు నమస్కరిస్తే -ఆ రెండు కోరికలనూ గోమాత తీరుస్తుందని హిందూ సంప్రదాయ నమ్మకం. చిర్నవ్వులు చిందిస్తున్న భువనమ్మ ఏం కోరుకుని ఉంటుందో. నిజం గెలవాలి పర్యటనలో భాగంగా -శుక్రవారం కాణిపాకం ఆంజనేయస్వామిని దర్శించుకున్న భువనమ్మ.. అక్కడి గోశాలలో గోసేవ చేస్తున్న దృశ్యం.

## మాటకు మాట



**వైసీపీ 'సిద్ధం' నాల్గవ సభ ఖరారైంది. అద్దంకి సెగ్మెంట్‌లోని మేదరమెట్లలో మార్చి 3న నిర్వహిస్తారట!**



అంటే.. ఆ రోజునుంచి మూడు రోజులు ముందు, తరువాత -రాష్ట్ర ప్రజలకు చావొచ్చి చచ్చిందన్న మాట. ఫర్లేదులే, ఎలాగూ అలవాటుపడిపోయాం. కాకపోతే -'నేర రూప రాక్షసి' కలిపే దద్దోజన' కథనాలు చదవలేకే ఛస్తున్నాం! అది సరేగానీ.. రాప్తాడు సభలో జగన్‌కు కొట్టిన 'జై'లు చూశాకే -వైసీపీ మూక మనసుల్లో పాతుకున్న సందేహాలు దూదిపింజెల్లా ఎగిరాయట. అదే.. తమరి అవినీతి మానస పుత్రిక 'సాక్షి'లో కలిపిన పులిహోర తిన్న జ్ఞాపకంతో అడుగుతున్నాలే. భజన సంఘాల బృందగానాలు గట్టిగానే మోగినా -ఎందుకో ఏలినవారికే ఇంకా 'సందేహ' నివృత్తి కాలేనట్టుంది. అందుకే -'అంతకుమించి..' మేదరమెట్లలో సిద్ధానికి సన్నద్ధమవుతున్నామని మనోళ్లే అంటున్నారు. మనలో మనమాటగానీ -ఈసారి ఎవరు టార్గెట్. ఫర్లేదు, చెప్పు బాసూ, తెలుసుకోవాలని తెగ ఇదిగావుంది! ఫ్రస్ట్రేషన్ కంట్రోల్ చేసుకోలేక -మీడియాపై మూకలు తెగబడి పైశాచిక దాడి చేసినా తమరు ఉలకలేదు. అంటే -మీ ప్లానేనని ఒప్పుకున్నట్టేగా. సరేనప్పా.. నీ స్టయిల్ నీది. కాని -జనానికీ ఓ స్టయిలుంటుంది. వాళ్లు అంచెలంచెలుగా కాదు, ఒక్కసారే చూపిస్తారు విశ్వరూపం!! టైం, డేట్ వాళ్లే ఫిక్స్ చేస్తారు. రెడీ'గుండు!

చైతన్యరథం



# ఎర్రన్నాయుడి జయంతి వేడుకలు

కేంద్ర మాజీ మంత్రి, స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు 67వ జయంతి వేడుకలు ఆయన స్వస్థలం శ్రీకాకుళం జిల్లా నిమ్మాడలో శుక్రవారం ఘనంగా జరిగాయి. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యేలు అదిరెడ్డి భవాని, బెందాళం అశోక్, జిల్లా పార్టీ అధ్యక్షుడు కూన రవికుమార్, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.









## అశోక్‌బాబుకు చంద్రబాబు పరామర్శ

ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకున్న టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబుని పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



## బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో కన్నుమూత



హైదరాబాద్: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత(37) రోడ్డు ప్రమాదం లో చనిపోయారు. ఆమె ప్రయాణి స్తున్న కారు పటాన్‌చెరు ఓఆర్ఆర్‌పై శక్రవారం తెల్లవారుజామున ప్రమా దానికి గురయ్యింది. ఈ ప్రమాదంలో ఎమ్మెల్యే అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆమె పీఏ ఆకాశ్, డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని అమె మృత దేహాన్ని పటాన్‌చెరు ఆసుపత్రికి తరలించారు. ప్రమాద తీవ్రతకు ఆమె కారు ముందు భాగం తీవ్రంగా దెబ్బతింది.

లాస్య నందిత ఇటీవలే ఓ రోడ్డు ప్రమాదం నుంచి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కొన్ని రోజుల్లోనే మళ్లీ ఆమె రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందడంతో విషాదం నెలకొంది. దివంగత మాజీ ఎమ్మెల్యే సాయన్న కూతురే లాస్య నందిత. గత ఏడాది ఆయన చనిపోవడం తో బీఆర్ఎస్ లాస్య నందితకు సీటు ఇచ్చి పోటీ చేయించింది.

### చంద్రబాబు దిగ్భ్రాంతి

ఎమ్మెల్యే లాస్య నందిత మృతిపై టీడీపీ అధినేత చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. అమె మృతితో దిగ్భ్రాంతికి గురయ్యానన్నారు. రోడ్డు ప్రమాదం కారణంగా లాస్య నందిత చనిపోయారనే వార్తను తెలుసుకుని షాక్ కు గురయ్యానని తెలిపారు. ఆమె తండ్రి సాయన్న మరణించిన ఏడాదిలోపే నందిత కూడా మృతి చెందడం దురదృష్టకరమన్నారు. ఆమెకు ఉజ్వల భవిష్యత్తు ఉందని... కానీ, విధిరాత మరోలా ఉందని అన్నారు. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### చాలా విషాదకరం: లోకేష్

రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్యే లాస్య నందిత మృతి చెందటం చాలా బాధ కలిగించిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువ ఎమ్మెల్యే నందిత మృతి వార్త షాక్‌లా తగిలిందన్నారు. ఏడాది కాలంలో వారి కుటుంబం ఇద్దరు వ్యక్తులను కోల్పోవడం విషాదకరమని అన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానన్నారు. ఆ కష్టకాలంలో ఆ కుటుంబానికి సన్నిహితులు, శ్రేయోభిలాషులు అండగా నిలవాలన్నారు.

## కుక్క కాటు... చెప్పు దెబ్బ

### నీలివార్త: 31 లక్షల మందికి ఇళ్ల పట్టాలిచ్చాం: సీఎం జగన్

- సాక్షి వార్త



### నిప్పులాంటి నిజం

◆ అవాసయోగ్యంకాని ప్రాంతాల్లో పట్టాలు ఇచ్చి గొప్పలు చెప్పుకుంటున్నారు జగన్‌రెడ్డి అండ్ కో... భూముల సేకరణ, స్థలాలను చదును చేయడం వంటి పనుల్లో సుమారు 6,500 కోట్ల రూపాయలకు పైగా దోచుకున్నారు. సెంటు పట్టా పేరుతో 18వేల ఎకరాల అసైన్డ్ భూములను కబ్జా చేశారు. టీడీపీ ఇళ్ళ స్థలాలకు పట్టణాల్లో 1.5 సెంట్లు, గ్రామాలలో 2 సెంట్లు పట్టాలను పేద ప్రజలకు ఇవ్వగా దాన్ని జగన్‌రెడ్డి సెంటుకే కుదించాడు.

◆ పేదలకోసం 28లక్షల గృహాలు ప్రభుత్వమే నిర్మించి ఇస్తామని జగన్‌రెడ్డి గతంలో హామీ ఇచ్చారు. గడిచిన ఈ ఐదేళ్లలో 5 లక్షల గృహాలు కూడా నిర్మించలేదు. ప్రభుత్వమే నిర్మించి ఇస్తామన్న హామీపై మాట తప్పి, మడమ తిప్పి మోసం చేశారు. లబ్ధిదారులే స్వంతంగా నిర్మించుకోమని బలవంతంచేస్తూ పేదల్ని అప్పులపాలు చేస్తున్నారు. పట్టాలు రద్దు చేస్తామని బెదిరిస్తున్నారు.

◆ నడుములోతు నీటిలో మునిగిపోయే రాజమండ్రి ఆవభూములను సేకరించి 400కోట్ల అవినీతికి పాల్పడ్డారు. కాకినాడ,మచిలీపట్నంలో నిబంధనలను తుంగలో తొక్కి మద అడవులను దున్నించేశారు.

◆ మైలవరం మండలంలో వైసీపీ ఏజెంట్లు పట్టాకు లక్ష నుంచి 2లక్షల రూపాయల వరకు వసూలు చేసి సుమారు 30కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారు. ముడుపులు తీసుకొని అనర్హులకు పట్టాలు కేటాయించారు.

◆పాయకరావుపేట మండలం ఎస్. నర్సాపురంలో స్థానికులకు కాదని, ఇతరులకు పట్టాలు కేటాయించారు. మాడుగులలో పేదలను కాదని అనర్హులకు పట్టాలు మంజూరుచేశారు.

◆ పెదకాపవరం మండలం గుండగూడెంలో శ్మశానం పక్కన స్థలాలు కేటాయించారు,అవి తమకు వద్దంటూ అక్కడి ప్రజలు తిరగబడ్డారు.

◆పాలకోడేరు మండలం కొండేపూడిలో 15ఏళ్ల క్రితం ఇచ్చిన పట్టాలను రద్దు చేసి దుబాయ్‌లో ఉన్నవారికి పట్టాలిచ్చారు.

◆గుంటూరు జిల్లా కాకుమాను మండలం బనికట్లపాలెంలో పట్టాల పేరుతో ఓ రైతును బెదిరించి 21 ఎకరాలు కాజేయాలని చూశారు. ఎవరికి చెప్పుకోవాలో తెలియక పెదకాకాని వద్ద సెల్‌టవర్ ఎక్కిన ఆరైతు అప్పటి హోం మంత్రి అనుచరులే తనను బెదిరిస్తున్నారని చెప్పాడు.

◆ గుంటూరు సమీపంలో పట్టాలు ఇచ్చినట్టే ఇచ్చి కొందరు వైసీపీ నేతలు 50వేల నుంచి 2లక్షలకు వాటిని కొనుగోలు చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తెరతీస్తున్నారు.

◆ అర్హులైన తమను కాదని అనర్హులకు పట్టాలిచ్చారంటూ అనంతపురం జిల్లా చెన్నేకొత్తపల్లి మండలం మేదాపురంలో దళితులు ఎమ్మెల్యేని నిలదీశారు.

◆ప్రకాశం జిల్లా పొదిలిలో కొందరు వైసీపీ నేతలు ఇళ్లపట్టాల కోసమంటూ పేదలు సాగుచేసుకునే 142 ఎకరాల భూమి కబ్జాకు ప్రయత్నించారు.

◆ గుంటూరుజిల్లా ముప్పాళ్లలో 60మంది అర్హులుంటే నలుగురికే ఇళ్ల పట్టాలు ఇచ్చారు. ఎమ్మెల్యే, వైసీపీ నేతలు సిఫారసులు ఉన్నవారికే ఇళ్ల పట్టాల్లో ప్రాధాన్యత ఇచ్చారు.

◆ ముఖ్యమంత్రి మేనత్త స్వగ్రామమైన మైలవరం మండలం గణపవరంలో లబ్ధిదారుల నుంచి వాలంటీర్లతో పట్టాకు 500 రూపాయల చొప్పున వసూలు చేశారు.

◆ మొత్తం ఇళ్ల పట్టాల వ్యవహారాన్ని ప్రహసనంగా మార్చారు. సెంటు భూమిలో కూడా కోట్ల రూపాయలు దండుకొని పేదల నోటి దగ్గర కూడు లాక్కున్నారు.

◆ ఇళ్ల నిర్మణానికి ఇచ్చే డబ్బులో కూడా కోత విధించాడు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఒక్కో ఇంటికి 2నుంచి 2.5 లక్షలు ఇవ్వగా ఇప్పుడు 1.80 లక్షలు మాత్రమే ఇస్తున్నాడు. అందులో కేంద్ర ప్రభుత్వం పీఎమ్ఏవై ద్వారా 1.5 లక్షలు... ఉపాధి హామీ పథకం కింద మరో రూ.30,000 సాయం. పొదుపు సంఘాల్లో ఉన్నవారికి రూ.35,000 పావలా వడ్డీకి రుణాలు లబ్ధిదారునికి అందుతున్నాయి. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం సాయం మాత్రం శూన్యం.

◆తెలుగుదేశం హయాంలో కేంద్రం సాయంకు తోడు గ్రామీణ ప్రాంతాల్లో ఒక్కో లబ్ధిదారుడికి రూ.50 వేలు, పట్టణ ప్రాంతాల్లో ఒక్కో లబ్ధిదారుడికి రూ.లక్ష సాయంచేసింది.పీఎమ్ఏవై పథకం పేరును జగనన్న కాలనీలు అని పేరు మార్చి ఏపీ ప్రభుత్వం లోగోను తగిలించి ప్రచారం చేసుకోవటంతో రాష్ట్రానికి రావాల్సిన రూ.1,300 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయడం లేదు.

◆ గృహనిర్మాణ శాఖకు సరఫరాల పేరుతో 98 లక్షల టన్నుల ఇసుకను మింగేశారు. జేపి వెంచర్స్ చెల్లించాల్సిన మొత్తం నుంచి రూ..800 కోట్లు మినహాయింపు ఇచ్చారు. ఫ్రీగా పేదలకు ఇసుకను ఇచ్చిన చంద్రబాబు మీద ఇసుక అక్రమ కేసు బనాయించాడు. గృహనిర్మాణానికి ఇసుక, భారతి సిమెంట్ ధరల భారం మోపారు.

◆ ఓటీఎస్ పేరుతో వేల కోట్లు బలవంతపు వూళ్లు చేశారు. టీడీపీ ప్రభుత్వం నిర్మించిన 2.62 లక్షల టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు స్వాధీనం చేయలేదు. జగన్ రెడ్డి తండ్రి పాలనలో 14 లక్షల ఇళ్లు నిర్మించకుండానే నిర్మించినట్లు రికార్డులు సృష్టించి రూ.4 వేల కోట్లు లూటీ చేశారు. జగనన్న ఇళ్ల స్కీమ్ కూడా భారీ స్కామ్ కోసమే.

◆ ప్రతి పేదవాడి సొంతింటి కల నిజం చేయడమే తెలుగుదేశం పార్టీ విధానం. కాంక్రీట్ శ్లాబ్ తో దేశంలోనే మొట్టమొదటిసారిగా పక్కా ఇళ్ల నిర్మాణం చేపట్టాం. టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను పేదలకు వెంటనే ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని టీడీడీ డిమాండ్ చేస్తుంది.

చైతన్యరథం

# జగన్ కుట్రలను ఛేదించుకుని పోరాడాలి

- ఎన్నికల కురుక్షేత్రంలో సై అంటూ ముందుకు కదలాలి
- వైసీపీ అరాచకాలను ఎదిరించి గెలవాలి
- సత్యవేడు నియోజకవర్గ ప్రజలకు భువనమ్మ పిలుపు



సత్యవేడు: రానున్న ఎన్నికలు మనకు చాలా ముఖ్యమైనవని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. తెలుగుదేశం పార్టీని గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త సై అంటూ ఎన్నికల కురుక్షేత్రంలోకి దూకాలని పిలుపునిచ్చారు. నిజం గెలవాలి పర్యటనలో భాగంగా చిత్తూరు జిల్లా సత్యవేడు నియోజకవర్గం, నారాయణవనం మండలం, తుంబూరు గ్రామంలో పార్టీ కార్యకర్త మునివేలు కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం అక్కడికి వచ్చిన కార్యకర్తలు, గ్రామస్తులతో భువనమ్మ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు, చంద్రబాబును వైసీపీ ప్రభుత్వం భయపెట్టి ఇంట్లో కూర్చోబెట్టాలని కుట్రలు పన్నుతోందని విమర్శించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలను అక్రమ కేసులు, నిర్బంధాలు, అరెస్టులు, అక్రమాలతో ఇబ్బందులు పెట్టి బయటకు రాకుండా చేయాలని వైసీపీ కుయుక్తులు పన్నుతోంది. టీడీపీ కార్యకర్తలు, నాయకులను బయటకు రాకుండా చేసి, వచ్చే ఎన్నికల్లో ఏకపక్షంగా ఓట్లు వేయించుకుని గెలవాలని జగన్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోంది.

జగన్ పాలనలో ఇప్పటి వరకు వేలాదిమంది టీడీపీ కార్యకర్తలను తప్పుడు కేసులు, అక్రమ అరెస్టులతో పాటు అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టారు. రాష్ట్రాన్ని, రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకునేందుకు తెలుగుదేశం కార్యకర్తలంతా సిద్ధం అనే వాళ్లకు దీటుగా సై అంటూ ముందుకు కదలాలి. వచ్చే ఎన్నికల కురుక్షేత్రంలో పసుపుజెండా ఎగరేయాలి. కార్యకర్తలే మా కుటుంబానికి కొండంత బలం. నేను ధైర్యంగా పర్యటనలు చేస్తున్నానంటే దానికి కారణం మీరున్నారనే నమ్మకమే. చంద్రబాబు పాలనలో రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందిందో మీకు తెలుసు. వైసీపీ పాలనలో నష్టపోయిన రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలని భువనమ్మ పిలుపు ఇచ్చారు.

# అండగా ఉంటాం.. ఆందోళన వద్దు

- కార్యకర్తల కుటుంబాలకు భువనమ్మ భరోసా
- రూ. 3 లక్షల చొప్పున ఆర్థికసాయం అందజేత

చిత్తూరు: టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి పర్యటనలో భాగంగా శుక్రవారం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పర్యటించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను తట్టుకోలేక మనోవేదనకు గురై ప్రాణాలు కోల్పోయిన టీడీపీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి, ఆర్థికసాయం అందించేందుకు భువనేశ్వరి నిజం గెలవాలి పర్యటన ప్రారంభించిన విషయం తెలిసిందే. శుక్రవారం ముగ్గురు కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి, ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించారు. తొలుత చిత్తూరు నియోజకవర్గం, చిత్తూరు రూరల్ మండలం, ముత్తుకూరు గ్రామంలో పార్టీ కార్యకర్త మోహన్ నాయుడు కుటుంబాన్ని పరామర్శించారు. మోహన్ నాయుడు గత ఏడాది అక్టోబర్ 14న గుండెపోటుతో మృతిచెందారు. ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన భువనమ్మ, కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. ఆయన పిల్లలకు ఎన్టీఆర్ ట్రస్ట్ నుండి ఉచిత విద్య అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మోహన్ నాయుడు పిల్లలు. భువనమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. తరువాత గంగాధర నెల్లూరు నియోజకవర్గం, ఎస్ఆర్ పురం మండలం, గంగమ్మగుడి గ్రామంలో పార్టీ కార్యకర్త కరణం అంజనేయనాయుడు కుటుంబాన్ని భువనమ్మ పరామర్శించారు. ఆంజనేయనాయుడు గత ఏడాది అక్టోబర్ 10న గుండెపోటుతో మృతిచెందారు. ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. చివరగా సత్యవేడు నియోజకవర్గం, నారాయణవనం మండలం, తుంబూరు గ్రామంలో పార్టీ కార్యకర్త కుమ్మరు మునివేలు కుటుంబాన్ని భువనమ్మ పరామర్శించారు. మునివేలు గత ఏడాది సెప్టెంబర్ 12న గుండెపోటుతో మృతిచెందారు. ఆయన చిత్రపటానికి భువనమ్మ నివాళులు అర్పించారు. భువనమ్మను చూసి మునివేలు తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మునివేలు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను భువనమ్మ ఓదార్చి, ధైర్యం చెప్పారు.











## ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ముగిసిన నిజం గెలవాలి

- 15 మంది కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ, ఆర్థికసాయం అందజేత
- బాధిత కుటుంబాల్లో పిల్లలను ఉచితంగా చదివిస్తామని భరోసా
- కుప్పంలో మూడు అన్న క్యాంటీన్లకు ప్రారంభోత్సవం
- మహిళలతో ముఖాముఖికి విశేష స్పందన

చిత్తూరు: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ముగిసిన నిజం గెలవాలి పర్యటన శుక్రవారం ముగిసింది. ఈ నెల 20వ తేదీ నుండి నాలుగు రోజులు పాటు ఉమ్మడి చిత్తూరుజిల్లాలో భువనమ్మ పర్యటించారు. కుప్పం, పలమనేరు, పుంగనూరు, పూతలపట్టు, చిత్తూరు, జీడీ నెల్లూరు, సత్యవేడు నియోజకవర్గాల్లో పర్యటించి నాలుగు రోజుల్లో 15 మంది కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఒక్కో కుటుంబానికి ఆర్థిక సాయంగా రూ. 3లక్షల చెక్కు అందజేశారు. కుప్పం నియోజకవర్గంలో మూడు అన్న క్యాంటీన్లను ప్రారంభించారు. కుప్పంలో ఆడబిడ్డలకు ఆర్థిక స్వేచ్ఛ పేరుతో మహిళలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. మృతిచెందిన కార్యకర్తల బిడ్డలకు ఉచిత విద్య అందిస్తామని హామీ ఇచ్చిన భువనమ్మ, అందుకు అవసరమైన ఏర్పాట్లు ఇప్పటికే ప్రారంభించారు. ఉమ్మడి చిత్తూరుజిల్లా పర్యటన ముగించుకుని తిరుగు పయనమైన భువనమ్మ రేణిగుంట విమానాశ్రయం నుండి హైదరాబాద్ వెళ్లారు.



# కాణిపాకం స్వామిని దర్శించుకున్న భువనమ్మ

నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా చిత్తూరు జిల్లాలో పర్యటిస్తున్న చంద్ర బాబు సతీమణి నారా భువనేశ్వరి శుక్రవారం కాణిపాకం స్వయంభు శ్రీవరసిద్ధి వినాయకస్వామిని దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ అర్చకులు, అధికారులు మంగళవాయిద్యాలతో స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారికి భువనమ్మ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భువనమ్మకు ఆలయ అర్చకులు, అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనాలు, జ్ఞాపికలు అందించారు. తరువాత కాణిపాకం ఆలయంలోని ఆంజనేయస్వామిని భువనమ్మ దర్శించుకున్నారు. గోశాల లో గోవులకు పూజ చేసి, గోసేవ చేసుకున్నారు.















# అవే అబద్ధాలు మళ్లీ వల్లెవేత

## జగన్ ఒంగోలు సభపై మండిపడ్డ సోమిరెడ్డి

- పేదలకు చంద్రబాబు 2 సెంట్ల స్థలం ఇస్తే... సెంటుకు కుదించిన జగన్‌రెడ్డి
- ఇంటి నిర్మాణానికి కేంద్ర నిధులకు అదనంగా లక్ష రూపాయలు ఇచ్చిన చంద్రన్న
- ఒక్క రూపాయి ఇవ్వకుండా పేదలను అప్పులపాలు చేసిన జగన్‌రెడ్డి
- చంద్రబాబు ప్రభుత్వం రాగానే పేదలకు 2 సెంట్ల ఇంటి స్థలం ఇస్తారు

అమరావతి: ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అవే అబద్ధాలు ప్రతి సభలోనూ వల్లెవేస్తున్నాడని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. జగన్‌రెడ్డి, ఆయన ముఠాను మించిన పేదల ద్రోహులు ఎవరుంటారని ఒక ప్రకటనలో సోమిరెడ్డి నిలదీశారు. 57 నెలల పాలనలో బడుగు వర్గాలకు చెందిన 14 లక్షల ఎకరాల అసైన్‌మెంట్ భూములు కబ్జా చేసిన జగన్‌రెడ్డి ముఠా పేదల ద్రోహు లు కాదా? దళిత, బడుగు వర్గాల కోసం చంద్రబాబు భూమి కొనుగోలు పథకం పెట్టి 5వేల ఎకరాలు పేద లకు పంచితే, జగన్ అధికారంలోకి వచ్చాక ఆ పథకా న్ని రద్దుచేశాడు. పేదల గృహ నిర్మాణానికి చంద్రబాబు 2 సెంట్లు స్థలం ఇస్తే, దాన్ని జగన్ సెంటుకు కుదిం చారు. సెంటు పట్టా పేరుతో రూ.7వేల కోట్లు అవినీతి చేశారు. చంద్రబాబు పేదల కోసం 2.60 లక్షల టిడ్కో ఇళ్లు నిర్మిస్తే, వాటిని లబ్ధిదారులకు ఇవ్వకుండా మోసం చేసి, ఎన్నికలు వచ్చేసరికి పేదల్ని మోసం చేయడానికి ఇళ్ల పట్టాల పేరుతో నాటకాలాడు తున్నారని సోమిరెడ్డి విమర్శించారు.

### పేదల్ని అప్పులపాలు చేసిన జగన్

రాబోయే చంద్రబాబు ప్రభుత్వం ప్రతి పేదవాడికి 2 సెంట్ల ఇంటి స్థలం ఇస్తుంది. టీడీపీ 5 ఏళ్ల పాలనలో 12 లక్షల ఇళ్లు నిర్మించి పేదలకు ఇచ్చింది. జగన్‌రెడ్డి



25 లక్షల ఇళ్లు నిర్మించి పేదలకు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చి మాట తప్పారు. కేవలం 5 లక్షల ఇళ్లే నిర్మించారు. గృహనిర్మాణం పేరుతో పేదల్ని అప్పులపాలు చేశారు. గృహ నిర్మాణానికి కేంద్రం ఇచ్చే దానికి అదనంగా రాష్ట్ర నిధుల నుండి చంద్రబాబు లక్ష రూపాయలు ఇచ్చారు. జగన్ కేంద్రం ఇచ్చే రూ.1.80 లక్షలతోనే సరిపెట్టి, రాష్ట్ర నిధుల నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. దీంతో ఇంటి నిర్మాణం భారమై పేదలు అప్పులపాలయ్యారు. ఇంతేకాకుండా ఎన్టీఆర్, చంద్రబాబు ఎన్నో ఏళ్ల కిందట ఉచితంగా ఇచ్చిన ఇళ్లకు ఓటీఎస్ పేరుతో జగన్ బలవంతంగా రూ.10 వేల నుండి రూ.30 వేలు వసూలు చేశారు. ప్రజా రాజధాని అమరావతిలోని 29 గ్రామాల్లో దళితులు, బీసీలు, మైనారిటీలు 80 శాతంపైగా ఉన్నారు. వీరి భూముల్లో బయటి గ్రామాల వారికి ఇళ్ల స్థలాలు ఇస్తామంటూ తీసుకొచ్చి, అమరావతి స్థానిక పేదలకు, బయటి వారికి మధ్య రచ్చ పెట్టిన పేదల ద్రోహి జగన్. చంద్రబాబు పాలనలోనే పేదలకు ఇళ్ళ స్థలాలు, సాగు భూములు, పక్కా ఇళ్ల నిర్మాణం అధికంగా జరిగిందనేది నిజం. ఒంగోలు సభలో జగన్ చెప్పినవన్నీ పాత అబద్ధాలేనని సోమిరెడ్డి స్పష్టం చేశారు.

# మంత్రాలయంలో మహా మాయగాడు



**టెన్త్ కూడా సరిగ్గా చదవని పాతకాలపు రైతు. లాభసాటిలేని సాగును వదిలేసి -రాజకీయ మడిలోకి దిగాడు. అదృష్టం కలిసొచ్చింది. తెదేపా ఎమ్మెల్యేగా పదవి దక్కింది. కాని -అతనికి కావాల్సింది ఆస్తులు. అందుకు -నేర రూప రాక్షసి వైసీపీ వైపు చూశాడు. జగన్ సారథ్యంలో -అక్రమార్జనకు తావు దొరికింది. అంతే -పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో అవినీతి విత్తు నాటాడు. విషపూరిత గంజాయికంటే బలమైన పంటే పండింది. అలా -రాజకీయ వ్యవసాయ క్షేత్రంలో కోట్లు కూడబెట్టాడు. పుణ్యక్షేత్రమైన మంత్రాలయం కూడా -అతని అవినీతి ముందు మౌనం వహించక తప్పలేదు. -మూడుసార్లు తన రాక్షస పరాక్రమాన్ని చూపించి 'హ్యాట్రిక్' భుజకీర్తిని తగిలించుకున్నాడు. ఆ ఉత్తమ అవినీతి రాజకీయ రైతు పేరు -యెల్లారెడ్డిగారి బాలనాగిరెడ్డి. ముసలి వయసులో సాధించిన ముద్దు పేరు -బాలనాగు. అనకొండను సైతం ఆవకాయ బద్దలా బుగ్గన పెట్టుకోగల -క్రైం క్రోకడైల్.**

వైసీపీని ఏలుతున్న అవినీతి చక్రవర్తి జగన్. మంత్రాలయానికి సామంత బాధ్యతలు బాలనాగుకు ఇచ్చాడు. అలా -నియోజకవర్గాన్ని చప్పరించి బలపడ్డాడు బాలనాగు. వయసు మీదపడటంతో అవినీతి పాలనా సౌలభ్యం కోసం -సామంత రాజ్యాన్ని నాలుగు దత్త మండలాలుగా విభజించాడు. కుటుంబాన్నే దత్త నాయకుల్ని చేసి -మొత్తం మంత్రాలయాన్ని ఏకఛత్రాధిపత్యంగా పాలిస్తున్నాడు బాలనాగు. దత్త నాయకులుగా -కౌతాళం మండలానికి పీఏ వెంకట్రామిరెడ్డి, కోస్గి మండలానికి ఎమ్మెల్యే బావమరిది మురళీరెడ్డి, మంత్రాలయానికి అన్న కొడుకు ప్రదీప్‌రెడ్డి, పెదకడగూరుకు అన్న సీతారాంరెడ్డి నియమితులయ్యారు. మొత్తం పర్యవేక్షణ బాధ్యతలన్నీ భార్య జయమ్మ, కొడుకు ధర్మేందర్‌రెడ్డి చూస్తుంటారు.

## చేతికి మట్టి అంటకుండా..

బాలనాగు పాలనలో -మంత్రాలయం ఎప్పుడూ ప్రశాంతంగానే ఉంటుంది. తడిసవ్వుతో గొంతులు కోసే నైపుణ్యవంతుడు కనుక -నియోజకవర్గంలో అవినీతి సైతం అంతే సైలెంట్‌గా సాగిపోతుంటుంది. కమిషన్ల కప్పం కట్టకుంటే -అడుగు ముందుకు వేయలేమని అందరికీ తెలుసు కనుక.. ఎమ్మెల్యేతో ఎవరికి వాళ్లే సెటిల్‌మెంట్లు చేసేసుకుంటుంటారు. ఎంత పద్ధతిగా అంటే.. చివరకు -అధికారులకు చెల్లించే వేతనాల్లోనూ ఎమ్మెల్యే వర్గానికి పర్సంటేజీలు ఇచ్చేసేటంత. ఏ పనికైనా సెగ్మెంట్‌లో టెండర్ పడాలంటే -పేపర్లు రూపొందించడం నుంచి బిల్లులు చెల్లించే వరకు అన్ని దశల్లోనూ బాలనాగుతో కాటు వేయించుకోక తప్పదు. బిల్లుల్లో సింహభాగం కమిషన్ల రూపంలో బాలనాగుకు హారతి ఇవ్వాల్సిందే. లేకుంటే పనులు ఆగిపోతాయి. బిల్లులు రావు. బాలనాగును ప్రసన్నం చేసుకోలేక కాంట్రాక్టర్లు పనులు మధ్యలో వదిలిపెట్టి పారిపోయిన సందర్భాలు లెక్కలేనన్ని.

2009లో బాలనాగు -రాజకీయ క్షేత్రంలోకి దిగేసరికి అఫిడవిట్‌లో పేర్కొన్న ఆస్తుల విలువ 96 లక్షలు. అప్పులు సుమారు 12 లక్షలు. 2014లో బాలనాగు మళ్లీ ఎమ్మెల్యేగా పోటీ చేసినపుడు -అఫిడవిట్‌లో పేర్కొన్న ఆస్తుల విలువ 1.85 కోట్లు.

### ఇసుక దోపిడీ..

నియోజకవర్గంలో ఇసుక అనేదే లేకుండా బాలనాగిరెడ్డి దోపిడీకి పాల్పడుతున్నారు. ఏ వంకనూ వదలకుండా పెద్దఎత్తున ఇసుక అక్రమ తవ్వకాలకు పాల్పడ్డాడు. మంత్రాలయం, మెలిగనూరు, తుంగభద్ర, మాదాపురం, గుడికంబాలి ఇసుక రీచ్‌ల నుండి పెద్దఎత్తున అక్రమ ఇసుక దందాకు పాల్పడ్డారు. సుగురువంక, కోస్గి, కౌతాళం నుంచి పెద్దఎత్తున ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. రోజుకి వంద టిప్పర్ల ఇసుకను ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండలకు సరఫరా చేస్తున్నారు. ఎన్జీటీ ఆదేశాలను సైతం ధిక్కరించి మైనింగ్ కొనసాగిస్తున్నారు. తుంగభద్ర నదినుంచి యథేచ్ఛగా జరుగుతున్న ఇసుక దోపిడీని ప్రశ్నించిన రైతులు, ప్రతిపక్ష నాయకుల మీద అక్రమ కేసులు నమోదు చేసి జైలుపాలు చేశారు.

తిరిగి 2019లో మంత్రాలయం నుంచి పోటీ చేసినపుడు -అఫిడవిట్‌లో పేర్కొన్న ఆస్తులు 2.29 కోట్లు. ప్రస్తుతం బాలనాగు ఆస్తుల విలువ 1800 కోట్లని అంచనా.

2019లో ఎమ్మెల్యే అయ్యేనాటికి పాతకాలం ఇన్నోవా కారు (ఏపీ 21ఎయస్116)లో తిరుగుతూ పెట్రోల్‌కు కూడా ఎవరు దాతలుంటారని ఎదురు చూసేవాడు. ఇప్పుడు 20కి పైగా ఖరీదైన వాహనాలు కొనుగోలు స్థాయికి ఎదిగాడు బాలనాగు. కర్నాటకలో దాబాలు, బెంగుళూరులో భూములు, హైదరాబాద్‌లో విల్లాలు, వడ్డీ వ్యాపారాలు.. ఇలా వందలకోట్ల సంపదను పెట్టుబడి పెట్టారు. ఐదేళ్లలో మంత్రాలయం బాలనాగు వెనకేసింది రూ.1800 కోట్లు.

## కుటుంబ దోపిడీ..

నియోజకవర్గాన్ని దత్త మండలాలుగా విభజించి కుటుంబానికి అప్పగించడంతో.. అవినీతిలో ఎవరి టార్గెట్‌ను వాళ్లు సమర్థవంతంగా పోషిస్తున్నారు. ఎక్కడైనా -ఒక కాంట్రాక్టర్ ఒకరికే పర్సంటేజీ ఇవ్వడం చూస్తాం. కానీ మంత్రాలయంలో మాత్రం ఎమ్మెల్యే భార్యకి 10శాతం, బామ్మర్దికి 5శాతం, కుమారుడికి 15శాతం, అనుచరులకు 2శాతం ఇవ్వాల్సిందే. వీళ్ల దందాకు పోను చివరికి మిగిలేదే కంట్రాక్టర్లు తీసుకోవాలి. నియోజకవర్గాన్ని ఫ్యామిలీ ప్యాక్‌లా మార్చుకుని సకుటుంబ దోపిడీకి తెరలపడం మంత్రాలంయలోనే చూస్తాం. ఇంటా బయటా అంతులేని అవినీతికి పాల్పడుతూ అధికారులను, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఎమ్మెల్యే బాలనాగు కొడుకు ధర్మేందర్ రెడ్డే ఇక్కడ షాడో ఎమ్మెల్యే. నియోజకవర్గ అరాచకాలకు కీలక సూత్రధారి. సెటిల్‌మెంట్లు, దందాలకు కేంద్ర బిందువు. కాంట్రాక్టర్లు ఇతని పేరు చెబితే పారిపోయే పరిస్థితి. ఇక ఎమ్మెల్యే సతీమణి జయమ్మ సెగ్మెంట్ సూపర్ బాస్. బాలనాగును గెలిపించుకోవడానికి సమిష్టిగా పనిచేసిన కుటుంబం -దందాలోనూ అంతే బాధ్యతలు చూపిస్తుంటుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, గ్రావెల్ వ్యాపారస్తుల నుంచి వచ్చే డబ్బులు లెక్కలు చూడటం జయమ్మ బాధ్యత. దందాల ద్వారా వచ్చే సొమ్మును తిరిగి కాంట్రాక్టర్లకు, వ్యాపారస్తులకు అధిక వడ్డీలకు ఇచ్చి డబుల్ చేస్తుంటారు. బాలనాగు అన్న సీతారాం రెడ్డి. భూకబ్జాలు చేస్తూ బెదిరింపు చర్యలకు దిగడం, దొంగ పత్రాలు సృష్టించి భూములు మింగేయడం ఇతని కీలక బాధ్యతలు. సీతారాం రెడ్డి కొడుకు వై.ప్రదీప్‌రెడ్డి. కర్నాటక నుంచి అక్రమంగా మద్యాన్ని తీసుకొచ్చి నియోజకవర్గంలో అమ్మడం, రైతులను బెదిరించి తక్కువ మొత్తానికి భూములు సేకరించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం, వడ్డీ వ్యాపారం, పంచాయతీలు ఇతని బాధ్యతలు. ఎమ్మెల్యే పీఏ వెంకట్రామిరెడ్డి -బదిలీలు, అవుట్‌సోర్సింగ్ పోస్టుల అమ్మకంలో కీలకపాత్ర పోషిస్తుంటారు. ఇక ఎమ్మెల్యే బావమరిది బాపురెడ్డి -ఇసుక, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ఎమ్మెల్యే సతీమణి జయమ్మకు వాటాలు అందిస్తుంటారు. రేషన్ బియ్యాన్ని కర్నాటకకు తరలించి కోట్ల రూపాయలు సంపాదించాడు.

### భూమాఫియా..

నియోజకవర్గంలో ప్రభుత్వ భూమి అనేదే లేకుండా ఐదేళ్లలో భూములన్నింటికీ దొంగ పత్రాలు సృష్టించి ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల పేరు మీద బదలాయించుకున్నారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఫైలు ముందుకు కదలాలంటే ఎమ్మెల్యే అనుమతి తప్పనిసరి. వారి అనుమతి లేకపోతే ఎటువంటి పనులూ ముందకెళ్లవు. కౌతాలం మండలం ఎరిగేరి గ్రామంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ఉన్న భూమి గతంలో ల్యాండ్ సీలింగ్‌కు వెళ్తే, దాన్నీ పేదల ఇళ్ల పట్టాల పేరుతో లాక్కుని ఎమ్మెల్యే సతీమణి జయమ్మ ప్లాట్లు వేసి అమ్మడం జరిగింది.

### మంత్రాలయంలో కర్నాటక మద్యం

కర్నాటకనుంచి పెద్దఎత్తున మద్యాన్ని అక్రమంగా నియోజకవర్గంలోకి తీసుకొచ్చేది ఎమ్మెల్యే వర్గమే. మద్యం మాఫియాను నిర్వహిస్తూ నెలకు రూ. 20 కోట్ల మేర బాలనాగు వెనకేస్తున్నాడు. ఎమ్మెల్యే కుమారుడు, బామ్మర్దులు ఈ దందాను దగ్గరుండి నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం మద్యం దుకాణాలతోపాటు బార్‌లలో కూడా కర్నాటక మద్యం దర్శనమిస్తోంది. బెల్టు షాపులు కూడా గ్రామానికి 5 చొప్పున ఏర్పాటుచేసి తన అనుచరులతో అక్రమ మద్యం వ్యాపారం చేయిస్తున్నాడు.

## సెంటు స్థలం పేరుతో దోపిడీ

పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో కోట్ల రూపాయల అవినీతి దందాకు తెరలేపారు. పెదకబూరులో సెంటు స్థలాల కొనుగోలు కోసం అంటూ ఎకరా రూ.5లక్షల చొప్పున భూమిని కొనుగోలుచేసి ప్రభుత్వానికి రూ.45లక్షలకు అమ్మారు.ఇందులో రూ.20కోట్ల మేర వెనకేసుకోవడం జరిగింది. పెదకడుబూరు మండలం హనుమాన్‌పురం గ్రామంలో ఓంకారప్ప అనే రైతు భూమిని బాలనాగిరెడ్డి తనఅనుచరులతో కబ్జా చేయించుకుని రికార్డులు కూడా తారుమారు చేశారు. నియోజకవర్గంలో ప్రసిద్ధిగాంచిన ఈరన్నస్వామి అలయంలో ఎటువంటి టెండర్లు లేకండా ప్రసాదాలు,టెంకాయులు, తలనీలాల కాంట్రాక్టును కూడా కొట్టేశారు.

## గ్రావెల్ మాఫియా..

నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల్లో అక్రమ మైనింగ్ చేస్తూ వాటిని చెరువుల్లా మార్చేశారు. మంత్రాలయం, రాగిమానుదొడ్డి, కంబదహాల్ గ్రామాల్లో పెద్ద ఎత్తున ఎర్రమట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. టిప్పర్ మట్టిని రూ.6 వేల నుంచి రూ.10 వేలకు అమ్ముతూ నెలకు రూ.5 కోట్ల వెనకేసుకున్నారు.

### అవినీతి చేపలు

మంత్రాలయం మండలంలో నిబంధనలకు విరుద్ధంగా చేపల చెరువుల సాగుకు బాలనాగిరెడ్డి ఆధ్వర్యంలో అనుమతులు ఇచ్చారు. రైతులకు సాగునీరు అందించి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఏర్పాటు చేసిన పులికనుమ, గురురాఘవేంద్ర ప్రాజెక్టులను చేపల చెరువుగా మార్చేశారు. చిన్నతుంబలం చెరువులో ఎమ్మెల్యే కుటుంబసభ్యులే దగ్గరుండి చేపల చెరువులు సాగు చేస్తున్నారు. రైతుల పంట పొలాలకు సాగునీరు ఇవ్వడం లేదు కానీ అవినీతి బాలనాగు కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ చేపల చెరువులకు మాత్రం నీళ్లు వస్తున్నాయి. చినతుంబలం గ్రామం రాయలచెరువులో తరతరాలుగా చేపలు పట్టుకుని జీవనం కొనసాగిస్తున్న మత్స్యకారులను తరిమేసి -చెరువును ఆక్రమించుకోవడం బాలనాగు దౌర్జన్యానికి పరాకాష్ట

### నియోజకవర్గంలో ప్రతి పనికీ ఒక రేటు పెట్టారు. అవినీతి లేకుండా అడుగు కూడా ముందుకు పడని పరిస్థితి నెలకొంది.

| | |
|---|---|
| శ్రీకృష్ణదేవరాయ కాలువ ఆధునీకరణలో ముడుపులు | రూ.11 కోట్లు |
| రోడ్డు కాంట్రాక్టర్ల దగ్గర నుంచి వసూలు | రూ.25 కోట్లు |
| ఎమ్మార్వో. పోలీసుల పోస్టింగ్‌కు | రూ.5 కోట్లు |
| రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి | రూ.25 కోట్లు |
| రేషన్ మాఫియా ద్వారా అక్రమ వసూలు | రూ.15 కోట్లు |
| లిక్కర్ మాఫియా ద్వారా | రూ.180 కోట్లు |
| సెటిల్‌మెంట్లు, భూదందాలు | రూ.150 కోట్లు |

# చంద్రబాబు - సుపరిపాలనకు మారుపేరు

ప్రజల సుఖమే రాజు సుఖం, పౌరుల హితమే రాజు హితము. ప్రజల సంక్షేమం, హితం కోసమే రాజు పని చేయాలి. రాజుకు సొంత స్వార్థం ఉండకూడదు.

కుగ్రామం నుండి వచ్చిన తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రపంచ స్థాయి ఆలోచనా విధానాన్ని అలవరుచుకున్నారు. యూనివర్శిటీ విద్యార్థిగా ఉన్నప్పుడే వినూత్నమైన ఆలోచనలతో రాజకీయంగా సంచలనాలను సృష్టించారు. తరవాత తరవాత ఆయన అభివృద్ధి మంత్రం ఒక్క తెలుగు రాష్ట్రానికే పరిమితం కాకుండా ప్రపంచ నలుమూలలా వ్యాపించి పెనుమార్పులకు కారణమైంది.

ప్రజా సంక్షేమమే ఆయన పరమావధిగా ఎంచుకున్నారు. చిన్ననాడే సామాజిక సేవా కార్యక్రమాలు చేసినా, జన్మభూమి చేసినా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరవాత ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మాత్రమే చేశారు. నలుగురిని కలుపుకుపోతూ వ్యవస్థాపరమమైన ఆశయాల సాధన కోసం..వ్యక్తిగత ఆశలను, ఆశయాలను కూడా పక్కన పెట్టి పనిచేస్తారు. అందరి ఆలోచనలను పంచుకునే తత్వం, ఎవరు ఏమి చెప్పినా వినే నైజం అందరికీ వుండవు. ఈయనకు మాత్రం ఇవి జన్మతహా వచ్చిన లక్షణాలు.

ఆధునిక సమాజంలో వస్తున్న కొత్త తరహా సమస్యలకు పాతపడిపోయిన పరిష్కారాలు మార్గం చూపించలేవు. సమస్యల ప్రభావం దీర్ఘకాలం కనిపించకుండా చేయగలగాలి. అందుకు



నాయకులకు సైద్ధాంతిక బలంతోపాటు ఊహాశక్తి కూడా కావాలి. ప్రజా సమస్యల పరిష్కారానికి వినూత్న ఆలోచనలు, ఆవిష్కరణలు వేయాలి. అలా చేసినవే ప్రజల వద్దకు పాలన, రైతు బజారు, జన్మభూమి, శ్రమదానం లాంటి పథకాలు.

పరిపాలన అంటే సచివాలయపు గదులకు అంకితమైనది కాదు.. సుపరిపాలన అంటే ప్రజలతో మమేకమైనది,వారి సమస్యలకు స్పందించగలిగేది, పరిష్కారం చూపగలిగేదిగా ఉండాలి. ఆ ఉద్దేశ్యంతోనే ప్రజల వద్దకు పాలన, ఆకస్మిక తనిఖీలు చేశారు. దశాబ్దాల పాటు కార్యాలయాలకు పరిమితమైన అధికారులు ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. డ్రెయిన్లు, చెరువుల మరమ్మత్తులు, గ్రామీణ రోడ్లు, బస్సు షెల్టర్లు, లింక్‌రోడ్ల నిర్మాణం, పరిసరాల పరిశుభ్రత వంటి ఎన్నో పనులు ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు చేపట్టారు. ఆర్థిక ప్రమేయం లేని వేల సామాజిక అవసరాలను తీర్చేందుకు ప్రజల వద్దకు పాలనలో భాగంగా జన్మభూమి, శ్రమదానం పథకాలను ప్రవేశపెట్టారు. చంద్రబాబుకు ముందు, వెనక కూడా ఏ ముఖ్యమంత్రి చంద్రబాబు తిరిగినన్ని మండలాలు, గ్రామాలు అధికారికంగా పర్యటించలేదని ఘంటాపదంగా చెప్పవచ్చు. దీని తరవాత వస్తున్నా మీ కోసం అంటూ తెలుగు రాష్ట్రాలలోని ప్రతి పల్లెను సందర్శించి పల్లెవాసులను పలకరించారు.

ఇంతగా ప్రజల మధ్యకి వెళ్లి, వారి సమస్యలను తెలుసుకున్నారు కాబట్టే తెలుగు ప్రజలు ఏం కోరుకుంటున్నారో చంద్రబాబుకు తెలిసినంతా మరెవ్వరకీ తెలియదని చెప్పవచ్చు.

పరిపాలనా విధానాలపై చక్కని పట్టున్న ముఖ్యమంత్రిగా చంద్రబాబుకు మంచి పేరుంది. రాజకీయ పరమైన సిద్ధాంతాలే కాకుండా చట్టాలు రూపొందించటంలో సాంకేతిక విషయాలపై బ్యూరోక్రాట్లకు సలహా చెప్పే సామర్థ్యం చంద్రబాబు సొంతం. ఎప్పటికప్పుడు కొత్త విషయాలు నేర్చుకోవాలనే జిజ్ఞాస ఉన్నవారు మాత్రమే అలా చేయగలరు. రాజకీయ నాయకునిగా పరిపాలనా పరమైన విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాల్సిన అనవరం అన్ని సందర్భాలలో అవసరం కాకపోయినా తెలుసుకోవటం వలన తెలివైన నిర్ణయాలు తీసుకోవడంలో ఉపయోగంగా ఉంటుంది అనేది చంద్రబాబు విషయంలో రుజువైంది.

ప్రభుత్వ పరంగా కీలకమైన నిర్ణయాలు తీసుకోవలసిన సందర్భాలు వచ్చినప్పుడు ఆయన వ్యవహరించే విధానం సరికొత్తగా ఉంటుంది. ఏ విషయంపైన అయినా ప్రభుత్వం విధానం ఇదీ అని ముందుగానే వెల్లడించకుండా, వివిధ ప్రత్యామ్నాయాలపై చర్చను ప్రవేశపెట్టి ప్రజాభిప్రాయాన్ని సేకరించి తదనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారు.

రాజకీయం అంటే చాలామందికి ఆకర్షణ ఉంటుంది. కొద్దిమందికి మాత్రం ప్రజాజీవితం పట్ల ప్రేమ, అనురాగం ఉంటాయి. తమ జీవితం నుంచి ప్రజా జీవితాన్ని విడిగా చూడడం చంద్రబాబుకి చేతకాదు. ఏ అంశాన్ని గురించైనా వాస్తవ గణాంకాలతో వివరించే చంద్రబాబుకు రాష్ట్రానికి సంబంధించిన అన్ని విషయాలూ ఫింగర్ టిప్స్ మీదే ఉంటాయి. ఇలా ఎవరికైనా తెలియాలంటే రాష్ట్రాభివృద్ధి పట్ల అహర్నిశలూ శ్రమపడే స్వభావం కలిగి ఉండడమే కాదు..రాజకీయ జీవితం పట్ల అపారమైన అనురాగం, ఆసక్తి ఉన్నప్పుడే సాధ్యమవుతుంది.

గత ప్రభుత్వ హయాంలో కూడా యువతరంతో పోటీపడి పనిచేసి అందరినీ ఉత్సాహపరుస్తూ, చక్కటి ప్రణాళికలతో నవ్యాంధ్ర నిర్మాణాన్ని పరుగులు పెట్టించడం.. పని పట్ల ఆయనకున్న నిబద్ధతను స్పష్టం చేసింది.

- డా.ఇనగంటి లావణ్య

# సెంటు స్థలాలు, ఇళ్లు రెండూ పెద్ద స్కాం

## పేదల ఇళ్లనిర్మాణ హామీలో మాటతప్పి, మడమ తిప్పిన జగన్: కనకమేడల

- 5 ఏళ్లలో 25 లక్షల ఇళ్లు నిర్మించి పేదలకు ఇస్తానన్న హామీ ఏమైంది
- 4 ఏళ్ల 10నెలల్లో నిర్మించింది కేవలం 5 లక్షల ఇళ్లే
- నివాసానికి పనికిరాని సెంటుపట్టాలతో పేదలకు ద్రోహం
- అందులోనూ వేలకోట్ల కుంభకోణం
- ఇళ్లనిర్మాణానికి రూపాయి ఇవ్వని జగన్‌రెడ్డి
- కేంద్రప్రభుత్వం ఇచ్చే సొమ్మును తానే ఇస్తున్నట్టు ప్రజలసొమ్ముతో ప్రచారం

అమరావతి: ఇళ్ల నిర్మాణం విషయంలో జగన్‌రెడ్డి మాటతప్పి, మడమతిప్పి పేదలను దారుణంగా మోసం చేశారని టీడీపీ రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ విమర్శించారు. పేదలకు ఇచ్చిన సెంటు భూముల వ్యవహారంలో వేల కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడ్డారని ఆరోపించారు. మొత్తమ్మీద సెంటు స్థలాలు, ఇళ్ల నిర్మాణం ఓ పెద్ద స్కాం అని కనకమేడల అన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐదేళ్లలో పేదలకు 25 లక్షల ఇళ్లు నిర్మించి ఇస్తానన్న జగన్‌రెడ్డి 4సంవత్సరాల 10 నెలల్లో కేవలం 5 లక్షల ఇళ్లు మాత్రమే నిర్మించగలిగాడని, ఇచ్చిన హామీలో 25 శాతం కూడా అమలు చేయలేక పోయాడని విమర్శించారు.

పేదలకు ఇళ్లపట్టాల పంపిణీ, పక్కా గృహాల నిర్మాణం విషయంలో జగన్ దారుణంగా విఫలమయ్యాడు. ఇంతకుముందే ఇళ్లపట్టాలున్న వారి నుంచి రెగ్యుల రైజేషన్ పేరుతో బలవంతంగా ఒక్కో మనిషికి రూ.10 వేల నుంచి రూ.30వేలు వసూలు చేయడం ద్వారా వైసీపీ ప్రభుత్వం దోపిడీకి పాల్పడింది. చంద్రబాబునాయుడి హయాంలో 2.60 లక్షల పక్కా ఇళ్లు (టిడ్కో ఇళ్లు) నిర్మించారు. ఆయన దిగిపోయేనాటికి మొత్తంగా 2.60 లక్షల ఇళ్లనిర్మాణం 90శాతం వరకు పూర్తైంది. మిగిలిన 10శాతం నిర్మాణపనులు వైసీపీ ప్రభుత్వం పూర్తిచేసుంటే, లబ్ధిదారులకు మేలు జరిగేది. కానీ జగన్ రెడ్డి ఐదేళ్లుగా ఆ ఇళ్లను ఇవ్వకుండా లబ్ధిదారుల్ని వీధుల్లో పడేశారని కనకమేడల తప్పుబట్టారు.

### ఎక్కువ సాయం చేసిన చంద్రబాబు

జగన్‌రెడ్డి ఎంతో గొప్పగా చెప్పుకున్న సెంటుపట్టాల పంపిణీ కూడా ప్రహసనంగానే మారింది. వాగులు, వంకలు, చెరువులు, నీటి ముంపు ఉన్న ప్రాంతాల్లో, నివాసానికి అనుకూలంగా లేని, ఇళ్ల నిర్మాణానికి అనువుగా లేని భూమిని పేదలకు పంచి వారిని మోసగించారు. ప్రభుత్వం ఇచ్చిన సెంటుపట్టాల స్థలాలు ఊరికి దూరంగా ఎలాంటి మౌలిక వసతులు లేని ప్రదేశాల్లో ఉన్నాయి. దాంతో పట్టాలు పొందిన పేదలు ఇళ్లు నిర్మించుకోవడానికి ఆసక్తి చూపటంలేదు. గతంలో చంద్రబాబునాయుడు నివాసానికి అనుకూలమైన ప్రదేశాల్లో ఒక్కో కుటుంబానికి 2 సెంట్ల చొప్పున స్థలం కేటాయించారు. ఆవిధంగా టీడీపీ ప్రభుత్వంలో స్థలాలు పొందినవారు కేంద్రప్రభుత్వమిచ్చే రూ.1.80 లక్షలతో ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తే, ఆ సొమ్మంతా తన ప్రభుత్వమే ఇస్తున్నట్టు జగన్ ప్రజల్ని తప్పుడు ప్రకటనలతో మోసగిస్తున్నారు. లక్షలకు లక్షల ప్రజల సొమ్ముతో ప్రసార మాధ్యమాల్లో తప్పుడు సమాచారంతో ప్రకటనలు ఇస్తున్నారు. కానీ చంద్రబాబునాయుడు హయాంలో కేంద్రప్రభుత్వం ఇచ్చిన సొమ్ముకి తోడు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ లకు ఇళ్ల నిర్మాణానికి అదనంగా రూ.1.50లక్షలు ఇచ్చింది. అలానే ఇతర వర్గాలకు ఇంటినిర్మాణానికి రూ.లక్ష సాయం అందించింది. ఆ విధంగా టీడీపీ ప్రభుత్వం పేదల ఇళ్ల నిర్మాణానికి చేయాల్సిన దాని కంటే ఎక్కువ సాయం చేసిందని కనకమేడల చెప్పారు.

### భారీ దోపిడీ

జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పేదల ఇళ్లనిర్మాణం పేరుతో నివాసానికి పనికిరాని భూములు సేకరించడం, తిరిగి వాటిని చదునుచేయడం కోసం ఎక్కడికక్కడ వైసీపీ నాయకులు వేలకోట్ల రూపాయల అవినీతికి



పాల్పడ్డారు. నివాసానికి పనికిరాని భూముల్ని తక్కువ ధరకు వైసీపీ నేతలే కొని, తర్వాత వాటిని ఎక్కువధరకు ప్రభుత్వానికి అంటగట్టి కోట్లాది రూపాయలు కాజేశారు. అంతటితో ఆగకుండా ఆ భూముల్ని నివాసానికి అనుకూలంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పి మరింత దోపిడీకి పాల్పడ్డారు. ఈవిధంగా ఎలా చూసినా పేదల ఇళ్లనిర్మాణం ముసుగులో వైసీపీ ప్రభుత్వం భారీస్థాయిలో దోపిడీకి పాల్పడింది.చివరకు కేంద్రప్రభుత్వం ఇచ్చే నిధులు కూడా ఇవ్వకుండా పేదల్ని వంచించిందని కనకమేడల విమర్శించారు.

### స్థలాలు వెనక్కు తీసుకుంటామని బెదిరింపులు

పక్కా గృహాల నిర్మాణాన్ని పక్కా స్కామ్‌గా మార్చిన వైసీపీ ప్రభుత్వం, ప్రజలకు దక్కాల్సిన సొమ్మును స్వాహా చేసింది. జగన్మోహన్‌రెడ్డి సహా, గ్రామస్థాయి వైసీపీ నేతల వరకు అందరూ ఈ స్కామ్‌లో భాగస్వాములే. పేదలకు శాశ్వత భూహక్కు కల్పిస్తామని పనికిరాని సర్టిఫికెట్లను పేదలకు అందించారు. ప్రభుత్వం ఇచ్చిన సర్టిఫికెట్లు దేనికి పనికిరాకుండా పోయాయి. పేదలకు ఇచ్చిందే సెంటుభూమి అయితే దానిలో నిర్ణీత సమయంలోగా ఇల్లు కట్టుకోకుంటే ఇచ్చిన భూమిని వెనక్కు లాక్కుంటామని కూడా జగన్ ప్రభుత్వం బెదిరించింది. మౌలిక వసతులు కల్పించకుండా ఇళ్ల నిర్మాణం చేపట్టాల్సిందేనని బెదిరింపులకు పాల్పడింది. పేదల్లో కూడా పార్టీలను చూసి కేవలం వైసీపీవారికే ఇంటి స్థల పట్టాలు ఇచ్చారు. గుంటూరు జిల్లా ముప్పాళ్లలో, ప్రకాశం జిల్లా పొదిలిలో ఇలాంటి ఘటనలు బయటపడ్డాయి. ఈ విధంగా ఇళ్లపట్టాల పంపిణీని జగన్ ప్రభుత్వం ఒక ప్రహసనంగా మార్చిందని కనకమేడల తప్పుబట్టారు.

### ఎన్టీఆర్ మానసపుత్రిక

పేదలకు పక్కాఇళ్లు నిర్మించి ఇవ్వాలనే ఆలోచన తొలుత స్వర్గీయ ఎన్టీఆర్ చేశారు. పేదల ఇళ్ల నిర్మాణం ఆయన మానసపుత్రిక. ఆయన తర్వాత టీడీపీ బాధ్యతలు చేపట్టిన చంద్రబాబునాయుడు కూడా పేదల ఇళ్ల నిర్మాణంలో ఎక్కడా రాజీలేకుండా వ్యవహరించారు. పేదలకు నివాసానికి పనికొచ్చే స్థలాలు ఇవ్వడమే కాకుండా, వారికి అనువైన విధంగా ఇల్లు నిర్మించుకోవడానికి ఆర్థికసాయం చేశారు. కేంద్రప్రభుత్వ సొమ్ముకి అదనంగా రాష్ట్రప్రభుత్వ వాటాగా లక్ష రూపాయలు అందించారు. ఇళ్లు నిర్మించుకునే వారికి బ్యాంకులు రుణమిచ్చేలా చేయూత అందించారు. ఆ విధంగా టీడీపీ ప్రభుత్వం గతంలో కొన్ని లక్షల ఇళ్లనిర్మాణంలో ఇతోధికంగా సాయపడింది. కానీ జగన్‌రెడ్డి 25 లక్షల ఇళ్లు నిర్మించి ఇస్తానని ప్రజల్ని నమ్మించి, అధికారంలోకి వచ్చాక వారుంటున్న ఇళ్లనుంచే ఓటీఎస్ పేరుతో డబ్బులు దండుకున్నాడని కనకమేడల విమర్శించారు.

### పేదల్ని మరోసారి వంచించేందుకే..

జగన్మోహన్‌రెడ్డి పేదలకు ఇళ్ల నిర్మాణం పేరుతో ప్రజల్ని మోసగించడమే కాక, భారీ దోపిడీకి పాల్పడ్డారు. చేసినదానికి భిన్నంగా సాక్షి దినపత్రికలో మోసపూరిత ప్రకటనలతో ప్రజల్ని వంచిస్తున్నారు. చివరకు ఎన్నికలు సమీపిస్తుండటంతో పేదల్ని మరోసారి వంచించడానికి వాలంటీర్లు, వైసీపీ శ్రేణులతో జగన్‌రెడ్డి కొత్త ఎత్తుగడలకు పాల్పడుతున్నాడని కనకమేడల అన్నారు.

చైతన్యరథం

# త్వరలోనే తెదేపా బీసీ డిక్లరేషన్

## వెల్లడించిన పొలిట్‌బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర

- దళిత డిక్లరేషన్ కూడా
- జగన్ చేసిన ద్రోహాన్ని బడుగులు ఎప్పటికీ మర్చిపోరు
- ఓటమి భయంతోనే జగన్ పిచ్చిమాటలు
- మచిలీపట్నం ప్రజలు పేర్ని మాటలు నమ్మేస్థితిలో లేరు

అమరావతి: తెదేపా బీసీ డిక్లరేషన్‌ను పార్టీ అధినేత చంద్రబాబునాయుడు త్వరలోనే ప్రకటిస్తారని పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీలు అని పైపై మాటలు చెప్పడమే గానీ, వాస్తవంగా జగన్‌రెడ్డి వారికి చేసిందేమీ లేదన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం అయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ చేసిన ద్రోహాన్ని ఆయా వర్గాల ప్రజలు ఎప్పటికీ మర్చిపోరన్నారు. బలహీనవర్గాలకు సబ్‌ప్లాన్ నిధులు లేకుండా చేసిన జగన్ రెడ్డి, ఉత్తుత్తి కార్పొరేషన్లు పెట్టి, రూపాయి నిధులివ్వకుండా కార్పొరేషన్ల చైర్మన్లను ఉత్సవ విగ్రహాలుగా మార్చాడు. ఉత్తరాంధ్రలో బీసీ నేతలకు మంత్రి పదవులు ఇచ్చి, వారిపై పెత్తనం చేయడానికి వైవీ సుబ్బారెడ్డిని నియమించాడు అలానే అన్నిప్రాంతాల్లో తన సామంతుల్ని నియమించి ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీవర్గాల మంత్రులకు విలువలేకుండా చేశాడు. కేవలం ఓట్లు దండుకోవడానికే ఇప్పుడు జగన్ కొత్త పల్లవి ఎత్తుకున్నాడు. రాష్ట్రవ్యాప్తంగా 'జయహో బీసీ' కార్యక్రమం ద్వారా టీడీపీ ఇప్పటికే బలహీనవర్గాలకు దగ్గరైంది. దాదాపు 900 సమావేశాలు నిర్వహించిన టీడీపీ, త్వరలోనే బలహీనవర్గాల కోసం ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటించనుంది. దళితతేజం ద్వారా దళిత సోదరులకు జరిగిన అన్యాయం.. జగన్ వారికి చేసిన ద్రోహాన్ని తెలియచేస్తూ కార్యక్రమాలు చేపట్టాం. త్వరలోనే టీడీపీ అధినేత చంద్రబాబు దళిత డిక్లరేషన్ కూడా ప్రకటించబోతున్నారు. జగన్‌రెడ్డి చేసిన మోసాలు, దోపిడీ, అవినీతిని ప్రజలకు తెలియచేసి, ఎన్నికలనాటికి ప్రజలు ఈ ముఖ్యమంత్రిని ఛీకొట్టేలా చేస్తామని కొల్లు అన్నారు.

**ఓటమి భయంతోనే..**

ఓటమి భయంతోనే జగన్‌రెడ్డి తాను ముఖ్యమంత్రిననే విషయం మర్చిపోయి మాట్లాడుతున్నాడు. ఆయనపై వైసీపీ నేతలే నమ్మకం ఉంచడం లేదు. చాలా నియోజకవర్గాల్లో తన పార్టీ తరుపున పోటీకి అభ్యర్థుల్ని వెతుక్కునే దుస్థితిలో జగన్ ఉన్నాడు. ఎన్నికలకు 6 నెలల ముందు ఏ నాయకుడు, ప్రభుత్వం చేసే పనులైనా కేవలం ఎన్నికల్ స్టంట్ లో భాగమేనని గతంలో చెప్పిన జగన్‌రెడ్డి, నేడు ఒంగోలులో ఇళ్ల పట్టాలు ఇవ్వడం ఎలాంటి చర్యో చెప్పాలి. సెంటు పట్టాల పేరుతో ముఖ్యమంత్రి ఆడుతున్న డ్రామాలకు తగినట్లే, వైసీపీ ఎమ్మెల్యేలు కూడా అధికారుల సంతకాలు, స్టాంపుల ముద్రలు లేకుండా ఉత్తుత్తి ఇళ్ల పట్టాలు పేదలకు పంచుతున్నారు. మరో వారం, 10 రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశముంది. ఇలాంటి సందర్భంలో ముఖ్యమంత్రి హోదాలో జగన్‌రెడ్డి చేసే పనులు... చేపట్టే కార్యక్రమాలపై ఎన్నికల సంఘం దృష్టిపెట్టాలని కొల్లు అన్నారు.

**ప్రతి పథకంలోనూ అవినీతే**

జగన్‌రెడ్డి ఆదేశాలతో అడ్డగోలుగా తప్పులు చేస్తున్న అధికారులందరికీ కచ్చితంగా శిక్ష తప్పదు. ఏ స్థాయి అధికారి అయినా చేసిన తప్పుకు టీడీపీ ప్రభుత్వం రాగానే మూల్యం చెల్లించుకుంటాడు. తప్పు చేసిన వారిపై విచారణ జరిపించి అవసరమైతే సర్వీసుల నుంచి తొలగిస్తాం. పాఠశాలల విలీనం పేరుతో రాష్ట్ర విద్యావ్యవస్థను నాశనంచేసిన జగన్‌రెడ్డి, దాతల సహాయసహకారాలతో నడిచే ఎయిడెడ్ విద్యాసంస్థల



ఆస్తులపై కన్నేసి వాటిని నాశనం చేశాడు. బైజూస్ కంటెంట్ పాఠశాలల్లో ఏర్పాటు చేశానని గొప్పలు చెప్పుకునే జగన్‌రెడ్డి, ఆ సంస్థ నిర్వాహకుడు రవీంద్రన్ పై జరుగుతున్న కేంద్ర ప్రభుత్వ సంస్థల విచారణపై ఏం సమాధానం చెబుతాడు. విద్యార్థులకు పంపిణీ చేసిన ల్యాప్ ట్యాప్‌ల కొనుగోళ్లలో కూడా జగన్ అవినీతికి పాల్పడ్డాడు. ఈ విధంగా ప్రతి అంశంలో, ప్రతి పథకంలో జగన్‌రెడ్డి తన అవినీతిని వెతుక్కు న్నాడు తప్ప, ఏ వర్గానికి ఎలాంటి మేలు చేయలేదని కొల్లు దుయ్యబట్టారు.

**అవినీతిని కప్పిపుచ్చే ప్రయత్నం**

రూ.10లక్షల కోట్లు అప్పులు చేసిన జగన్‌రెడ్డి, డీబీటీద్వారా పేదలకు రూ. 2.50లక్షలు ఇచ్చానని చెబుతూ, తానుచేసిన అవినీతిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నాడు. డీబీటీ విధానం గతంలో చంద్రబాబే అమలు చేశాడు. లబ్దిదారులకు అందాల్సిన ప్రభుత్వ సాయం నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో పడేలాచేశారు.

మద్యం అమ్మకాల్లో నగదు చెల్లింపులు మాత్రమే అనుమతించిన జగన్‌రెడ్డి, అలా వచ్చేసొమ్మును వచ్చే ఎన్నికల్లో పంచి గెలవాలని చూస్తున్నాడు. జగన్ రెడ్డి విసిరే తాయిలాలకు ప్రజలు మోసపోయే స్థితిలో లేరు. ఈ ముఖ్యమంత్రి, ఈ ప్రభుత్వం తమకు చేసిన ద్రోహం.. వంచనను వారు నిత్యం గుర్తుచేసుకుంటున్నారని కొల్లు అన్నారు.

సొంత బాబాయ్‌ను కిరాతకంగా చంపించిన జగన్ రెడ్డికి కుటుంబ విలువలు.. కుటుంబసభ్యులపై ప్రేమాభిమానాలు ఉంటాయా? సొంతచెల్లి అని చూడకుండా వేరేపార్టీలో చేరి, తనను ప్రశ్నిస్తోందన్న అక్కసుతో షర్మిలను వైసీపీ సోషల్ మీడియా ద్వారా పేటీఎం బ్యాచ్‌తో అనరాని మాటలు అనిపిస్తున్నాడు. రాబోయే కాలంలో టీడీపీ-జనసేన నిర్వహించే సభలు,చేపట్ట బోయే కార్యక్రమాలు జగన్ రెడ్డిని వణికిస్తాయి. ఈ నెల 28వ తేదీన ఇరుపార్టీలు సంయుక్తంగా నిర్వహించబోతున్న భారీ బహిరంగసభ జగన్‌రెడ్డికి దడ పుట్టిస్తుందని కొల్లు అన్నారు.

**పేర్ని చెప్పుకునేందుకు ఒక్కటైనా ఉందా**

పేర్ని నాని మచిలీపట్నం నియోజకవర్గంలోని పేదలకు అధికారుల సంతకాలు, ప్రభుత్వ ముద్రలు లేని ఇళ్లపట్టాలు అందిస్తున్నారు. జగన్‌రెడ్డి మచిలీపట్నం అభివృద్ధికి రూ.50 కోట్లు ఇచ్చినట్టు పేర్ని నాని, అతని కొడుకు పచ్చిఅబద్ధాలు చెబుతున్నారు. టీడీపీ హయాంలో మేం పేదల కోసం 6,400 ఇళ్లు కట్టించాం. తాగునీటికోసం 8 వాటర్ ట్యాంకులు నిర్మించాం. మచిలీపట్నం-విజయవాడ హైవే నిర్మించాం. మచిలీపట్నం బీచ్‌లో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టాం, బందర్ పోర్ట్ నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు రూ.25 లక్షలు ఇచ్చి, సేకరించిన భూములు కళ్లముందు కనిపించడం మా పనితనానికి, పాలనకు సజీవ సాక్ష్యాలు. అలా చెప్పుకోవడానికి పేర్ని నానికి ఒక్కటైనా ఉందా? అయనతో చర్చకు సిద్ధం.. ఎప్పుడు వస్తాడో...ఎక్కడకు రమ్మంటాడో చెప్పాలని రవీంద్ర సవాల్ విసిరారు.

## వర్ల రామయ్యకు కృష్ణమాదిగ పరామర్శ



అమరావతి,చైతన్యరథం: ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకొని విజయవాడలోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్యని ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణమాదిగ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వర్ల రామయ్య త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రేపు జరగబోయే ఎన్నికల్లో దళిత వర్గాలైన మాల, మాదిగలకు సమానంగా సీట్లు కేటాయించేలా చంద్రబాబుతో సంప్రదింపులు చేయాలని, గతంలో వాగ్దానం చేసినట్లుగా మాదిగలకు ప్రాధాన్యం ఇచ్చేట్లుగా చూడాలని కృష్ణ మాదిగ వర్ల రామయ్యని కోరారు. మాదిగ సామాజిక వర్గం ఆకాంక్షలకు అనుగుణంగా తప్పకుండా ఈసారి చంద్రబాబుని అభ్యర్థిస్తామని వర్ల రామయ్య తెలియజేశారు.

## 10 మంది వైసీపీ బీఎల్‌ఏలపై కేసు

విశాఖపట్నం: ఓట్ల అక్రమాలపై విశాఖ పశ్చిమ టీడీపీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే గణబాబు ఫిర్యాదుతో ఎన్నికల సంఘం చర్యలకు ఉపక్రమించింది. ఎన్నికల సంఘం ఆదేశాలతో పదిమంది వైకాపా బీఎల్‌ఏల పై కేసు నమోదయింది. గతేడాది అక్టోబరు 27న విడుదల చేసిన ముసాయిదా జాబితాలో కొన్ని ఓట్లు తొలగించాలని దాదాపు 163 మంది ఒకటికి మించి ఫారం-7లు దాఖలు చేశారు. దాదాపు 5 వేల ఓట్లు రద్దు చేయాలని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేశారు. ప్రతిపక్ష పార్టీల ఓట్లు తొలగించాలని ఈఆర్వోపై ఒత్తిడి తెచ్చారు. వైకాపా నాయకులే ఓట్లు తొలగించినట్టు ఎమ్మెల్యే గణబాబు పరిశీలనలో వెల్లడైంది. వైకాపాకు చెందిన 10 మంది బీఎల్‌ఏలు నిబంధనలు ఉల్లంఘించి ఫారం-7లు సమర్పించినట్టు రిటర్నింగ్ అధికారి కూడా నిర్ధారించారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాలుగు పోలీస్ స్టేషన్లలో 10మంది వైకాపా బీఎల్‌ఏల పై కేసు నమోదైంది. వీరిలో కొందరు వైకాపా పశ్చిమ ఇన్చార్జి అదారి ఆనంద్ కార్యాలయంలో పనిచేసే సిబ్బందిగా గుర్తించారు.

## నిజమైన గిరిజనులకు ద్రోహం చేస్తున్న జగన్‌రెడ్డి

- బోగస్ గిరిజనురాలైన పుష్ప శ్రీవాణికి పదవులు
- అడ్డగోలుగా దోచుకుంటున్న పుష్ప శ్రీవాణి
- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు కొండారెడ్డి నరహరి వరప్రసాద్



బొబ్బిలి, చైతన్యరథం: రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి మోసపు పాలన, అవినీతి అక్రమ పాలనతో పాటు గిరిజనులకు రాజ్యాంగం ప్రసాదించిన రిజర్వేషన్ హక్కులను కూడా హరించే దుష్ట వైఖరి జగన్‌మోసపురెడ్డి పాలనలో కొనసాగుతోందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డా.కొండారెడ్డి నరహరివరప్రసాద్ ధ్వజమెత్తారు. ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భాగంగా నరహర వరప్రసాద్ విజయనగరం జిల్లా, బొబ్బిలి నియోజకవర్గం, బాడంగి లక్ష్మీపురంలో శుక్రవారం పర్యటించారు. టిడిపి ఎంపీటీసీ, టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస గౌరు అధ్వర్యంలో జరిగిన గిరిజన నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " రాష్ట్రంలో ఏ మూల చూసిన ఎస్టీ ఫేక్ సర్టిఫికెట్లు ఉదంతాలు గిరిజనులను కలవరపెడుతున్నాయి. నకిలీ కుల ధృవీకరణ పత్రాలకు ఆజ్యం పోసింది జగన్మోహన్‌రెడ్డే. బోగస్ సర్టిఫికెట్ల ఆరోపణలు ఎదుర్కొంటున్న నాయకులకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి, అధికారిక పదవులు కట్టబెట్టి అందలం ఎక్కిస్తూ.. నిజమైన ఎస్టీలను మోసం చేస్తున్నారు. పాముల పుష్ప శ్రీవాణి బోగస్ గిరిజనురాలు. పుష్ప శ్రీవాణికి సంబంధించిన కొండ అనే కులం పేరు గిరిజన తెగలలో లేదు. ఈ వ్యవహారంపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని అనేకమంది మేధావులు జగన్ రెడ్డికి వినతులు అందజేసినా చర్యలు తీసుకోలేదు. కొండ అనే పేరు గిరిజన తెగల్లో లేకపోయినా పుష్పశ్రీవాణి ఎస్టీ హోదాలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఉపముఖ్యమంత్రిగా చలామణి అవుతూ, వ్యవస్థలను మేనేజ్ చేస్తూ, ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అండదండలతో అసలైన గిరిజనులకు రాజకీయ అవకాశాలకు దూరం చేస్తున్నారు. నిజమైన గిరిజనులు ఆందోళనలు చేస్తున్నా జగన్‌రెడ్డి మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దుర్మార్గం. ఇలా నకిలీ కుల ధ్రువీకరణ పత్రాల ఆరోపణలు ఎదుర్కొంటున్న నాయకులకు రాజకీయ అవకాశాలను కల్పించి గిరిజనులను మోసం చేస్తున్న జగన్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఓడించాలి. జగన్‌రెడ్డి అండదండలతో తనకు లభించిన అధికారిక పదవులతో గద్దెనెక్కిన పుష్ప శ్రీవాణీ అనేక అవినీతి కార్యక్రమాలకు పాల్పడుతోంది. పుష్ప శ్రీవాణీ గిరిజన గ్రామాల్లో అభివృద్ధికి ఉపయో గించాల్సిన ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులు రూ.45 లక్షల పక్కదోవ పట్టించి తన సొంతానికి వాడుకున్నారు. గిరిజన యువతి యువకులు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక విలవిల్లాడిపోతుంటే గిరిజనుల నిధులుప్రక్కదోవ పట్టించారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో కొత్త పుంతలు తొక్కాలంటే.. రాష్ట్ర యువతీ యువకులకు ఉద్యోగాలు వచ్చి సొంత కాళ్లపై నిలబడాలంటే నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అవ్వాలి. రాబోవు తెలుగుదేశం - జనసేన ప్రభుత్వంలో రాష్ట్ర గిరిజన యువతి యువకులను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఒక బృహత్తర ప్రణాళిక తయారుచేయబోతున్నాం. యూనిట్ ప్రాతిపదికన ఎటువంటి ఆంక్షాలు లేని బ్యాంకు రుణాలు కల్పించి వారి కలలు నెరవేరేలా పరిశ్రమలు నెలకొల్పే విధంగా రాబోయే ప్రభుత్వం కృషి చేస్తుంది" అని నరహరి చెప్పారు.

## టూకీగా

### సీఎం జగన్ కొత్త హెలికాప్టర్లపై సీఈసీకి ఎంపీ రఘురామ ఫిర్యాదు

న్యూఢిల్లీ: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కోసం కొత్త హెలికాప్టర్లను అద్దెకు తీసుకోవటంపై సీఈసీకి ఎంపీ రఘురామ కృష్ణరాజు ఫిర్యాదుచేశారు. జగన్ ఎన్నికల వ్యయ నియమావళిని ఉల్లంఘించారని ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ ఖర్చుతో విజయవాడ, విశాఖపట్నంలలో రెండు హెలికాప్టర్లు పెట్టాలని గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారని ఎంపీ తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఖర్చుతో ఈ విధంగా హెలీకాప్టర్ల ఏర్పాటుపై వెంటనే జోక్యం చేసుకోవాలని ఈసీని కోరారు. రెండు హెలికాప్టర్లకు అద్దె కింద నెలకు రూ.3.82 కోట్లు, వాటి నిర్వహణకు మరింత మొత్తం ఖర్చు చేస్తున్నారని ఎంపీ పేర్కొన్నారు. వ్యక్తిగత భద్రత పేరుతో ఎన్నికల ప్రచారం చేసుకోవడానికే ఈ విధమైన ఏర్పాటు చేసుకున్నారన్నారు. ఎన్నికల ఖర్చు నుంచి తప్పించుకోవడానికే జగన్ ఈ డ్రామాలాడుతున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఈ హెలికాప్టర్లలోనే భారీగా నగదును తరలించేలా జగన్ యత్నించే అవకాశం ఉందని ఈసీకి తెలిపారు. ప్రభుత్వ వ్యయంతో ఎన్నికల ప్రచారంలో జగన్ హెలికాప్టర్ల వాడకాన్ని అడ్డుకోవాలని సీఈసీని కోరారు. హెలికాప్టర్లను తనిఖీలు చేసేందుకు కూడా ప్రత్యేక పరిశీలకులను నియమించాలని విజ్ఞప్తి చేశారు.

**ఇవాళో, రేపో వైసీపీకి రాజీనామా చేస్తా**

రెండు, మూడు రోజుల్లో వైసీపీకి రాజీనామా చేస్తున్నానని రఘురామకృష్ణరాజు వెల్లడించారు. నరసాపురం ఎంపీ పదవికి కూటమి తరపునమళ్లీ పోటీ చేస్తానని, అయితే ఏ పార్టీ నుంచి బరిలో దిగుతాననేది త్వరలోనే ప్రకటిస్తానని రఘురామ వివరించారు. అంతేకాదు, ఈ నెల 28న తాడేపల్లిగూడెంలో జరిగే టీడీపీ-జనసేన భారీ బహిరంగ సభకు హాజరవుతానని తెలిపారు.

### విశాఖ తీరంలో పాక్ జలాంతర్గామి ఘాజీ శకలాలు

1971 ఇండో-పాక్ యుద్ధ సమయంలో బంగాళాఖాతంలోకి విశాఖపట్టణం వరకు చొచ్చుకొచ్చి భారత్‌ను దొంగదెబ్బ తీయాలని ప్రయత్నించి చావుదెబ్బలు తిన్న పాక్ జలాంతర్గామి పీఎన్ఎస్ ఘాజీ శకలాలను భారత నౌకాదళం గుర్తించింది. ఇండియన్ నేవీలోని సబ్‌మెరైన్ రెస్క్యూ విభాగం అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి వీటిని గుర్తించింది. భారత అమ్ములపొదిలోకి ఇటీవల వచ్చి చేరిన 'ది డీప్ సబ్‌మెర్జెన్స్ రెస్క్యూ వెహికల్ (డీఎస్ఆర్‌వీ) సాయంతో ఈ శకలాలను కనుగొన్నారు. విశాఖపట్టణం తీరానికి దాదాపు 2.5 కిలోమీటర్ల దూరంలోని సముద్ర గర్భంలో 100 మీటర్ల లోతున శకలాలు ఉన్నట్టు గుర్తించారు. 2013లో ఐఎన్ఎస్ సింధురక్షక్ ప్రమాదానికి గురై 13మంది ప్రాణాలు కోల్పోయారు. ఈనేపథ్యంలో ఇలాంటి ప్రమాదాల సమయం లో సిబ్బందిని రక్షించేందుకు వీలుగా 2018లో తొలిసారి డీఎస్ఆర్‌వీ సాంకేతికతను అందుబాటులోకి తెచ్చారు. నౌకలు, జలాంతర్గాములు ప్రమాదానికి గురైనప్పుడు వాటిని గుర్తించి సహాయక చర్యలు చేపట్టేందుకు ఈ సాంకేతికతను ఉపయోగి స్తారు. ప్రస్తుతం నేవీ వద్ద రెండు డీఎస్ఆర్‌వీలు అందుబాటులో ఉన్నా యి. నౌకలు, విమానాల ద్వారా దీనిని తరలించవచ్చు. భారత్ సహా 12దేశాల వద్ద మాత్రమే ప్రస్తుతానికి ఇలాంటి సాంకేతికత అందు బాటులో ఉంది. డీఆర్ఎస్‌వీ 650 మీటర్ల దిగువకు వెళ్లి పనిచేసే సామర్థ్యం ఉంది.

### డబ్బు ఆశచూపి రాజీకి రమ్మన్నారు

**సీబీఐ ఎస్పీ రాంసింగ్‌కు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పమన్నారు**

**బెయిల్‌పై విడుదలయిన అనంతరం దస్తగిరి**

కడప, చైతన్యరథం: గత అసెంబ్లీ ఎన్నికల్లో వివేకానందరెడ్డి హత్యను అడ్డం పెట్టుకొని సానుభూతితో జగన్ ఎన్నికల్లో గెలుపొందారని... ఇప్పుడు మళ్లీ అదే కుట్రతో ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నిస్తున్నారని వివేకా కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి ఆరోపించారు. నాలుగు నెలలుగా కడప జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న దస్తగిరి...శుక్రవారం సాయంత్రం బెయిల్‌పై విడుదలయ్యారు. పోలీసులు పెట్టిన అట్రాసిటీ, దాడి కేసుల్లో బెయిలు రావడంతో బయటి కొచ్చారు. కడప జైలు అతిథిగృహంలో సీబీఐ అధికారులకు సమాచారం ఇచ్చి పోలీసు బందోబస్తు మధ్య పులివెందులకు వెళ్లారు. వివేకా కేసులో అప్రువర్‌గా ఉన్నాననే ఉద్దేశంతోనే... వైకాపా పెద్దలు కుట్ర పన్ని కేసుల్లో ఇరికించి జైలుకు పంపించారని దస్తగిరి మీడియాకు వెల్లడించారు. జైల్లో ఉన్న సమయంలోనే వివేకా కేసులో నిందితుడు దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి కుమారుడు చైతన్యరెడ్డి తనను కలిశారన్నారు. డబ్బు ఆశచూపి రాజీకి రావాలని అభ్యర్థించారని పేర్కొన్నారు. సీబీఐ ఎస్పీ రామ్‌సింగ్‌కు వ్యతిరేకంగా సాక్ష్యంచెప్పాలని ప్రలోభపెట్టారన్న దస్తగిరి...అప్రూవర్ నుంచి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చిచెప్పినట్టు వెల్లడించారు. పులివెందులలో ఎంపీ అవినాష్‌రెడ్డి ఇంటి వద్దనే తాను నివాసం ఉంటున్నానని, ఎవరికీ భయపడే ప్రసక్తే లేదన్నారు. చావడానికైనా సిద్ధమే కానీ, జగన్, అవినాష్‌కు తలొగ్గనని స్పష్టం చేశారు.

### 'టెట్'పై కౌంటర్ దాఖలుకు హైకోర్ట్ ఆదేశం

అమరావతి: టెట్, డీఎస్సీ పరీక్షల మధ్య సమయం ఉండేలా చూడాలన్న పిటిషన్‌పై శుక్రవారం ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. షెడ్యూల్ మార్చాలన్న పిటిషన్‌పై మధ్యంతరఉత్తర్వులు ఇచ్చేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తుది విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది. పరీక్షల మధ్య సమయం ఉండేలా ఆదే శించాలని కొందరు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే.

# ఇసుక దోపిడీ ముఠా మొత్తం జైలుకే

- జగన్, పెద్దిరెడ్డి, వెంకటరెడ్డి ఎవరూ తప్పించుకోలేరు
- జగన్‌రెడ్డి ఇసుకదోపిడీపై చంద్రబాబు చెప్పిందే నిజమయింది
- కేంద్రకమిటీ ఇచ్చిన నివేదికపై జగన్‌రెడ్డి, పెద్దిరెడ్డి నోరువిప్పాలి
- తప్పుడు నివేదికలిచ్చిన అధికారులకూ మూడినట్లే
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి హెచ్చరిక



అమరావతి: ఇసుకాసురుడు జగన్‌రెడ్డి.. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన ఇసుక దోపిడీకి జైలుకెళ్లడం ఖాయమని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ హెచ్చరించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో పట్టాభి శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలోని అక్రమ ఇసుక తవ్వకాలపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ)కి కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ ఇచ్చిన నివేదికపై జగన్ రెడ్డి, పెద్దిరెడ్డి ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. తన తొత్తు.. మైనింగ్ విభాగం డైరెక్టర్ వెంకటరెడ్డితో కలిసి పెద్దిరెడ్డి మీడియా ముందుకొచ్చి ఈ నివేదికపై సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఏపీలో జరుగుతున్న ఇసుక దోపిడీని కప్పిపుచ్చుతూ గతంలో వెంకటరెడ్డి ఏకంగా ఎన్జీటీకే తప్పుడు సమాచారమిచ్చారని మండిపడ్డారు. తాము 110 రీచ్‌లను పరిశీలించామని, ఎక్కడా నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు జరగడం లేదంటూ ఎన్జీటీకి తప్పుడు సమాచారమిచ్చిన వెంకటరెడ్డి కూడా శిక్ష తప్పించుకోలేరని పట్టాభి హెచ్చరించారు.

పేదల సొంతింటి కల నెరవేర్చడానికి, భవననిర్మాణ అనుబంధ రంగాల కార్మికులకు ఉపాధి లభించేలా చంద్రబాబునాయుడు గతంలో ప్రజలకు ఉచితంగా ఇసుక అందిస్తే, జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చింది మొదలు వేల టన్నుల ఇసుక దోచేసి, వేల కోట్ల అక్రమార్జనకు పాల్పడ్డాడు. ఈ విషయంలో 6 నెలల క్రితం చంద్రబాబునాయుడే స్వయంగా జగన్‌రెడ్డి రూ.40వేల కోట్లు ఇసుకలో ఏ విధంగా దోచేశాడో ప్రజంటేషన్ ద్వారా వాస్తవాలు వివరించారు. ఆనాడు ఆయన చెప్పినవన్నీ అక్షరసత్యాలే అని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ ఉమ్మడి కమిటీ ఒక నివేదిక ద్వారా నిర్ధారించిందని పట్టాభిరామ్ తెలిపారు. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ ఉమ్మడి కమిటీ నివేదిక ద్వారా ఇసుకాసురుడు జగన్ రెడ్డి మొత్తంగా పాల్పడిన ఇసుక లూటీ రూ.50వేల నుంచి రూ.60వేల కోట్లనేది తేలుతోందన్నారు. విచ్చలవిడిగా ఇసుకదోపిడీకి పాల్పడి అడ్డంగా దొరికిపోయారు కాబట్టే తేలుకుట్టిన దొంగల్లా జగన్ రెడ్డి.. పెద్దిరెడ్డి నోరెత్తడం లేదని పట్టాభి ధ్వజమెత్తారు.

**అక్రమాల నిగ్గుతేల్చిన నివేదిక**

ఆనాడు చంద్రబాబు చెప్పినదానిపై ముఖ్యమంత్రి సహా, వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు ఇష్టానుసారం టీడీపీపై ఎదురుదాడి చేశారు. మరి ఇప్పుడు కేంద్ర కమిటీ నివేదికపై ఏం సమాధానం చెబుతారు. రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక దోపిడీపై దాఖలైన పిటిషన్లను విచారించిన ఎన్జీటీ.. నిబంధనలకు విరుద్ధంగా ఏపీలో జరుగుతున్న ఇసుక తవ్వకాలు వెంటనే నిలిపివేయాలని గతంలోనే ఆదేశించింది. కానీ ఎన్జీటీ ఆదేశాలు బేఖాతరు చేస్తూ జగన్‌రెడ్డి తన ఇసుకదోపిడీని కొనసాగించాడు. దాంతో ఎన్జీటీ ఆదేశాలతో ఏపీలోని ఇసుక రీచ్‌లను పరిశీలించిన కేంద్ర అటవీ, పర్యావరణ శాఖల ఉమ్మడి కమిటీ తుది నివేదికను సమర్పించింది పట్టాభి తెలిపారు.

రాష్ట్రంలో ఇసుక తవ్వకాల్లో అక్రమాలను నిగ్గుతేలుస్తూ కేంద్రకమిటీ నివేదికలో పలు అంశాలను పొందుపరిచింది. ప్రతి ఇసుక రీచ్‌లో రోజుకి 1000 నుంచి 2000 టన్నుల ఇసుకను అక్రమంగా తవ్వుతున్నారు. కంప్యూటరైజ్డ్ బిల్లులు ఇవ్వకుండా కేవలం చేతిరాతతో బిల్లులు ఇస్తున్నారు. అక్రమ మైనింగ్ ను అడ్డుకోవడానికి, ప్రతిరీచ్‌లో సీసీ కెమెరాలు పెట్టాలనే నిబంధనను కూడా పాటించలేదు. ఇసుక రవాణా వాహనాలు ఎక్కడికి వెళ్తున్నాయో తెలిసేలా వాటికి ట్రాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయలేదు. అనుమతి ఇచ్చిన ఏరియాను మించి అదనంగా ఇసుక తవ్వేస్తున్నారు. ఇసుక తవ్వకాల్లో ఎలాంటి పర్యావరణ నిబంధనలు పాటించడంలేదని సదరు కమిటీ తన నివేదికలో పొందుపర్చింది. కేంద్ర కమిటీ నివేదికలోని అంశాలన్నీ గతంలో టీడీపీ అధినేత చంద్రబాబు, ఆ పార్టీనేతలు బయటపెట్టినవే. సదరుకమిటీ నివేదికపై ముఖ్యమంత్రి, పెద్దిరెడ్డి తక్షణమే నోరు విప్పాలి.

**ఎన్జీటీని తప్పుదారి పట్టించిన వెంకటరెడ్డి**

నిస్సిగ్గుగా ఇసుకదోపిడీకి పాల్పడింది కాక, జగన్ రెడ్డి ప్రభుత్వం ఏకంగా స్టేట్ లెవల్ ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అథారిటీ (ఎస్ఈఐఏఏ- సియా)ని సైతం తప్పుదారి పట్టించేలా గతంలో పచ్చి అబద్ధాలు చెప్పింది. గత సంవత్సరం మార్చి 23న ఎన్జీటీ..రాష్ట్ర వ్యాప్తంగా ఇసుకరీచ్‌ల్లో యంత్రాలతో జరుగుతున్న తవ్వకాలు నిలిపేయాలని ఆదేశించింది. అయినా తవ్వకాలు ఆగకపోవడంతో గనులశాఖ డైరెక్టర్ నుండి ఎన్జీటీ నివేదిక కోరింది. అలానే స్పెషల్ చీఫ్ సెక్రటరీకి, గనులశాఖ డైరెక్టర్‌కు గత ఏడాది ఆగస్టులో సియా కూడా లేఖలు రాసింది. 110 ఇసుక రీచ్‌లు పరిశీలించామని, ఎక్కడా ఒక్క రీచ్‌లో కూడా ఇసుక తవ్వకాలు జరగడం లేదని, అన్ని రీచ్‌ల్లో తవ్వకాలు పూర్తిగా నిలిచిపోయాయని, కేవలం 3 రోజుల్లోనే గనులశాఖ డైరెక్టర్ వీజీ వెంకటరెడ్డి సమాధానం ఇచ్చారు. ఇలాంటి తప్పుడు నివేదికలతో ఇసుకాసురుడు జగన్ రెడ్డి కేంద్రం కళ్లుగప్పే ప్రయత్నం చేసినప్పటికీ కొందరు రాష్ట్రంలో జరుగుతున్న ఇసుకదోపిడీపై ఎన్జీటీని ఆశ్రయిస్తే, చివరకు కేంద్ర అటవీ, పర్యావరణ శాఖను రంగంలోకి దింపి నివేదిక తెప్పించుకుంది. గత ఐదు సంవత్సరాలుగా ఇసుకాసురుడు జగన్‌రెడ్డి, పెద్దిరెడ్డిలతో అంటకాగుతూ వేలకోట్ల ఇసుకదోపిడీకి సహకరిస్తూ నిస్సిగ్గుగా పూర్తిగా అవాస్తవాలతో కేంద్ర సంస్థలకు లేఖలు రాసి, వాటిని తప్పుదోవ పట్టించిన వెంకటరెడ్డి మరికొద్ది రోజుల్లో కటకటాల పాలవడం ఖాయమని పట్టాభి స్పష్టం చేశారు.

**ఎన్జీటీ మార్గదర్శకాలు బేఖాతర్**

2021లో ఎన్జీటీ ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం.. ఇసుక తవ్వకాల పరిశీలనకు ఐదుగురు సభ్యులతో ఒక కమిటీని నియమించాలి. ఆ కమిటీ ఇసుక తవ్వకాల లీజుల కాలపరిమితి పూర్తయ్యేలోగా రీచ్‌లను కనీసం 3సార్లు తనిఖీ చేయాలి. లీజు కాలపరిమితి 25 శాతం పూర్తయ్యాక ఒకసారి, 50శాతం పూర్తయ్యాక మరోసారి, 6నెలల్లో గడువు ముగుస్తుంది అన్నప్పుడు ఆఖరిసారి రీచ్‌లను పరిశీలించాలి. కమిటీ ఇచ్చే నివేదికలపై రాష్ట్ర చీఫ్ సెక్రటరీ సంవత్సరంలో ప్రతి త్రైమాసికానికి ఒకసారి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించాలని కూడా ఎన్జీటీ ఆదేశించింది. ఆ మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి ఇప్పటికి ఒక్కసారి కూడా ఎందుకు సమీక్ష చేయలేదు? సమీక్ష చేయడంతోపాటు.. తప్పుచేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కూడా ఎన్జీటీ మార్గదర్శకాల్లో ఉంది. కానీ జవహర్ రెడ్డి ఇంతవరకు ఒక్క అధికారిపై కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నేడు కేంద్ర సంస్థలకు తప్పుడు నివేదికలు ఇచ్చి అడ్డంగా దొరికిపోయిన జిల్లా కలెక్టర్లు, గనులశాఖ డైరెక్టర్ వెంకటరెడ్డిపై చర్యలు తీసుకునే సాహసం ఇప్పుడైనా చీఫ్ సెక్రటరీ చేయగలరా? ఎన్జీటీ మార్గదర్శకాలకు విరుద్ధంగా రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా జిల్లా కలెక్టర్లు, మైన్స్ అండ్ జియాలజీ అధికారులు జగన్ రెడ్డికి దాసోహమై పనిచేశారు. ఈ విధంగా ఎన్జీటీని తప్పుదారి పట్టించి, జగన్ రెడ్డి ఇసుకదోపిడీలో భాగస్వాములైన ప్రతి అధికారికి శిక్ష ఖాయం. అడ్డగోలుగా జగన్‌కు, పెద్దిరెడ్డికి సహకరించిన అధికారులు ఏమవుతారో, తమ పరిస్థితి ఏమిటోవారే ఆలోచించుకోవాలి. గతంలో శ్రీలక్ష్మి మాదిరి జైలు కెళతారా...లేక చేసిన తప్పులు ఒప్పుకొని న్యాయంగా, నిజాయితీగా వ్యవహరిస్తారా?

**జగన్‌రెడ్డి పేదవాడా?**

రాష్ట్రంలో పేదలు ఇళ్లు కట్టుకోవడానికి వీల్లేకుండా ఇసుక అందుబాటులో లేకుండా చేసి, ఇసుకధరల్ని 10, 15 రెట్లు అమాంతం పెంచేసి, భవన నిర్మాణరంగం సహా, అనుబంధ రంగాలపై ఆధారపడే లక్షలాది మందికి ఉపాధి లేకుండా చేసి వేలకోట్లు దిగమింగిన జగన్ పేదవాడా? ఇసుకదోపిడీని బయట పెట్టడానికి ప్రయత్నించిన మీడియా సంస్థలపై దాడులు... విలేకరులపై హత్యాయత్నాలకు పాల్పడుతున్నారు. మొన్న అమరావతి ప్రాంతంలోని ఇసుక రీచ్ ను పరిశీలించడానికి వెళ్లిన ఈనాడు విలేకరిపై దాడిచేసి, పెట్రోల్ పోసి చంపేస్తామని బెదిరించారు. జగన్‌రెడ్డి ఇసుకదోపిడీని వదిలిపెట్టే ప్రసక్తేలేదు. కొద్దిరోజుల్లో ఇసుకాసురుడు జగన్‌రెడ్డిని ప్రజలు భూస్థాపితం చేయడం ఖాయం. డైరెక్టర్ మైన్స్ అండ్ జియాలజీ వెంకటరెడ్డి జైలుకెళ్లడం ఖాయం. సియాకు ఇచ్చినతప్పుడు లేఖే వెంకటరెడ్డిని జైలుకు పంపిస్తుందని పట్టాభిరామ్ స్పష్టం చేశారు.

# జగన్ మళ్లీ సీఎం అయితే రైతుల పరిస్థితి అధోగతే

**స్మార్ట్ మీటర్లతో విద్యుత్ ఛార్జీల బాదుడుకు సిద్ధమవుతున్న జగన్ : బిటెక్ రవి**





పులివెందుల చైతన్యరథం: పులివెందుల ప్రాంత సమస్యలు పట్టించుకోవడంలో జగన్ విఫలం అయ్యారు అని తాడేపల్లికి పులివెందులకు సంబంధాలు కట్ అయ్యాయి అని, జగన్ మళ్లీ సీఎం అయితే రాష్ట్ర రైతాంగంతో పాటు పులివెందుల నియోజకవర్గ మండల రైతుల పరిస్థితి అధోగతి అని,స్మార్ట్ మీటర్లతో రైతులపై విద్యుత్ చార్జీల బాదుడుకు జగన్ ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని నియోజక వర్గ ఇన్‌ఛార్జి బిటెక్ రవి,ఆయన సతీమణి లతారెడ్డిలు అన్నారు. శుక్రవారం ఉదయం వేంపల్లి టౌన్ పరిధిలోని అంబేత్కర్ విగ్రహం గాంధీ రోడ్ అమ్మవారి శాల మీదుగా ఆంజనేయ స్వామి గుడి వరకు బిటెక్ రవి, సతీమణి లతా రెడ్డిలు బాబు గ్యారెంటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ సాగునీరు తో సాగు చేసే రైతుల యొక్క మోటార్స్‌కు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం జరుగుతోంది అని దాని ద్వారా ఒక్కొక్క మీటర్‌కి నెలకు 15వేల నుంచి 30 వేల వరకు చార్జెస్ చెల్లించాల్సి వస్తుంది అని అపుడు వ్యవసాయం చేసే రైతు అనే వారే ఉండరన్నారు. ఆ మీటర్ కూడా 6వేలు అయితే కమిషన్ తీసుకొని 15వేల రూపాయలకు రైతు కొనాల్సి వస్తుంది అన్నారు. ఇలా జగన్ పాలనలో ఏ ఒక్క సామాజిక వర్గాల వారు కూడా మేలు జరగ లేదు అని వారు అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి గెలిపించండి మళ్ళీ చంద్రన్న పాలనను తెచ్చుకుందాం అన్నారు.

# అరాచక పాలనకి ముగింపు పలుకుతాం

**- ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్**



ధర్మవరం (చైతన్యరథం): గతంలో ధర్మవరంలో అరాచకాలు అన్ని ప్రత్యక్షంగా కనిపించేవని.. కానీ ఇప్పుడు ఎమ్మెల్యే కేతిరెడ్డి హయంలో హైటెక్ పద్ధతిలో అరాచకాలు సాగుతున్నాయని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలో వైసీపీకి వరుసగా షాక్ మీద షాక్ తగులుతోంది. వైసీపీ నాయకులు ఒక్కొక్కరుగా తెలుగు దేశం పార్టీలోకి చేరుతూ తమ మద్దతును ప్రకటిస్తున్నారు. తాజాగా 17వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ లీడర్ బండి నారాయణ స్వామి, వైసీపీకి చెందిన నారాయణస్వామి, రాముతో పాటు 50 కుటుంబాల వారు తెలుగుదేశంపార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా పరిటాల శ్రీరామ్ హాజరుకాగా.. స్థానికులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. భారీ ఊరేగింపుగా కాలనీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నాయకులు అందరికీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ధర్మవరంలో అభివృద్ధి జరగాలన్నా.. ధర్మవరంలో అరాచకాలు ఆగాలన్నా.. అది ఒక పరిటాల శ్రీరామ్‌తోనే సాధ్యమవుతుందని వారు అభిప్రాయపడ్డారు. వైసీపీలో ఏ ఒక్కరికి సరైన గుర్తింపు లేదని.. ఆ పార్టీని నమ్ముకొని ఉన్న ప్రతి ఒక్కరికి అన్యాయం జరిగిందని అందుకే తమ తెలుగుదేశం పార్టీలో చేరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. చాలామంది వైసీపీ నేతలు టీడీపీలోకి వస్తుంటే బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ రూపాల్లో నాయకులపై ఒత్తిళ్లు తెస్తూ పార్టీలోకి రాకుండా ప్రయత్నించారని... కానీ వీటన్నింటినీ లెక్కచేయకుండా చాలామంది టీడీపీలోకి వస్తున్నారన్నారు. వచ్చే ప్రతి ఒకరికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా ధర్మవరంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# పిచ్చి తుగ్లక్‌కు ఓటుతోనే బుద్ధి చెప్పాలి

**- ఆళ్లగడ్డలో భూమా అఖిలప్రియ ఇంటింటి ప్రచారం**



ఆళ్లగడ్డ (చైతన్యరథం): టీడీపీతోనే ప్రజల భవిష్యత్తు, రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నమ్మిన ప్రజలు పార్టీ వైపునకు ఆకర్షితులవడం అభినందనీయమని మాజీమంత్రి భూమా అఖిలప్రియ వ్యాఖ్యానించారు. శుక్రవారం బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ పట్టణంలోని పాలసాగరం రోడ్, కర్ణమయ్య వీధి లలో ఆమె ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా టీడీపీ మినీ మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఇంటింటికీ కొళాయి వేయిస్తామని, ప్రతి ఇంటికీ అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని భరోసా ఇచ్చారు. మహాశక్తి పేరుతో మినీ మేనిఫెస్టోను టీడీపీ అధినేత చంద్రబాబు విడుదల చేశారని, ఈ మహాశక్తి, తల్లికి వందనం పథకాలతో మహిళలు అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. ఒక్కచాన్స్ అంటూ గద్దెనెక్కి రాష్ట్రాన్ని అధోగతి పాల్జేశారని, ఇలాంటి పిచ్చి తుగ్లక్‌కు ఓటుతోనే బుద్ధి చెప్పాలని భూమా అఖిలప్రియ ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఇంటింటికి సురక్షిత తాగు నీటిని అందిస్తాం

**సొంత నిధులతో నీళ్ల ట్యంకర్లు ఏర్పాటు చేసిన గౌరు చరిత రెడ్డి**



పాణ్యం (చైతన్యరథం): వేసవి కాలం రాక మునుపే చాలా గ్రామాల్లో ప్రజలు దాహంతో అల్లాడుతున్నారని, ప్రజలు గుక్కెడు నీటి కోసం పడరాని పాట్లు పడుతున్నా... ఇంత వరకు ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమని నియోజకవర్గ టీడీపీ మహిళా నేత గౌరు చరితరెడ్డి వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలోని కాల్వ గ్రామ ప్రజలు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నా... స్థానిక అధికార పార్టీ ఎమ్మెల్యే ఏమాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. సమస్యపై స్పందించిన గౌరు చరితరెడ్డి తన సొంత నిధులతో నీళ్ల ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంటింటికి సురక్షిత త్రాగునీటిని అందిస్తామని, టీడీపీ మినీ మేనిఫెస్టోలో ఈ అంశాన్ని పొందుపరిచామన్నారు. సూపర్ సిక్స్ పథకాలు పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ పనిఅయిపయిందని, భవిష్యత్తులో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో డబ్బు తరలించేందుకే అద్దె హెలికాప్టర్లు

- తీవ్రవాదుల నుంచి ప్రమాదం పొంచి ఉందంటూ సాకు
- మండిపడ్డ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్



చిత్తూరు (చైతన్యరథం): ఎన్నికల్లో డబ్బు తరలించేందుకే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ప్రజాధనం వెచ్చించి రెండు హెలికాప్టర్లను లీజుకు తీసుకున్నారని, తనకు భద్రత లేదని, రక్షణ కోసం, తీవ్రవాదుల నుంచి ఉగ్రవాదుల నుంచి ప్రమాదం పొంచి ఉందన్న సాకుతో రెండు హెలికాప్టర్లు లీజుకు తీసుకోవడం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రజాధనాన్ని మంచినీళ్లలా ఖర్చు చేస్తున్న జగన్.. నెలకు రూ.4 కోట్లు ఖర్చు చేసి రెండు హెలికాప్టర్లు అద్దె చెల్లించడం దారుణమన్నారు. తన దుబారా కోసం ప్రజల డబ్బును దుర్వినియోగం చేయడం సబబు కాదన్నారు. ప్రతి సభలోను నేను దేవుని నమ్ముకున్నాను, ప్రజల్ని నమ్ముకున్నాను అంటూ దీర్ఘాలు తీసే ముఖ్యమంత్రి... ప్రజాప్రతినిధి చట్టం 1951 మే సెక్షన్ 77 ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా హెలికాప్టర్లు లీజుకు తీసుకురావడం సరికాదన్నారు. తక్షణమే ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోని రద్దు చేయాలని, ఈ విషయంలో కేంద్ర ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకోవాలని సప్తగిరి ప్రసాద్ డిమాండ్ చేశారు.

# టీడీపీ అంటేనే బీసీల పార్టీ

**బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న సామకోటి**



పుట్టపర్తి (చైతన్యరథం): టీడీపీ అంటేనే బీసీల పార్టీ అని, బీసీల అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన ఘనత టీడీపీకే దక్కుతుందని శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ వ్యాఖ్యానించారు. శుక్రవారం నియోజకవర్గంలోని బుక్కపట్నం మండ లం బుచ్చయ్య గారి పల్లి గ్రామంలో 2వ రోజు బాబు ష్యూరిటీ భవిష్య త్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మేనిఫెస్టోలో రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివ రించారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత టీడీపీకే దక్కుతుం దన్నారు. గత ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లను 24శాతానికి తగ్గించినా నోరు మెదపలేని స్థితిలో ఆ పార్టీ బీసీ నాయకులు ఉన్నారని మండిపడ్డారు. రాబోయేది టీడీపీ ప్రభుత్వమేనని, ఎన్నికల అనంతరం వైసీపీ బంగాళా ఖాతంలో కలిసిపోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయ కులు చెన్నప్ప, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వాల్మీకి విజయ్, గిరిక నాగేంద్ర, చింతకాయల నాగేంద్ర, టీ. కేశప్ప, టీ.జనార్ధన్, అంజి నాయుడు, పీట్ల రమణ, నారాయణ్, గంగాద్రి తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలతో ఎంతో మేలు

**ప్రొద్దుటూరులో జి.వి ప్రవీణ్ కుమార్ రెడ్డి ప్రచారం**



ప్రొద్దుటూరు (చైతన్యరథం): సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు మేలు చేకూరుతుందని టీడీపీ నేత జి.వి ప్రవీణ్ కుమార్‌రెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం సోములవారిపల్లి పంచాయతీ పెన్నానగర్ దర్గా వీధిలో 118వ రోజు బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకా లబ్ధి గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రానున్న ఎన్నికల్లో వైసీపీని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందన్నారు. భవిష్యత్తులో టీడీపీ - జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని, టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, దోచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న వైసీపీ పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జి.వి ప్రవీణ్ కుమార్ భార్య మోనికారెడ్డి, సోదరి హరితరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎర్రన్నాయుడు 67వ జయంతి



- విజయవాడలో నివాళులర్పించిన టీడీపీ నేతలు

విజయవాడ (చైతన్యరథం): టీడీపీ దివంగత నేత, మాజీ కేంద్రమంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు 67వ జయంతి సందర్భంగా విజయవాడలో టీడీపీ నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం టీడీపీ నేత ఎమ్.ఎస్ బేగ్ మాట్లాడుతూ... ఎర్రన్నాయుడు ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడం కోసం అందరూ కలిసి కట్టుగా పనిచేస్తామన్నారు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన ఎర్రన్నాయుడు అంచెలంచెలుగా ఢిల్లీ స్థాయికి ఎదిగారని అన్నారు. ఎర్రన్నాయుడు ప్రజా ప్రతినిధులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చట్టసభల్లో ఆయన చేసిన పోరాటం అనిర్వచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ యేదుపాటి రామయ్య, బూర కనకారావు, నమ్మి భాను ప్రకాష్, భోగవల్లి నాగబాబు, ఎర్రా రామారావు, సయ్యద్ ఇమ్రాన్, మైలపల్లి రాజు, ధనేకుల కృష్ణ, దేవేంద్ర సాయి, మున్నా, తమ్మిన శేఖర్, అప్పన, సింహాద్రి కళాధర్, షఫీ బేగ్, జైనుద్దీన్, సత్యలా దుర్గారావు, పట్నాల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి ఇసుక దందా
# కలెక్టర్ల కళ్లకు కనిపించ లేదా?



- కేంద్ర పర్యావరణ శాఖ నివేదికపై జగన్‌రెడ్డి ఏం సమాధానం చెబుతారు?
- మాజీ మంత్రి నెట్టెం రఘురాం సూటి ప్రశ్న

జగ్గయ్యపేట (చైతన్యరథం): జగన్ రెడ్డి ఇసుక దందా కలెక్టర్ల కళ్లకు కనిపించడం లేదా? కేంద్ర పర్యావరణ శాఖ నివేదికపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏం సమాధానం చెబుతారు? అని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురాం సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు శుక్రవారం జగ్గయ్యపేటలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కేంద్ర పర్యావరణ శాఖ ఎన్జీటీకి కన్పించిన ఇసుక దోపిడీ రాష్ట్రంలోని కలెక్టర్లకు కన్పించకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో వాగులు, వంకలు, నదులలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతున్నా అధికారులు మాత్రం చూసిచూడనట్లు వ్యవహరించడం దుర్మార్గమన్నారు. సాంకేతిక సాయంతో ఎక్కడ ఎన్ని మీటర్లు మేర ఇసుక తవ్వకాలు చేపడుతున్నారే విషయం తెలిసిపోతుందన్నారు. అక్రమ ఇసుకలో దోచుకున్న సొమ్ముతో వచ్చే ఎన్నికల్లో గెలవాలని జగన్మోహన్ రెడ్డి కుట్రలకు పాల్పడుతున్నారని, జగన్ అవినీతికి సహకరిస్తున్న వారిపై కూడా తాము తప్పకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.

నూతన ఇసుక విధానం తీసుకొస్తామని చెప్పిన జగన్... ఆరు నెలల పాటు ఇసుక రవాణా నిలిపివేయడంతో దాదాపు 130 మంది భవన నిర్మాణ కార్మికులు బలవయారని అన్నారు. వైసీపీ ఇసుక దోపిడీ కారణంగా అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 45 మంది జలసమాధి అయ్యారని అన్నారు. ఇసుక అక్రమ రవాణాను ప్రశ్నించిన వరప్రసాద్ కు శిరోముండనం చేశారని, ఈనాడు విలేకరి పరమేశ్వరరావుపై వైసీపీ గుండాలు దాడి చేసి గాయపరిచారని అన్నారు. నాడు వై.ఎస్.ఆర్ అవినీతికి బాసటగా నిలిచిన అనేకమంది అధికారులు నేడు జైలుకు వెళ్లారని, రాబోయే రోజుల్లో జగన్ అవినీతికి సహకరించిన ప్రతి అధికారి జైలుకు పోవడం ఖాయమన్నారు.

వైసీపీ అవినీతి, అరాచక పాలనను సాగనంపేందుకు టీడీపీ కార్యకర్తలతో పాటు ప్రజలు ఎదురుచూస్తున్నారని వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో వైసీపీ రంగుల్ని తొలగించాలి

- పెండింగ్‌లో ఉన్న ఓటర్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి
- గన్నవరం నియోజకవర్గ టీడీపీ పోల్ మేనేజ్‌మెంట్ కోఆర్డినేటర్ ఆళ్ల

గన్నవరం (చైతన్యరథం): కృష్ణాజిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలు మేరకు శుక్రవారం ఉదయం గన్నవరం నియోజకవర్గ కేంద్రంలోని గన్నవరం మండల తహసీల్దార్ కార్యాలయంలో గన్నవరం నియోజకవర్గ ఎన్నికల అధికారిణి బి.చంద్ర లీల అధ్యక్షతన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేసి ఓటరు దరఖాస్తుల తాజా వివరాలను అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎన్నికల అధికారి.కృష్ణాజిల్లా షెడ్యూల్డ్ కులముల సేవ సహకార సంస్థ కార్యనిర్వాహక డైరెక్టర్ బి. చంద్ర లీల మాట్లాడుతూ... జనవరి 22న నియోజకవర్గంలో ప్రకటించిన ఓటర్ల తుది జాబితా ప్రకారం 2,77,323 మంది ఓటర్లు ఉన్నారని ఈరోజుకు 1942 మంది కొత్తగా నమోదు అయిన ఓటర్లతో కలిపి మొత్తం నియోజకవర్గ ఓటర్లు 2,79,265 మంది ఉన్నారని, ఇంకా తొలగింపులకు సంబంధించి ఫారం-7 దరఖాస్తులు 2,015, మార్పులకు సంబంధించి ఫారం-8 దరఖాస్తులు 1,096, కొత్త ఓటర్లు నమోదుకు సంబంధించి ఫారం-6 లో 232 ధఖాస్తులు పెండింగ్ ఉన్నాయని వివరించారు. తాజాగా భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు ఓటర్ లిస్టులో 80 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులు,40 శాతం పైన అంగవైకల్యం కలిగి ఉన్న విక



లాంగులకు స్థానిక బి.ఎల్ ఓ కి ఫారం-12డీ నిర్దేశిత సమయంలో సమర్పిస్తే ఇంటి దగ్గరే ఓటు వేసే వెలుసుబాటు కల్పించారని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, అట్లాగే గన్నవరం మండలం మెట్లపల్లికి సంబంధించిన పోలింగ్ స్టేషన్ 116 ను అంగన్వాడి కేంద్రం నుంచి తొలగించి ఓటర్ల సౌకర్యార్థం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు మార్చటం జరిగిందని,పోలింగ్ స్టేషన్లు నెంబర్ 122,120,119,117,107,104లకు సంబంధించి సాంకేతికపరమైన స్వల్ప పేరు మార్పులు చేశామని తెలిపారు.

## చేరికల జోరుతో హోరెత్తిన గొలకోటివారిపాలెం



- సుమారు 150 మంది వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశంపార్టీలో చేరిక
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికిన బండారు సత్యానందరావు

కొత్తపేట (చైతన్యరథం): కొత్తపేట మండలం గోలకోటివారిపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీలో చేరికలతో జోరు సాగిస్తుందని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం కొత్తపేట మండలం గోలకోటివారిపాలెం గ్రామంలో సుమారు 150 మంది వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి సత్యానందరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ రాష్ట్రంలోనూ, కొత్తపేట నియోజకవర్గంలోనూ వైసీపీని ఇంటికి సాగనంపడమే కార్యకర్తల లక్ష్యంగా తీసు కోవాలని సూచించారు. తద్వారా రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించవచ్చని తెలిపారు. పార్టీలో చేరిన అందరికీ సాదరంగా స్వాగతం పలుకుతూ అందరికీ పార్టీలో ప్రాముఖ్యత కల్పిస్తామని అన్నారు. గోలకోటివారిపాలెం గ్రామం నుండి వందలాది మంది తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారంటే గ్రామం నుండి గతంలో కంటే ఎక్కువ మెజారిటీ వస్తుందని ఏవిధమైన సందేహం లేదని, గెలిచిన తరువాత నా బాధ్యత నేను నిర్వర్తిస్తాని, మోడేకుర్రు గ్రామాన్ని అభివృద్ధి వైపు పరుగుపెట్టిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల నాయకులు,మోదేకుర్రు గ్రామలోని అన్ని శివారు పాలాల నాయకులు,గోలకోటివారిపాలెం నాయకులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే మీడియాపై వైసీపీ దాడులు

- వల్లూరి కిరణ్ మండిపాటు

విజయవాడ (చైతన్యరథం): ప్రశ్నించే గళం వింటేనే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి ఒణుకు మొదలౌతుందని, అందుకే ఆయనకు ప్రజలు, ప్రతిపక్షపార్టీలు, మీడియా అంటే భయమని టీడీపీ యువనేత వల్లూరి కిరణ్ వ్యాఖ్యానించారు. భయాన్ని కప్పిపుచ్చుకునేందుకు మీడియాపై దాడులు చేయిస్తున్నారు. జగన్‌రెడ్డి ప్రతి సభల్లోను ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ -5 మీడియా పేరెత్త కుండా సభ ముగించలేదు. అంటే ఆ పత్రికలపై ఆయనకు ఎంత అక్కసు ఉందో అర్థమౌతుంది.



అఖరికి జగన్‌రెడ్డి సభల్లో ను చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల ఫోటోలు పెట్టించి కాళ్లు, చెప్పులతో తన్నించడం ఆయన సోకో తత్వానికి నిదర్శనం. లాండ్, శాండ్, వైన్, మైన్, అత్యాచారాలు, హత్యలను వెలుగులోకి తెస్తున్న ఫోర్త్ ఎస్టేట్ పై దాడి చేయించడం జగన్ రెడ్డి నిరంకుశత్వ పాలనకు అద్దం పడుతుంది. నియంతలకు, నిరంకుశత్వ పాలకులకు ప్రజాస్వామ్యంలో చోటు లేదు. ఇలాంటి వారు కాలగర్భంలో కలిసిపోక తప్పదు. పత్రికలపై దాడి చేయించమని జగన్ రెడ్డి ఉసిగొల్పుతున్నారంటే రాబోయే రోజుల్లో సాక్షి పత్రిక, మీడియా విలేకర్లకు భద్రత లేకుండా చేస్తున్నట్లే. జగన్ రెడ్డి నవరత్నాల పేరుతో చేస్తున్న మోసపు సంక్షేమాన్ని మీడియా సంస్థలు ఎండగట్టాన్ని తట్టుకోలేకపోతున్నారు. అంతేకాకుండా జగన్‌రెడ్డి అవినీతి, అక్రమాలు, భూకబ్జాలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తున్నారని మీడియాపై దాడులు చేయిస్తున్నారు. వైసీపీ అరాచక పాలనకు కాలం చెల్లింది, మరో రెండు నెలల్లో టీడీపీ జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావటం ఖాయం. ఇప్పుడు అధికారం ఉంది కదా అని అరాచకాలకు పాల్పడుతున్న ఏ ఒక్కరినీ వదలం...తాటతీస్తామని కిరణ్ హెచ్చరించారు.

## పేదవాడి ఆకలి తీర్చడమే టీడీపీ ధ్యేయం!

- 600 రోజులుగా నిర్విరామంగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్



జగ్గయ్యపేట (చైతన్యరథం): పేదవారి ఆకలి తీర్చడమే లక్ష్యంగా జగ్గయ్యపేటలో గత 600 రోజులుగా అన్నక్యాంటీన్ నిర్విరామంగా కొనసాగుతోంది. పట్టణంలో శ్రీరాం తాతయ్య ఆధ్వర్యంలో నడుస్తున్న అన్న క్యాంటీన్ ద్వారా నిత్యం వందల మందికి ఉచితంగా భోజనం అందజేస్తున్నారు. టీడీపీ హయాంలో ప్రతిపేదవాడి కడుపు నింపే లక్ష్యంతో నాడు అన్నక్యాంటీన్లు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయడం జరిగిందని, అధికారంలోకి వచ్చిన జగన్ వాటిని రద్దు చేసి పేదల కడుపు కొట్టారని నిర్వాహకులు అన్నారు. అన్నార్తులు ఉండరాదన్న సదాశయంతో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. చంద్రబాబు పిలుపుతో క్యాంటీన్లు ప్రారంభించడం జరిగిందని, దాతల సాయంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ అక్బర్, గంగదారి డేవిడ్, మద్యం రామారావు, నరెడ్ల జయరెడ్డి , పుట్ట బత్తిన గంగాధర్, కుంటిగొర్ల లక్ష్మణ్, ప్రసాదపు దుర్గ, నరి,కుంభ కోటి,సూరా సతీష్,సర్వేపల్లి శ్రీనివాస్, ఎమ్ శ్రీనివాసరావు, వేట వెంకయ్య,మెకానిక్ సత్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో జరిగే అన్యాయాలు, అరాచకాలను అడ్డుకోడానికే చంద్రబాబు, పవన్ కలయిక

- కేంద్రం మెడలు వంచుతానన్న జగన్ కేంద్రం దగ్గర మోకరిల్లాడు
- 3వ డివిజన్‌లో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అన్యాయం, అరాచకాలు విపరీతంగా పెరిగాయని, వాటిని అడ్డుకోడానికే నారా చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ కలయిక అని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గెద్ద రామమోహన్ అన్నారు. శుక్రవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ గుణదల ఏరియాలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం జరిగింది. వైఎస్. జగన్మోహన్‌రెడ్డి పాలన వల్ల ప్రజలు పడుతున్న కష్టాలను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అడిగి తెల్సుకున్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలిచి అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసే సంక్షేమ పథకాల గురించి కరపత్రాలను అందచేసి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రచారం చేశారు. డివిజన్ లోని నిరుపేద కార్యకర్త అయిన తోట నీలకుమారికి స్వయం ఉపాధి చేసుకునే నిమిత్తం రూ.25 వేలు విలువ చేసే టిఫిన్ బండిని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధులతో కొనుగోలు చేసి ఆమెకు ఉచితంగా అందచేశారు. ఈ టిఫిన్ బండిని జనసేన నాయకులు గుత్తికొండ కృష్ణమోహన్ ప్రారంభించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ..** రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను నిలువరించడానికే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి ఎన్నికలకు వెళుతున్నారన్నారు. ఐదు సంవత్సరాలుగా జరుగుతున్న విధ్వంసాన్ని ఎదుర్కోడానికి ఒకే మాట మీద చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ కలిశారని చెప్పారు. మన రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను కేంద్ర ఇంటెలిజన్స్ ద్వారా తెల్సుకున్న కేంద్ర ప్రభుత్వం వారు చంద్రబానాయుడిని ఎన్డీఏలోకి ఆహ్వానించారని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏడు సార్లు విద్యుత్ ఛార్జీలు, నాలుగు సార్లు ఆర్టీసీ ఛార్జీల ధరలతో పాటుగా నిత్యావసరాలు ధరలు కూడా అధికంగా జగన్మోహన్‌రెడ్డి పాలనలో పెరిగాయన్నారు. ప్రభుత్వం నుంచి పది వేల రూపాయలు వచ్చాయంటే లక్ష రూపాయలను ప్రభుత్వ పన్నుల రూపంలో ఒకొక్క కుటుంబం నుంచి ఖర్చు చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం పథకాలకు కూడా జగన్మోహన్‌రెడ్డి తన సొంత పథకాలుగా ప్రచారం చేసుకుంటున్నారన్నారు. తన పార్టీ ఎంపీలను గెలిపిస్తే కేంద్రం మెదలు వంచైనా రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తానని, తన ఎంపీలతో పార్లమెంట్ను స్థంభించచేసి రాష్ట్రానికి ప్రత్యేక హోదాను ఇచ్చేలా చేస్తానని జగన్ ప్రగల్భాలు పలికాడన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఈ ఐదు సంవత్సరాలు కేంద్రం మోడలు వచ్చడం కాకుండా తానే ప్రధాన మంత్రి దగ్గర మోకరిల్లాడని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపు ఖాయమని ఆయన చెప్పారు.

**జనసేన నాయకుడు గుత్తికొండ కృష్ణ మోహన్ మాట్లాడుతూ..** ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఎంపీ, ఎమ్మెల్యేగా ఉండి అనేక వేల మందికి ఉపాధికల్పించేలా తోపుదు, టిఫిన్ బండ్లు, ఇస్త్రీ పెట్టెలు ఉచితంగా అందచేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో గద్దె రామమోహను 40 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించు కుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు తాడి బాబూరావు, కొండిశెట్టి మురళీ, కొత్తపల్లి హరీస్ బాబు, సోదాబత్తుల భాను, విజయ్, భాను, కిరణ్, మారుతి, బండి శ్రీధర్, అలికానా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ హయాంలో అన్ని సౌకర్యాలతో టిడ్కో ఇళ్లు

- చెరువులు, శ్మశానాలు, కొండల్లో సెంటు పట్టాలా?
- పేదల ఉద్ధారకుడిలా జగన్ గొప్పలు చెప్పటం సిగ్గుచేటు
- మండిపడ్డ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గూడూరి ఎరిక్షన్ బాబు



యర్రగొండపాలెం (చైతన్యరథం) : టీడీపీ హయాంలో పేదలకు సకల సౌకర్యాలతో టిడ్కో ఇళ్లు నిర్మిస్తే వాటిని లబ్ధిదారులకు ఇవ్వకుండా పాడుపెట్టిన సీఎం జగన్ రెడ్డి... చెరువులు, శ్మశానాలు, వాగులు, కొండలు, గుట్టల్లో సెంటు భూమి ఇచ్చి తానేదో పేదలను ఉద్ధరించినట్లు గొప్పలు చెప్పుకోవటం సిగ్గుచేటని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గూడూరి ఎరిక్షన్ బాబు మండి పడ్డారు. శుక్రవారం యర్రగొండపాలెం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గృహనిర్మాణానికి కేంద్ర నిధులతోనే సరిపెట్టి రాష్ట్ర నిధుల నుంచి ఒక్క రూపాయి ఇవ్వకుండా పేదలను అప్పుల పాలు చేసిన ఘనుడు జగన్‌రెడ్డి అని మండిపడ్డారు.

చంద్రబాబు విలువైన 2.60 లక్షల టిడ్కో ఇళ్లు నిర్మిస్తే, వాటిని లబ్ధిదారులకు ఇవ్వకుండా ఎన్నికలు వచ్చేసరికి పేదల్ని మోసం చేయడానికి ఇళ్ల పట్టాల పేరుతో మాయ చేస్తున్నారని అన్నారు. సెంటు పట్టా పేరుతో రూ.7 వేల కోట్లు అవినీతికి పాల్పడ్డారని, గృహ నిర్మాణానికి చంద్రబాబు 2 సెంట్లు ఇస్తే, దాన్ని జగన్ సెంటుకు కుదించారని అన్నారు. టీడీపీ 5 ఏళ్ల పాలనలో 12 లక్షల ఇళ్లు నిర్మించడం జరి గిందని, జగన్‌రెడ్డి 25 లక్షల ఇళ్లు నిర్మించి పేదలకు ఉచితంగా ఇస్తా మని హామీ ఇచ్చి మాట తప్పారని ధ్వజమెత్తారు. గృహనిర్మాణం పేరు తో పేదల్ని జగన్‌రెడ్డి అప్పులపాలు చేశారని అన్నారు. 57 నెలల పాలనలో 14 లక్షల ఎకరాల అసైన్‌మెంట్ భూములు కబ్జా చేసిన జగన్‌రెడ్డి ముఠా... పేదల ద్రోహులు కాదా? దళిత, బడుగు వర్గాల కోసం చంద్రబాబు భూమి కొనుగోలు పథకం పెట్టి 5 వేల ఎకరాలు పేదలకు ఇస్తే, జగన్ ఈ పథకాన్ని రద్దు చేశారని ఎరిక్షన్‌బాబు ధ్వజమెత్తారు.

## సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలి



ఎన్నికలకు ఎక్కువ సమయం లేదు - మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ (చైతన్యరథం) :** ఎన్నికల సమయం ఎక్కువ కాలంలేదని, నారా చంద్రబాబునాయుడు విడుదల చేసిన సూపర్ సిక్స్‌ను ప్రతి ఇంటికి చేరవేయాలని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పట్టణం కాకాని నగర్ నందు శుక్రవారం నాడు తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళ నేతల బృందంతో కలిసి మహిళా పథకాలను వివరించే కరపత్రాలను ఆమె ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ.. మహాశక్తితో రాష్ట్ర మహిళల భవిష్యత్తు పూర్తిగా మారనున్నదని మహాశక్తి పథకం కింద ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద నెలకి 1500, తల్లికి వందనం కింద సంవత్సరానికి 15,000 రూపాయలు,ప్రతి ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఉచిత బస్సు ప్రయాణం.. ఆమె వివరించారు. డ్వాక్రా వ్యవస్థను తీసుకువచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీయేనని.. చంద్రబాబు నాయుడు మొదటి నుంచి మహిళలకు పెద్దపీట వేశారన్నారు. ప్రతి మహిళ స్వశక్తితో ఆర్థికంగా తన కాళ్ళ మీద తానే నిలబడాలని ఆలోచించే మహిళా పక్షపాతి నారా చంద్రబాబునాయుడని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళ మణులందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర/జిల్లా/నియోజకవర్గ/ మండల స్థాయి తెదేపా మహిళ నేతలు,పట్టణ తెదేపా కౌన్సిలర్లు,మహిళ నేతల బృందం తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ హయాంలో రికార్డుస్థాయిలో గృహ నిర్మాణాలు

- గృహ నిర్మాణంపై ప్రభుత్వానికి ప్రత్తిపాటి సెల్ఫీ ఛాలెంజ్

**చిలకలూరిపేట (చైతన్యరథం):** తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గృహనిర్మాణాల్లో తాము టాప్-1, 2 స్థానాల్లో చిలకలూరిపేట నియోజకవర్గాన్ని నిలిపితే.. మంత్రి రజిని అన్నివిధాల అధోగతి పాలుజేశారని ధ్వజమెత్తారు మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు. తమ హయాంలో చిలకలూరిపేటలో అత్యంత వేగంగా యుద్ధప్రాతిపదికన 4,512 టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామన్న ప్రత్తిపాటి రాజకీయ పార్టీలకు అతీతంగా, దళారులు జోక్యం లేకుండా లాటరీ పద్ధతిలో నిష్పక్షపాతంగా లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ తరఫున సెల్ఫీ ఛాలెంజ్ టు జగన్ కార్యక్రమంలో భాగంగా ప్రత్తిపాటి పుల్లారావు టిడ్కో ఇళ్ల సముదాయం వద్ద ప్రభుత్వానికి సెల్ఫీ ఛాలెంజ్ సంధించారు. చిలకలూరిపేటలో తెలుగుదేశం పార్టీ హయాంలో నిర్మించిన వేలాది ఇళ్ల సముదాయం వద్ద జనసేన, తెలుగుదేశం పార్టీల నాయకులతో కలిసి ఆయన సెల్ఫీ దిగారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ టిడ్కో ఇళ్ల సముదాయంలో అన్నివసతులు ఆనాడే కల్పించామని.. కేవలం విద్యుత్ సరఫరా ఒకటే పెండింగ్‌లో ఉందన్నారు. అలాంటి పరిస్థితి నుంచి వైకాపా అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు గడిచినా కూడా 500 కుటుంబాలు కూడా ఇళ్లలోకి చేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు ప్రత్తిపాటి. ఈ పరిస్థితుల్లోనే ప్రస్తుతం టిడ్కో ఇళ్ల సముదాయం పురుగులు, పాములు, ముళ్లపొదలు, అపరిశుభ్రత, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందన్నారు. జగన్‌రెడ్డి ఏమో రూపాయకే ఇల్లంటూ మోసం



చేసి బ్యాంకు వాళ్లనేమో ఇళ్లకు పంపిస్తున్నాడని మండిపడ్డారు. ఇళ్ల కేటాయింపులోనూ అక్రమాలకు పాల్పడ్డారన్నారని మండిపడ్డారు. సింగిల్ బెడ్‌రూమ్ వాళ్లకు డబుల్ బెడ్‌రూమ్, డబుల్ బెడ్‌రూమ్ వాళ్లకు సింగిల్ బెడ్‌రూమ్‌లు కట్టబెట్టారన్నారు. 4,512 ఇళ్లలో గృహప్రవేశాలు చేయిస్తే అద్దె భారం తగ్గేదన్నారు. టిడ్కో ఇళ్ల సముదాయాన్ని గంజాయి, మద్యం, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే మంత్రి రజినీ పేదల ఉసురు తగులబెట్టి ఆరు నెలల ముందే చిలకలూరిపేట నుంచి గుంటూరు పారిపోయారని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం- జనసేన ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిశుభ్రంగా ఏర్పాటు చేసి 4,512 ఇళ్లలో గృహప్రవేశాలు చేయిస్తామన్నారు. చిలకలూరిపేట నుంచి టిడ్కో ఇళ్ల సముదాయానికి డబుల్ లైన్ రోడ్ నిర్మిస్తామన్నారు.

## జగన్‌రెడ్డి మైనారిటీల ద్రోహి

- జగన్ కుర్చీ మడతపెట్టేందుకు జనం సిద్ధం : హయత్ బాషా

**నెల్లూరు (చైతన్యరథం):** వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంక్షేమం, అభివృద్ధి చెందారని గొప్పలు చెబుతున్న సీఎం జగన్... ముస్లిం, మైనార్టీలకు తీరని ద్రోహం చేశారని రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి హయత్ బాషా ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నెల్లూరులో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సిద్ధం సభలో జగన్ రెడ్డి చొక్కాలు మడతపెట్టే టైం వచ్చిందని వైసీపీ నీలిమూకల్ని రెచ్చగొడుతున్నాడని, వాస్తవానికి జగన్ రెడ్డి సీటును మడతపెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. ఇప్పటికే వైసీపీలో జగన్ రెడ్డి తీరుతో పడలేక అనేకమంది ఆ పార్టీకి దూరమైయ్యారని వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఓడిపోవడం ఖాయమన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్



రెడ్డి వివాదరహితుడుగా పేరుపొందారని, సేవా మూర్తిగా, అజాత శత్రువుగా ప్రజల మన్నలు పొందారని అన్నారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డికి ఇవే చివరి ఎన్నికలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు న్యమతుల్లా, అల్లా బక్షు, అస్లాం,రియాజ్,రసూల్,చిన్న మస్తాన్,ఇమ్రాన్,శుభాహని, సత్తార్,అబ్దుల్,ఖాదర్ బాషా, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

## యరపతినేని ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన 40 కుటుంబాలు



**గురజాల (చైతన్యరథం):** పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పిడుగురాళ్ల పట్టణంలోని వైశ్య సామాజికవర్గానికి చెందిన సుమారు 40 కుటుంబాలు వైసీపీ పాలన పట్ల విసుగు చెంది, తెలుగుదేశం పార్టీ విధానాలు నచ్చి గురజాల తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావుసమక్షంలో తెలుగుదేశం పార్టీ లోకి చేరారు.

# నరుకూరులో దద్దరిల్లిన 'జయహో బీసీ' సభ

- అక్రమ కేసులు పెట్టటంలో దిట్ట.. కలెక్షన్ కింగ్ కాకాని
- మాజీ మంత్రి సోమిరెడ్డి ఫైర్



సర్వేపల్లి (చైతన్యరథం): తోటపల్లి గూడూరు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు పై అక్రమ కేసులుపెట్టటంలో, నియోజకవర్గంలో వసూలు చేయడంలో కలెక్షన్ కింగ్ గా మంత్రి కాకాని పేరుపొందారని జయహో బీసీ సభలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా మండలంలోని నరుకూరులో రిషి కళ్యాణ మండపంలో శుక్రవారం జయహో బీసీ గర్జనసభ నిర్వహించారు. అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ బీసీలపై సర్వేపల్లి నియోజకవర్గంలో 81 మంది పై అక్రమ కేసులు , దాడులు పెరిగాయని బీసీలు గురించి మాట్లాడే అర్హత కాకానికి లేదన్నారు. కృష్ణపట్నం పోర్టు నుండి కంటైనర్ టర్మినల్ నందు ఉపాధి కోల్పోయిన 10 వేల మందిలో 7 వేలు మంది బీసీ కుటుంబాలు వీధిన పడ్డాయి. కంటైనర్ టెర్మినల్ తరలిపోతే ఎమ్మెల్యే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని చెప్పి, బందేపల్లి కాలువ పూర్తి చేస్తేనే ఓట్లు అడుగుతానని చెప్పిన మాటలు ఏమయ్యాయి అని ప్రశ్నించిన సోమిరెడ్డి
కాకానికి అధికారంలోకి వస్తే సర్వేపల్లి నియోజకవర్గంను అమ్మేస్తారని అన్నారు. కాకాని చేస్తున్న పేదల పట్టాలు పేరుతో భూకుంభకోణాన్ని త్వరలో బయటపెడతానని తెలిపారు. ఎన్ని అబద్ధాలు చెప్పినా నా కేసుల్లో తప్పించుకోలేవని సోమిరెడ్డి మంత్రి కాకానికి సవాల్ విసిరారు.
మంత్రి కాకాని చేస్తున్న అరాచకాలను దుర్మార్గాలను ప్రజలకు తెలపాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో 25 ఎంపీ స్థానాలు గెలవబోతున్నామని, తమ గెలుపు కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సోమిరెడ్డి కోరారు.

ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ,టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, తిరుపతి పార్లమెంట్ బీసీ అధ్యక్షులు రుద్రకోట సదాశివం ,మాజీ ఆప్కాబ్ చైర్మన్ పోలిశెట్టి, రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి రావూరి రాధా కృష్ణమ నాయుడు, తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య, కుంకాల దశరథ నాగేంద్ర ప్రసాద్,మావిళ్ళపల్లి శ్రీనివాసులు నాయుడు,శ్యామ్ సుందర్ రెడ్డి, రఘు బాబు,రాష్ట్ర బి.సి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి వాలిపి మునిస్వామి, తిరుపతి పార్లమెంటు కార్యదర్శి కొణతం రఘుబాబు, మత్స్యకార నాయకులు మునిరత్నం ,బీసీ నాయకులు వీరబోయిన గంగాధర్, మన్నెం జితేంద్ర, మన్నెం కిరణ్,గోపిరెడ్డి వెంకటేశ్వర్లు,రామసుబ్బయ్య, జానా శ్రీనివాసులు,సుధాకర్, సుధీర్, జనసేన మండల అధ్యక్షులు సందీప్ మండల బి.సి నాయకులు,మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిల్లకూరులో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం

- పాల్గొన్న పాశిం సునీల్ కుమార్



గూడూరు (చైతన్యరథం) : బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకి గ్యారెంటీ ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో భాగంగా..నియోజకవర్గ ఇంచార్జ్ పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు. చిల్లకూరు మండలం నందు పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి సూచనల మేరకు...ఏరూరు పంచాయతీ నందు స్థానిక నాయకులు పూడిపర్తి ప్రవీణ్ రెడ్డి, దయానంద రెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఏరూరు పంచాయతీ-అల్లీపురం, యెరూరు బీసీ కాలనీల నందు ప్రజలను కలసి రాష్ట్ర ప్రభుత్వ ఆరాచక పాలన గురించి తెలుపుతూ.... బాబు సూపర్ 6 పథకాలను మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ గురించి వివరించారు.
ఆయన మీడియాతో మాట్లాడుతూ...గత ప్రభుత్వ హయాంలో పంచాయతీ నందు సుమారుగా 8 కోట్ల 41లక్షల 23 వేల అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని అన్నారు. గ్రామంలో సుమారుగా 2 కోట్ల 48 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు లు వేశామని, ఇప్పటి వరకు ఈ ప్రభుత్వం వచ్చి 4 సంవత్సరాల పైగా అయినప్పటికీ, ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమిలేదని ఆయన ప్రజలకు తెలియజేశారు. ఇక్కడే కాదు రాష్ట్రం మొత్తం మీద వైసీపీ ప్రభుత్వం పని అయిపోయిందని ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముస్లింల అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యం !

- మంగళగిరిలో పట్టణంలో మైనార్టీల ఆత్మీయ సమావేశం
- పెద్ద ఎత్తున హాజరైన టీడీపీ-జనసేన నాయకులు, కార్యకర్తలు



మంగళగిరి (చైతన్యరథం): మైనార్టీల సంక్షేమం కోసం కేటాయించిన వేల కోట్ల రూపాయలు నిధులు దారి మళ్లించి రాష్ట్ర ముస్లిం, మైనార్టీలకు తీరని ద్రోహం చేసిన సీఎం జగన్మోహన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముస్తాక్ అన్నారు. మంగళగిరి పట్టణంలోని ఈద్గాహ్ ఫంక్షన్ హాలులో శుక్రవారం ముస్లీం మైనార్టీల ఆత్మీయ సమావేశం నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ ఇబ్రహీం మరియు మంగళగిరి నియోజకవర్గ మైనార్టీ నాయకుల అధ్యక్షతన జరిగింది. పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైసీపీ ప్రభుత్వంలో ముస్లీం మైనార్టీలపై జరుగుతున్న దాడులు, మైనార్టీలకు ఎదుర్కొంటున్న సమస్యలు వంటి అంశాలపై చర్చించారు.
ఈ ఆత్మీయ సమావేశానికి మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా షేక్ ముస్తాక్, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి మహమ్మద్ నసీర్ అహ్మద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ నబీర్, రాష్ట్ర అధికార ప్రతినిధులు నాగుల్ మీరా, సయ్యద్ రఫీ, విజయవాడ పశ్చిమ నియోజవర్గ నాయకులు ఎం.ఎస్ బేగ్ హెచ్ ఆర్డీ సభ్యులు ఎస్పీ సాహెబ్, గుంటూరు పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ గని ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా షేక్ ముస్తాక్ మాట్లాడుతూ... ముస్లిం, మైనార్టీల సంక్షేమం కోసం కేటాయించిన వేల కోట్ల రూపాయలు నిధులు దారి మళ్లించి రాష్ట్ర ముస్లిం, మైనారిటీలకు తీరని ద్రోహం చేసిన సిఎం జగన్మోహన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. దైవదర్శనానికి హజ్ యాత్రకు వెళ్లే వారికి హజ్ హౌస్ ల నిర్మాణం, వారికి సబ్సిడీలు, దుల్హన్ పథకం అందిస్తానని వాగ్దానం చేసిన జగన్‌రెడ్డి ముస్లింల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తూ నక్క వినయాలు వల్లిస్తూ ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారని విమర్శించారు.
పాదయాత్ర సమయంలో ముస్లింలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నోటికొచ్చిన హామీలు ఇచ్చారన్నారు. ముస్లిం ఓటర్లు ఆ మాటలు నమ్మి ఓటేశారన్నారు. తీరా అధికారంలోకి వచ్చాక ముస్లింల సంక్షేమాన్ని విస్మ రించారన్నారు. రాష్ట్రంలో 80 మంది ముస్లిం మైనార్టీల కుటుంబాలపై దాడులు జరిగితే, ఆ దాడులు ఎందుకు జరిగాయి అంటూ అడగడానికి సమయంలేని ముఖ్యమంత్రి ఈ రాష్ట్రాన్ని పరిపాలన చేసే అర్హత కోల్పోయారని పేర్కొన్నారు. ముస్లిం మైనారిటీల అభివద్ధి, సంక్షేమం దష్టిలో ఉంచుకుని మైనార్టీ కార్పొరేషన్ నుండి సబ్సిడీ రుణాలు, మహిళలకు కుట్టు మిషన్లు, దుకాన్-మకాన్ లాంటి సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి ఉర్దూను రెండో అధికార భాషగా గుర్తింపు తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుదేనని పేర్కొన్నారు. ముస్లింల అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యమన్నారు.

## వైసీపీ అప్రజాస్వామిక ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యం



- 28న తాడేపల్లిగూడెంలో టీడీపీ - జనసేన సమరశంఖం
- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

మైలవరం (చైతన్యరథం): రాబోయే ఎన్నికల్లో వైసీపీ కనుమరుగు కావడం ఖాయం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం నాడు కొండపల్లి మున్సిపాలిటీలో బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పార్టీ కౌన్సిలర్లు, జనసేన టిడిపి శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. తొలుత స్టేషన్ సెంటర్ లో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలతో పాటు మినీ మ్యానిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ మేరకు మాట్లాడుతూ, ఈ నెల 24న జగన్ అక్రమ ఇసుక దోపిడిపై టీడీపీ, జనసేన ఆందోళనలు చేయనున్నట్లు తెలిపారు. ఆరాచక, అవినీతి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని 165 అడుగుల గొయ్యిలో పెట్టాలి అని అన్నారు. కొండపల్లి మున్సిపాలిటీలో రూ. 11 కోట్ల రూపాయలు అవినీతి చేశారనీ, అడ్డగోలుగా పన్నులు వేసి దోపిడీ చేసి వైసీపీ నేతలు పంది కొక్కుల్లా తిన్నారు అని విమర్శించారు. ఇబ్రహీంపట్నం ను 'బూడిద పట్నం' చేశారు అని ఎద్దేవా చేసారు. మైలవరం లో ఈ నెల 28వ తేదీన 48 కంపెనీలతో కేశినేని ఫౌండేషన్ అధినేత శివనాథ్ (చిన్ని) సారథ్యంలో జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవలని కోరారు.

## అరాచక పాలనకు చరమగీతం పాడాలి



- ప్రజలకు పిలుపునిచ్చిన శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

జగ్గయ్యపేట (చైతన్యరథం) : వచ్చే ఎన్నికల్లో అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందని నియోజకవర్గ టీడీపీ నేత శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేటలో నిర్వహించిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ... ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ పనిఅయిపోయిందని వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఇంటికి పంపించే ందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. దోచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. టీడీపీతో రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం సాధ్యమని రాజగోపాల్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీలో పలువురు చేరిక



- ఆహ్వానించిన ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి (చైతన్యరథం): ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ నియోజకవర్గంలో టీడీపీలోకి వలసల పర్వం కొనసాగుతోంది. శుక్రవారం కనిగిరి నియోజకవర్గంలో నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నుంచి టీడీపీలోకి పలువురు వైసీపీ కార్యకర్తలు వారి కుటుంబాలతో సహా చేరారు. వారికి ఉగ్రనరసింహారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు అని, సీఎం జగనరెడ్డి వల్ల అభివృద్ధి శూన్యం అని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయాన్ని ఎవరు ఆపలేరని ముక్కు వెల్లడించారు.

# థ్యాంక్యూ నాగ్ సర్: దివి



బిగ్ బాస్ హౌస్‌లోకి ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ దివి. మహర్షి మూవీలో కాసేపు మెరిసిన ఈ బ్యూటీకి అవకాశాలు పెద్దగా రాలేదు. ఐతే బిగ్ బాస్‌లో ఉన్నప్పుడు దివి పేరు మారుమోగిపోయింది. మూవీస్‌లో అవకాశాల కోసం ట్రై చేస్తున్న టైంలో ఆమెకు "లంబసింగి" మూవీ ఆఫర్ వచ్చింది.

కళ్యాణ్ కృష్ణ కురసాల సక్సెస్ ఫుల్ డైరెక్టర్‌గా టాలీవుడ్‌లో దూసుకుపోతున్నాడు. ప్రస్తుతం ఈయన తీస్తున్న మూవీ "లంబసింగి" ఓ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్‌ని నిర్మిస్తున్నారు. నవీన్ గాంధీ డైరెక్షన్ చేస్తున్న ఈ మూవీలో బిగ్ బాస్ ఫేమ్ దివి హీరోయిన్‌గా కనిపిస్తోంది. ఇక ఈ మూవీలో భరత్ రాజ్ కథానాయకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ చిత్రానికి లంబసింగి.. 'ఏ ప్యూర్ లవ్ స్టోరీ' అనేది సబ్ టైటిల్‌గా పెట్టారు. ఇక ఈ మూవీలోని "నచ్చేసిందే" అనే సాంగ్ షూటింగ్ ని దివి తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో పోస్ట్ చేస్తూ అక్కినేని నాగార్జున తనకు విషెస్ చెప్పిన మెసేజ్ స్క్రీన్ షాట్‌ని కూడా పోస్ట్ చేసింది. "నా డైరెక్టర్ ఐన కళ్యాణ్ కృష్ణ కొత్త టాలెంట్ ని ఎంకరేజ్ చేస్తూ ఉంటాడు. ఆ కొత్త టాలెంట్‌లో దివి కూడా భాగమైనందుకు సంతోషంగా ఉంది" అంటూ నాగ్ మెసేజ్ చేశారు. "థ్యాంక్యూ నాగార్జున గారు మీ సపోర్ట్‌కి ఎంకరేజ్మెంట్‌కి" అని చెప్పింది దివి.. "నచ్చేసిందే" అనే ఈ రొమాంటిక్ మెలోడీని సిద్ శ్రీరామ్ అద్భుతంగా ఆలపించారు. ఇక నెటిజన్స్ అంతా మూవీ కోసం వెయిటింగ్, ఆల్ ది బెస్ట్ అంటూ విషెస్ చెప్తున్నారు.

# అ పాత్రలు నచ్చకే సినిమాల్ని వదిలేశా: అన్షు



మన్మథుడు చిత్రంతో టాలీవుడ్‌కి పరిచయమైన అన్షు.. ప్రభాస్‌తో 'రాఘవేంద్ర' చిత్రంలో కూడా నటించింది. తమిళంలో రెండు చిత్రాల్లో గెస్ట్ అపీయరెన్స్‌లో కనిపించి మెప్పించింది. హీరోయిన్‌గా నటించించింది. తాను నటించిన ఈ రెండు చిత్రాల్లోనే అయినా యువత మదిలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. అ తర్వాత ఆమె ఏ సినిమాలోనూ కనిపించలేదు. సచిన్ సగ్గర్‌ను పెళ్లి చేసుకుని స్థిరపడింది. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఆమె మీడియా ముందుకొచ్చింది. తాజాగా ఓ తెలుగు మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సడెన్‌గా సినిమాలు ఎందుకు వదిలేయాల్సి వచ్చిందో కారణాలను చెప్పింది. ఆమె మాట్లాడుతూ "ఇంగ్లండ్‌లో పుట్టి పెరిగినప్పటికీ.. మా పూర్వీకులు భారతీయులే. 16 ఏళ్ల వయసులో ఇండియా వచ్చాను. అప్పుడే మన్మథుడు సినిమాలో ఆఫర్ వచ్చింది. దీంతో నా కల నిజమైనట్టు అనిపించింది. అయితే సినిమాల్లో యాక్టివ్ కావాలనుకున్నా. కానీ చిన్న వయసు కావడంతో చదువుపై కూడా దృష్టి పెట్టాలనుకున్నా. కానీ మంచి అవకాశాలు రావడంతో సినిమాల్లో ఉండాల్సి వచ్చింది. ఇప్పుడంటే పీఆర్ టీమ్‌లు వున్నాయి. కానీ అప్పుడు నాన్నే నా వెంట ఉండేవారు. ఎక్కడికి వెళ్లాలన్నా నాన్న పర్మిషన్ తీసుకోవాల్సి వచ్చేది. కథలు చెప్పడానికి ఎవరైనా వచ్చినా వాళ్లు ముందుగా నాన్ననే కలవాల్సి వచ్చేది. నేను తెలుగులో నటించిన రెండు సినిమాల్లోనూ సెకెండ్ హీరోయిన్ గానే చేశా. రెంటింటిలోనూ నా పాత్ర చనిపోతుంది. ఈ సినిమాలు చూసి మరో రెండు మూడు చిత్రాల్లో అలాంటి రోల్స్‌నే ఆఫర్ చేశారు. ఆ తరహా పాత్రలు చేయడం కన్నా ఖాళీగా ఉంటే బెటర్ అనిపించి సినిమాల్ని వదిలేశా" అని అన్నారు. ప్రస్తుతం తనకు నచ్చే క్యారెక్టర్ ఆఫర్ చేస్తే మళ్లీ సినిమాల్లో నటిస్తా అని ఆమె తెలిపారు.

# మా సినిమాకు రావద్దు..



ఏ దర్శకనిర్మాత అయినా.. తమ సినిమా అందరూ చూడాలని కోరుకుంటారు. కానీ.. ఈ దర్శకనిర్మాతలు ముందే వార్నింగ్ ఇస్తున్నారు. కారణం.. ఈ సినిమాకు వచ్చిన సెన్సార్ సర్టిఫికేట్ అలాంటిది మరి. తమ సినిమాకి 'A' సర్టిఫికేట్ రావడంపై 'తంత్ర' టీమ్ వెరైటీగా రియాక్ట్ అయ్యింది. మా సినిమాకి పిల్ల బచ్చాలు రావద్దని హెచ్చరిస్తూ 'A' ని పెద్దగా హైలైట్ చేస్తూ పోస్టర్ రిలీజ్ చేసింది చిత్ర బృందం. నిజానికి ఇదొక సరికొత్త క్రియేటివ్ ప్రమోషనల్ స్ట్రాటజీ అని చెప్పుకోవాలి. అలానే తమ సినిమా మంచి హర్రర్ ఎలిమెంట్స్‌తో థ్రిల్ చేస్తుందని కాన్ఫిడెంట్‌గా ఉన్న మేకర్స్.. చిన్నపిల్లలు రావద్దని వారిస్తూ.. వార్నింగ్ ఇస్తున్నారు.

ఈ ప్రమోషనల్ స్ట్రాటజీ.. నిజంగానే మంచి స్పందనను రాబట్టుకుంటోంది. ఈ వార్నింగ్.. అంతా ఈ సినిమా గురించి మాట్లాడుకునేలా చేస్తుంది. ఇప్పటికే రిలీజైన చిత్ర టీజర్, సాంగ్స్ మంచి స్పందన రాబట్టుకోగా.. తాజాగా మేకర్స్ వదిలిన వార్నింగ్ పోస్టర్ మరింతగా.. ఈ సినిమాపై అంచనాలను పెంచేస్తోంది. హీరోయిన్ అనన్య నాగళ్ల పల్లెటూరి అమ్మాయిగా, క్షుద్రపూజలకి గురైన బాధితురాలిగా టీజర్‌లో కనపడితే.. 'ధీరే ధీరే' సాంగ్‌లో అందమైన ప్రియురాలిగా కుర్రాళ్ల మనసుల్ని కొల్లగొడుతోంది. అనన్య నాగళ్లకి జోడీగా శ్రీహరి ఫ్యామిలీ నుంచి వచ్చిన ధనుష్ రఘుముద్రి.. ఈ సినిమాకు మరో ప్రత్యేక ఆకర్షణకానున్నాడు.

వీరే కాకుండా 'మర్యాదరామన్న' ఫేం సలోని, టెంపర్ వంశీ, మీసాల లక్ష్మణ్ ఈ హార్ట్‌హిట్టింగ్ హర్రర్ డ్రామాకి తమదైన గాఢతని తీసుకొచ్చారని దర్శకుడు శ్రీనివాస్ గోపిశెట్టి తెలుపుతున్నారు. మారుమూల శ్రీకాకుళం జిల్లాలోని ఒక గ్రామం నుంచి వచ్చిన ఈ దర్శకుడు వాల్ట్‌డిస్నీలో పనిచేసే స్థాయికి ఎదిగి, సినిమా తీయాలన్న తన లక్ష్యాన్ని 'తంత్ర'తో సాధించారు. ఫస్ట్ కాపీ మూవీస్, బి ద వే ఫిల్మ్స్ బ్యానర్స్ సంయుక్తంగా రూపొందించిన ఈ సినిమా ట్రైలర్‌ని త్వరలోనే విడుదల చేస్తామని నిర్మాతలు నరేష్ బాబు, రవి చైతన్య తెలిపారు.

# చరిత్ర సృష్టించిన జో రూట్..



రాంచీ వేదికగా భారత్‌తో జరుగుతున్న నాలుగో టెస్టులో ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ సెంచరీ సాధించాడు. 219 బంతుల్లో శతకాన్ని అందుకున్నాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో తన ఖాతాలో 31వ సెంచరీ వేసుకున్నాడు. బజ్‌బాల్ ఆటను వదిలేసి జాగ్రత్తగా ఆడుతూ స్కోరుబోర్డు ముందుకు నడిపించాడు. తొమ్మిది ఫోర్లు బాదాడు. 119 పరుగులకే సగం వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిన జట్టును ఆదుకున్నాడు. తొలి రోజు ఆట ముగిసేసరికి జట్టు స్కోరును 302/7కి చేర్చాడు.

ఫామ్ కోల్పోయి విమర్శలు ఎదుర్కొంటున్న జో రూట్ ఎట్టకేలకు సెంచరీ సాధించాడు. ఈ క్రమంలో పలు రికార్డులు బద్దలుకొట్టాడు. ఇంగ్లండ్ క్రికెట్ చరిత్రలో 19వేల పరుగులు సాధించిన తొలి ఆటగాడిగా నిలిచాడు. మొత్తమ్మీద ఇన్నింగ్స్‌ల పరంగా 19వేల పరుగుల మార్క్‌ను వేగంగా అందుకున్న నాలుగో ఆటగాడు జో రూట్. 444 ఇన్నింగ్స్‌లో రూట్ ఈ ఘనత సాధించగా.. తొలి మూడు స్థానాల్లో విరాట్ కోహ్లి (399), సచిన్ టెండూల్కర్ (432), బ్రియాన్ లారా (433) ఉన్నారు.

అంతేగాక జో రూట్ మరో ఘనత సాధించాడు. టెస్టు చరిత్రలో భారత్‌పై పది శతకాలు బాదిన తొలి క్రికెటర్‌గా జో రూట్ చరిత్రకెక్కాడు. 52 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఘనత అందుకున్నాడు. జో రూట్ తర్వాత స్థానాల్లో స్టీవ్ స్మిత్ (9 సెంచరీలు- 37 ఇన్నింగ్స్‌లు), గ్యారీ సోబర్స్ (8 సెంచరీలు - 30 ఇన్నింగ్స్‌లు), వివ్ రిచర్డ్స్ (8 సెంచరీలు - 31 ఇన్నింగ్స్‌లు) ఉన్నారు. ఇక అన్ని ఫార్మాట్లలో టీమిండియాపై రూట్‌కు ఇది 13వ సెంచరీ. ఈ జాబితాలో అగ్రస్థానంలో ఆస్ట్రేలియా ఆటగాళ్లు రికీ పాంటింగ్, స్టీవ్ స్మిత్ ఉన్నారు. వీరిద్దరు టీమిండియాపై 14శతకాలు బాదారు.

ఇక ఫ్యాబ్-4లో అత్యధిక టెస్టు సెంచరీలు సాధించిన మూడో ఆటగాడిగా జో రూట్ నిలిచాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో విలియమ్సన్ (32), స్మిత్ (32), రూట్ (31), విరాట్ కోహ్లి (29) సెంచరీలు సాధించారు. కాగా, ప్రస్తుత అంతర్జాతీయ ఆటగాళ్లలో అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాళ్ల జాబితాలో రోహిత్ శర్మతో కలిసి రూట్ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి రోహిత్, రూట్ 47 సెంచరీలు సాధించాడు. విరాట్ కోహ్లి (80), డేవిడ్ వార్నర్ (49) టాప్-2లో ఉన్నారు.

# టీమిండియా టాప్-10 బ్యాటర్లలో జైస్వాల్



యువ సంచలనం యశస్వి జైస్వాల్ వరుస డబుల్ సెంచరీలతో క్రికెట్ ప్రేమికులను ఆకట్టుకున్నాడు. కేవలం భారతీయులు మాత్రమే కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు, మాజీ దిగ్గజాలు యశస్వి ఆటతీరుపై ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా ఈ యువ క్రికెటర్ ఓ గొప్ప గౌరవాన్ని అందుకున్నాడు. బ్రిటన్‌కు చెందిన ప్రముఖ పత్రిక ది టెలిగ్రాఫ్ ప్రకటించిన భారత అత్యుత్తమ టాప్-10 ఉత్తమ బ్యాటర్ల జాబితాలో స్థానం సంపాదించాడు.

ఓటింగ్ పద్ధతిలో అభిప్రాయాలను సేకరించి 'ది టెలిగ్రాఫ్' ఈ జాబితాను వెలువరించింది. మొత్తం 1895 ఓట్లు సంపాదించిన యశస్వి ఈ జాబితాలో పదో స్థానంలో నిలిచాడు. కెరీర్ ఆరంభంలోనే యశస్వి దిగ్గజ ఆటగాళ్ల సరసన నిలవడం విశేషం. కాగా, ఈ జాబితాలో డాషింగ్ బ్యాట్స్‌మెన్ వీరేంద్ర సెహ్వాగ్ అగ్రస్థానంలో నిలవడం విశేషం. క్రీడాభిమానులు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కంటే సెహ్వాగ్‌కు ఎక్కువ ఓట్లు వేసి అగ్ర స్థానంలో నిలబెట్టారు.

ఈ జాబితాలో వరుసగా వీరేంద్ర సెహ్వాగ్, సునీల్ గవాస్కర్, విరాట్ కోహ్లి, సచిన్ టెండూల్కర్, మొహ్మద్ అజారుద్దీన్, రోహిత్ శర్మ, వీవీఎస్ లక్ష్మణ్, రాహుల్ ద్రవిడ్, గుండప్ప విశ్వనాథ్, యశస్వి జైస్వాల్ నిలిచారు. అయితే రాహుల్ ద్రవిడ్ నిష్క్రమణ తర్వాత మూడో నెంబర్ స్థానాన్ని భర్తీ చేసి చాలా సంవత్సరాలు నిలకడగా ఆడిన పుజారాకు చోటు దక్కలేదు. రోహిత్ స్థానంలో పుజారాకు స్థానం దక్కాల్సిందని చాలా మంది అభిప్రాయపడ్డారు.

# అరంగేట్రంలోనే అదరగొట్టిన ఆకాష్ దీప్..



రాంచీలో జరుగుతున్న నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో భారత్ బౌలర్లు రెచ్చిపోయారు. టాస్ గెలిచి బ్యాటింగ్ కు దిగిన ఇంగ్లాండ్ జట్టుకు చుక్కలు చూపించారు. తన మొదటి టెస్ట్ మ్యాచ్ ఆడుతున్న ఆకాష్ దీప్ తన బౌలింగ్ తో ఇంగ్లీష్ ఆటగాళ్లకు చుక్కలు చూపించాడు. తన తొలి ఇన్నింగ్స్ లోనే మూడు వికెట్లు తీసి సంచలనం రేపాడు ఆకాష్ దీంతో నాలుగో టెస్ట్ మ్యాచ్ మొదటి రోజు లంచ్ సమయానికి ఇంగ్లండ్ జట్టు 112 పరుగులకు 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్.. తరఫున బ్యాటింగ్ కి దిగిన ఓపెనర్లు వేగంగా ఆడారు. 47 పరుగులు పూర్తి చేశారు. ఆ తరువాత ఇంగ్లండ్ బ్యాటర్లకు చుక్కలు కనిపించడం మొదలైంది. తన తొలి మ్యాచ్ ఆడుతున్న ఆకాశ్ దీప్ పది పరుగుల తేడాతో మూడు వికెట్లు కూల్చేశాడు. దీంతో 57 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది.

ఆ తరువాత జానీ బెయిర్‌స్టో - జో రూట్ జాగ్రత్తగా ఆడటం మొదలు పెట్టారు. వీరిద్దరూ 52 పరుగులు అభాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ క్రమంలో జట్టు స్కోరు వంద పరుగులు టచ్ చేసింది. ఇక లంచ్ బ్రేక్ 15 నిమిషాల్లో వస్తుందనగా.. అశ్విన్ బెయిర్ స్టోను ఎల్బీడబ్ల్యూ చేశాడు. ఆ తర్వాత స్టోక్స్‌ను జడేజా ఎల్‌బీడబ్ల్యూ చేయడంతో తొలి సెషన్ ముగిసింది. 24.1 ఓవర్లలో ఆ జట్టు 112 పరుగులకు 5 వికెట్లు కోల్పోయింది.

42 బంతుల్లో 42 పరుగులు చేసిన తర్వాత జాక్ క్రాలీ అకాష్ దీప్‌కు బలయ్యాడు. ఆకాశ్ ఇన్నింగ్స్‌లో అతడిని రెండోసారి బౌల్డ్ చేశాడు. అంతకుముందు నాలుగో ఓవర్‌లో క్రాలీ బౌలింగ్‌లో అకాష్ బౌల్డ్ అయ్యాడు. అయితే, అది నోబాల్ కావడంతో క్రాలీ బతికిపోయాడు. రెండోసారి 12వ ఓవర్లో క్రాలీని ఆకాశ్ బౌల్డ్ చేశాడు. మంచి లెంగ్త్ తో వచ్చిన బంతి స్వింగ్ యి. స్టంప్‌కు తగిలింది. దీంతో ఇంగ్లండ్ 57 పరుగుల వద్ద 3 వికెట్లు కోల్పోయింది.

# మార్చి 13 తర్వాత ఎన్నికల షెడ్యూల్

**- ఎన్నికల్లో ఏఐ వినియోగం**
**- వెల్లడించిన ఈసీ వర్గాలు**




**ఢిల్లీ:** దేశంలో సార్వత్రిక ఎన్నికల హడావుడి మొదలైంది. లోక్‌సభ ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో దేశంలోని ప్రధాన పార్టీలు సమయాత్తమవుతున్నాయి. పొత్తులు, సీట్ల సర్దుబాటు, మేనిఫెస్టో వంటి పనుల్లో బిజీగా ఉన్నాయి. కొన్ని పార్టీలైతే ప్రచారాన్ని కూడా మొదలు పెట్టేశాయి. ఇక తేదీల ప్రకటనే తరువాయి. అంతా ఈసీ ప్రకటించే ఎన్నికల షెడ్యూల్ కోసమే ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఈసీ వర్గాలు కీలక విషయాన్ని వెల్లడించాయి. మార్చి 13 తర్వాత కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల తేదీలను ప్రకటించే అవకాశం ఉందని శుక్రవారం తెలిపాయి. ఎన్నికల నిర్వహణపై ఇప్పటికే కసరత్తు పూర్తి చేసిన ఈసీ బృందం.. గత కొన్ని రోజులుగా వివిధ రాష్ట్రాల్లో పర్యటిస్తోంది. రాజకీయ పార్టీలు, స్థానిక అధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈసీ బృందం ప్రస్తుతం తమిళనాడులో పర్యటిస్తోంది. ఆ తర్వాత ఉత్తరప్రదేశ్, జమ్ము కశ్మీర్‌లలో పర్యటన చేయనుంది. ఈ రాష్ట్రాల పర్యటన మార్చి 13వ తేదీలోపే ముగియనుంది. మార్చి 13 తర్వాత ఎన్నికల షెడ్యూల్‌ను ఎలక్షన్ కమిషన్ ప్రకటించే అవకాశం ఉందని సదరు వర్గాలు వెల్లడించాయి.

**ఎన్నికల్లో ఏఐ టెక్నాలజీ వినియోగం..!**

ఈ ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగానే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగించనున్నట్లు తెలిసింది. సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల నుంచి తప్పుడు సమాచారాన్ని, అభ్యంతరకర సమాచారాన్ని తొలగించడానికి ఈ టెక్నాలజీని ఉపయోగించనున్నట్లు తెలుస్తోంది. సమాచారాన్ని తొలగించేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. ఎన్నికలు జరిగే సమయంలో సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం ఉంటే ఆ కంటెంట్‌ను ఏఐ సాయంతో వెంటనే తొలగిస్తారు. ఒక వేళ ఏదైనా రాజకీయ పార్టీ లేదా.. నాయకుడు తరచూ నిబంధనలను ఉల్లంఘించినట్లైతే.. ఈసీ సీరియస్ యాక్షన్ తీసుకుంటుంది. సదరు అకౌంట్‌ను బ్లాక్ చేయాలని ఆ సామాజిక మాధ్యమాన్ని ఆదేశిస్తుంది.

# కాల్పుల్లో మృతి చెందిన రైతు కుటుంబానికి నష్ట పరిహారం

**- కోటి రూపాయల నగదు, ప్రభుత్వ ఉద్యోగం**
**- ప్రకటించిన పంజాబ్ ముఖ్యమంత్రి**



**న్యూఢిల్లీ:** ఈనెల 21వ తేదీన కన్నౌరి బోర్డర్ వద్ద జరిగిన కాల్పుల్లో మృతిచెందిన రైతు శుభ్‌కరణ్ సింగ్ కుటుంబానికి పంజాబ్ సీఎం భగవంత్‌మాన్ సింగ్ నష్టపరిహారాన్ని ప్రకటించారు. కోటి రూపాయల నగదుతో పాటు కుటుంబసభ్యులకు ఒక ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు. శుభ్‌కరణ్ మృతికి కారణమైన పోలీసుపై చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. రైతు శుభ్‌కరణ్ పబ్లిసిటీ కోసం ఆందోళనల్లో పాల్గొనేందుకు రాలేదని, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర డిమాండ్ చేసేందుకు వచ్చినట్లు సీఎం భగవంత్‌మాన్ వెల్లడించారు. రైతులకు పంజాబ్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన అన్నారు. రాష్ట్రపతి పాలన విధిస్తామని మమ్మల్ని బెదిరిస్తున్నారని, ఆ బెదిరింపులకు తానేమీ బెదిరేది లేదన్నారు. మరో శుభ్‌కరణ్ మృతిచెందకుండా చూస్తానని సీఎం భగవంత్‌మాన్ అన్నారు. మమ్మల్ని బెదిరించడానికి ముందు మణిపూర్, నుహ్ గురించి ఆలోచించాలన్నారు. శాంతి భద్రతలు సన్నగిల్లడానికి హర్యానా పోలీసులే కారణమని తెలిపారు. ఎవరికీ ఎటువంటి ట్రబుల్ ఇవ్వడం లేదన్నారు. తమ అహంకారాన్ని పక్కన పెట్టి, రైతుల డిమాండ్లను పూర్తి చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# కాంగ్రెస్‌లోనే కమల్ నాథ్..!

**- రాహుల్ గాంధీ యాత్రకు మద్దతివ్వాలని పిలుపు**



**భోపాల్:** మాజీ ముఖ్యమంత్రి, మధ్యప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కమల్ నాథ్ బిజెపిలోకి చేరుతున్నారంటూ ఇటీవల పెద్ద ఎత్తున వార్తలు విని పించాయి. ఈ వార్తలకు బలం చేకూర్చినట్లుగానే మీడియా ప్రశ్నించగా కమల్ నాథ్ ఆ వార్తలను ఖండించకపోవగా అటువంటి దేమైనా ఉంటే తానే సమాచారామిస్తానని చెప్పారు. ఈలోపు ఆయన కొడుకు నకుల్ నాథ్ తన 'ఎక్స్' ఖాతా బయోలో కాంగ్రెస్ పార్టీ పేరును తొలగించడం కూడా పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. తండ్రికొడుకులిద్దరూ పార్టీ మారుతున్నారని, బీజేపీలో చేరతారని అందరూ భావించారు. ఇటీవలి ఆయన ఢిల్లీ పర్యటన కూడా ఆయన పార్టీ మారేందుకే అనే ప్రచారం జరిగింది. కానీ ఏమైందో ఏమో కానీ కొద్ది రోజుల నుండి కమల్‌నాథ్ సైలెంట్ అయిపోయారు. పార్టీ మారుతున్నారు అనే వార్తలకు చెక్ పెట్టారు. తాజా రాహుల్ గాంధీ మా లీడర్ అంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. మధ్యప్రదేశ్‌లో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో న్యాయ యాత్రను జయప్రదం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు, పార్టీ కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. దీంతో ఇక కమల్ నాథ్ పార్టీ మారే అవకాశాలు లేవని స్పష్టమౌతోంది.

# త్వరలో కేజ్రీవాల్ అరెస్ట్..?

**- కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోవడమే కారణం - ఆప్ నేతల సంచలన ఆరోపణ**



**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను రెండు మూడ్రోజుల్లో అరెస్టు చేసే అవకాశాలున్నాయని 'ఆప్' ఆందోళన చెందుతోంది. ఢిల్లీతో సహా పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌తో ఆప్ పొత్తు కొనసాగిస్తూ పోతున్నందునే కేజ్రీవాల్‌ను అరెస్టు చేయొచ్చని ఆప్ ఎమ్మెల్యే సౌరభ్ భరద్వాజ్ శుక్రవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ అనుమానం వ్యక్తం చేశారు. కేజ్రీవాల్‌ను అరెస్టు చేసినా ఆప్-కాంగ్రెస్ పొత్తుపై ఎలాంటి ప్రభావం ఉండదన్నారు."కేంద్ర ప్రభుత్వం ఎందుకు తొందర పడుతోందనేదే అసలు ప్రశ్న. కాంగ్రెస్‌తో పొత్తు కుదుర్చుంటే అరవింద్ కేజ్రీవాల్ జైలుకు వెళ్లడం ఖాయమని బీజేపీ వాళ్లు అంటున్నారు. జైలుకు వెళ్లకుండా ఉండాలంటే కాంగ్రెస్‌తో 'ఇండియా' కూటమి భాగస్వామిగా కేజ్రీవాల్ ఉండకపోవడమే ఏకైక మార్గమని వారు చెబుతున్నారు. బీజేపీ చాలా నెర్వస్‌గా ఉందనేది చాలా స్పష్టం. కాంగ్రెస్-ఆప్ ఏ రాష్ట్రంలో పొత్తుపెట్టుకున్నా అక్కడ బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం కష్టమనే అభిప్రాయంలో ఆ పార్టీ ఉంది" అని సౌరభ్ భరద్వాజ్ అన్నారు.

ఆప్ ఎమ్మెల్యే అతిషి మార్లేనా మాట్లాడుతూ.. ఈడీ ఏడుసార్లు కేజ్రీవాల్‌కు నోటీసులు పంపిందని, ఈడీ ద్వారా కేజ్రీవాల్‌ను అరెస్టు చేయించలేకపోయిదని చెప్పారు. దీంతో ఇప్పుడు సీబీఐ ద్వారా ఆయనను అరెస్టు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని చెప్పారు. ఇందుకు సంబంధించి కచ్చితమైన సమాచారం తమకు తెలిసిందన్నారు. పొత్తులు వద్దని చెబుతున్నా తాము పొత్తులకు వెళ్తున్నామని, బెదరింపులు తాము బయపడేది లేదని అతిషి చెప్పారు. ఇరు పార్టీల మధ్య పొత్తును సంయుక్తంగానే ప్రకటిస్తామని, పొత్తుల ఖరారు తుది దశలో ఉందని ఆప్ ఎంపీ సందీప్ పాఠక్ చెప్పారు.

# రాహుల్‌కు మతి చెడింది

**- వారణాసి యువకులపై కామెంట్లను తిప్పికొట్టిన ప్రధాని మోదీ**



**వారణాసి :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారణాసిలో కొందరు యువకులు మద్యం సేవించి రహదారి మీద పడుకున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆ కామెంట్లను ప్రధాని మోదీ ధీటుగా తిప్పి కొట్టారు. వారణాసిలో శుక్రవారం నాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. 'వారణాసికి చెందిన యువత తాగి పడుకున్నారా..? అలా మాట్లాడిన వారికి మతి చెడింది. కాంగ్రెస్ యువరాజు తమ సొంత గడ్డకు చెందిన ప్రజలను అవమానించారు. అలా మాట్లాడటం తగదు. గత రెండు దశాబ్దాలుగా మోదీని తిడుతున్నారు. ఇప్పుడు వారి నిరాశ, నిస్పృహను వారణాసి యువతపై చూపిస్తున్నారు అని' మోదీ మండిపడ్డారు. ఎక్కడ రాహుల్ గాంధీ పేరును ప్రస్తావించకుండా తీవ్ర విమర్శలు చేశారు.

వారణాసి యువతకు రాహుల్ గాంధీ, ఇండియా కూటమి చేసిన అవమానాన్ని తాను ఎప్పటికీ మరచిపోలేనని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. వారణాసి యువత ప్రతిభ చూసి వారు భయ పడుతున్నారని విమర్శించారు. కాశీ, అయోధ్యలో జరిగిన అభివృద్ధి వారికి ఏ మాత్రం ఇష్టం లేదని మోదీ స్పష్టం చేశారు. కాంగ్రెస్ కబంధ హస్తల్లో ఉత్తర ప్రదేశ్ చిక్కిందని మండిపడ్డారు. అవినీతితో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉత్తర ప్రదేశ్ నిలిచిందని మండిపడ్డారు. బీజేపీ హయాంలో జరుగుతోన్న అభివృద్ధిని చూసి ఓర్వడం లేదని మోదీ విరుచుకుపడ్డారు.

కులం పేరుతో ప్రజలను రెచ్చగొట్టి, రాజకీయాలు చేస్తున్నారని ఇండియా కూటమి నేతలపై ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు ఉన్నత స్థానంలో ఉండటం వారికి ఏ మాత్రం ఇష్టం ఉండదన్నారు. దళిత, గిరిజన సామాజిక వర్గానికి చెందిన వారి పట్ల చిన్న చూపు ఉంటుందని వివరించారు. ద్రౌపది ముర్ము రాష్ట్రపతి అభ్యర్థిగా బరిలోకి దిగిన సమయంలో ఇండియా బ్లాక్ నేతలు ఏం చేశారో అందరికీ తెలుసన్నారు. కులం పేరుతో వివక్ష చూపితే మానవత్వం ఉండదని అభిప్రాయ పడ్డారు. తమ ప్రభుత్వం దళిత, గిరిజనుల కోసం ప్రవేశపెట్టిన పథకాలను కూడా వ్యతిరేకిస్తున్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్క దళిత, గిరిజన సోదరుడు, సోదరి గుర్తుంచుకోవాలని సూచించారు. ఇండియా కూటమి నేతలు కుటుంబ ప్రయోజనాల కోసం రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

# శరద్ పవార్ పార్టీ ఎన్నికల గుర్తుగా కొమ్ముబూర ఊదుతున్న మనిషి

**ముంబయి:** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ శరత్‌చంద్ర పవార్ కు కేంద్ర ఎన్నికల సంఘం పార్టీ గుర్తుగా కొమ్ముబూరతో ఉన్న ఒక వ్యక్తిని కేటాయించింది. ఈ విషయాన్ని ఆ పార్టీ అధికార ప్రతినిధి క్లయిడీ క్రాస్టో తెలిపారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఈ గుర్తుతోనే పోటీ చేస్తామని ఆయన తెలిపారు. కొమ్ముబూర ఊదుతున్న మనిషి గుర్తును నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ శరత్‌చంద్ర పవార్‌కు కేటాయించమని ఎన్నికల సంఘం ఉత్తర్వులు ఇచ్చింది. కొమ్ముబూరను మరాఠీలో తుతారి అంటారు. రాజుల కాలం నుండి నేటి రాజకీయ నాయకుల వరకు వారు ప్రవేశాన్ని చాటిచెప్పేలా కొమ్ముబూరతో శబ్దాన్ని చేస్తారు. ప్రముఖ జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత కుసుమగ్రాజ్ తుతారి పేరుతో రాసిన పద్యాన్ని ఈ సందర్భంగా శరద్‌పవార్ పార్టీ నాయకులు గుర్తు చేస్తున్నారు. "ఛత్రపతి శివాజీ ధైర్యసాహసాలకు గుర్తుగా చెప్పుకునే తుతారిను మా పార్టీ సింబల్‌గా పొందడాన్ని గర్వంగా భావిస్తున్నాం. ఛత్రపతి శివాజీ లాగానే తుతారి సింబల్‌తో మా నేత శరద్ పవార్ ఢిల్లీ పీఠాన్ని వణికిస్తారు" అని ఆ పార్టీ 'ఎక్స్'లో పోస్టు చేసింది. శరద్



పవార్ స్థాపించిన ఎన్‌సిపిలో చీలిక తెచ్చి అజిత్ పవార్ మరో ఎనిమిది మంది ఎమ్మెల్యేలను తీసుకొని ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వంలో చేరిపోయారు. ఆ తర్వాత ఎన్నికల సంఘం పార్టీ పేరును, పార్టీ సింబల్ అయిన గడియారాన్ని అజిత్ పవార్ వర్గానికి కేటాయించిన సంగతి తెలిసిందే.

## ఆల్కహాల్‌ను అధిక మోతాదులో తీసుకోవడంతో అకుల్ ధావన్ మృతి

**- వెల్లడించిన ఇల్లినాయిస్ విశ్వవిద్యాలయం**



వాషింగ్టన్: అమెరికాలో భారత సంతతి విద్యార్థి అకుల్ ధావన్ మృతికి గల కారణాన్ని ఇల్లినాయిస్ విశ్వవిద్యాలయం వెల్లడించింది. ఆల్కహాల్‌ను అధిక మోతాదులో తీసుకోవడం, గడ్డకట్టే చలిలో ఎక్కువసేపు ఉండడం వల్ల తలెత్తిన హైపోథెర్మియాతోనే అతడు మృతి చెందినట్లు ఇల్లినాయిస్ ఛాంపెయిన్ కౌంటీ కార్నర్స్ ఆఫీస్ ప్రాథమికంగా ధ్రువీకరించింది. దీనిపై లోతైన విచారణ జరుపుతున్నట్లు తెలిపింది. జనవరి 21న అకుల్ తన మిత్రులతో కలిసి క్యాంపస్‌కు సమీపంలోనే ఉన్న కెనోపి క్లబ్‌కు వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. కానీ, అక్కడి సిబ్బంది అతడి ప్రవేశాన్ని నిరాకరించారని పేర్కొన్నారు. అనేకసార్లు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించినప్పటికీ... వారు అనుమతించలేదని చెప్పారు. క్యాబ్‌లు బుక్ చేసినా... అక్కడి నుంచి వెళ్లడానికి అకుల్ నిరాకరించినట్లు పేర్కొన్నారు. సాధారణంగా ఇల్లినాయిస్‌లో జనవరి లో ఉష్ణోగ్రతలు-30 డిగ్రీల సెల్సియస్ వరకు పడిపోతుంటాయి. సిబ్బంది నిరాకరించటంతో అకుల్ క్లబ్ దగ్గరి నుంచి వెళ్లిపోయాడని పోలీసులు చెప్పారు. తర్వాత మిత్రులు అతణ్ని సంప్రదించేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని తెలిపారు. దీంతో వారిలో ఒకరు తమకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. వెంటనే గాలింపు చేపట్టగా... కొన్ని గంటల వ్యవధిలోనే మృతదేహాన్ని గుర్తించినట్లు చెప్పారు.అతడిలో హైపోథెర్మియా లక్షణాలు కనిపించినట్లు తెలిపారు.

## స్పెయిన్‌లో భారీ అగ్నిప్రమాదం

**- నలుగురి మృతి**





వాలెన్సియా: స్పెయిన్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. వాలెన్సియా సిటీలో ఉన్న రెండు అపార్ట్‌మెంట్లలో మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో నలుగురు మృతిచెందారు. 15 మంది అదృశ్యమయ్యారు. క్యాంపనార్ ప్రాంతంలో ఉన్న ఓ 14 అంతస్తుల భవంతిలో అగ్నిప్రమాదం జరిగింది. ఆ బిల్డింగ్ నుంచి మరో బిల్డింగ్‌కు మంటలు వ్యాపించాయి. బాల్కనీల్లో చిక్కుకున్న అపార్ట్‌మెంట్ వాసుల్ని అగ్నిమాపక సిబ్బంది రక్షిస్తోంది. బిల్డింగ్‌లో ఉన్న వస్తువుల వల్ల వేగంగా మంటలు వ్యాపించాయి. మంటలు అంటుకున్న బిల్డింగ్‌లో 138 ఫ్లాట్లు ఉన్నాయి. దాంట్లో 450 మంది జీవిస్తున్నారు. ఆరుగురు అగ్నిమాపక సిబ్బందితో పాటు మొత్తం 15 మంది గాయపడ్డారు. అయితే వారి పరిస్థితి నిలకడగా ఉందని అధికారులు చెబుతున్నారు. ఆచూకీలేని 15 మంది కోసం వెతుకుతున్నామని వాలెన్సియా మేయర్ మారియా జోస్ కటలా తెలిపారు. కాగా వీరిలో నలుగురు మృతి చెందారు. దాదాపు 20 మంది అగ్నిమాపక సిబ్బంది మంటల్ని ఆర్పే ప్రయత్నం చేశారు. బలమైన గాలులు వల్ల మంటలు రెట్టింపు అవుతున్నాయి. క్రేన్ల ఆధారంగా ఫైర్‌ఫైటర్లు స్థానికుల్ని రక్షిస్తున్నారు.

## ఒకదానికొకటి ఢీ కొన్న వందకు పైగా కార్లు

***పలువురికి గాయాలు***

సుజౌ: చైనాలో ప్రమాదం చోటు చేసుకుంది. ఓ హైవేపై దాదాపు వందకు పైగా కార్లు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. స్థానిక మీడియా నివేదికల ప్రకారం.. చైనాలో ప్రస్తుతం అతిశీతల వాతావరణం నెలకొంది. దీంతో విపరీతంగా మంచు పడుతోంది. సుజౌ నగరంలోని ఎక్స్‌ప్రెస్‌వేపై కూడా విపరీతమైన మంచుపడింది. రోడ్డుపై వాహనాలు కనిపించని పరిస్థితి. ఈ క్రమంలో సుజౌ ఇండస్ట్రియల్ పార్క్ సమీపంలో సుమారు 100కి పైగా కార్లు ఒకదానికొకటి బలంగా ఢీ కొన్నాయి. తీవ్రమైన వాతావరణ పరిస్థితుల కారణంగానే ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో పలు వాహనాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయాలపాలయ్యారు. రంగంలోకి దిగిన అధికారులు క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు ప్రమాదం కారణంగా ఆ రోడ్డుపై కార్లన్నీ చెల్లాచెదురుగా పడటంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. అధికారులు ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారు.

## చంద్రుడిపై దిగిన ప్రైవేట్ ల్యాండర్

50 ఏళ్ల తర్వాత అమెరికా చంద్రమండల యాత్ర



కేప్ కెనవెరాల్: అమెరికాకు చెందిన ప్రైవేటు ల్యాండర్ ఒడిస్సస్ గురువారం చంద్రుడిపై దిగింది. 1972లో అపోలో మిషన్ తర్వాత నాసా చేపట్టిన చంద్రమండల యాత్ర ఇదే కావడం గమనార్హం. తాజా ప్రయోగంతో ఒక ప్రైవేటు సంస్థ చంద్ర మండల యాత్రను తొలిసారిగా దిగ్విజయంగా చేపట్టినట్లయింది. గతవారమే ఇంట్యూటివ్ మెషీన్స్ ఈ ల్యాండర్‌తో కూడిన రాకెట్‌ను ప్రయోగించింది. ల్యాండర్ నుంచి వచ్చే సంకేతాలు బలహీనంగా ఉన్నాయని ఇంట్యూటివ్ మెషీన్స్ వెల్లడించింది. అయితే, చంద్రుడి ఉపరితలంపై దిగిందని మాత్రం ధ్రువీకరణ అయినట్లు తెలిపింది. ప్రస్తుతం దాని పరిస్థితి ఏంటి? ఏ ప్రాంతంలో ల్యాండ్ అయ్యిందనే విషయాలను మాత్రం వెల్లడించలేదు. చంద్రుడిపై దిగినట్లు ప్రకటించిన వెంటనే లైవ్ వెబ్‌క్యాస్ట్‌ను నిలిపివేశారు. ల్యాండర్ నుంచి వస్తున్న బలహీన సిగ్నల్స్‌ను ఎలా మెరుగుపర్చాలో విశ్లేషిస్తున్నామని ఈ ప్రాజెక్టు డైరెక్టర్ టిమ్ క్రెయిన్ ప్రకటించారు. ఈ ప్రయోగంతో దాదాపు 50 ఏళ్ల తర్వాత అమెరికా చంద్రమండల యాత్ర చేపట్టినట్లయింది. మరోవైపు చంద్రుడి ఉపరితలంపైకి చేరిన తొలి ప్రైవేటు కంపెనీగా ఇంట్యూటివ్ మెషీన్స్ నిలిచింది. గత నెలలో ఆస్ట్రోబోటిక్ ఆ దిశగా అడుగులు వేసినప్పటికీ.. అది విఫలమైంది. ఒడిస్సస్ ప్రయోగం కోసం ఇంట్యూటివ్‌కు నాసా 118 మిలియన్ డాలర్ల నిధులను అందజేసింది. రోదసీ యాత్రలను వాణిజ్యీకరించడంలో భాగంగా దీన్ని చేపట్టింది. దక్షిణ ధ్రువానికి 300 కిలోమీటర్ల దూరంలో ల్యాండర్‌ను దింపాలని ఇంట్యూటివ్ మెషీన్స్ లక్ష్యంగా పెట్టుకుంది. 'మాలాపెర్ట్ ఏ' అనే బిలానికి సమీపంలో అనువైన ప్రాంతాన్ని ఎంచుకొని ల్యాండయ్యేలా ప్రోగ్రామ్ చేశారు. వారం పాటు పనిచేసేలా దీన్ని రూపొందించారు.

## నావల్నీ కుటుంబ సభ్యులను పరామర్శించిన బైడెన్



కాలిఫోర్నియా: రష్యా అధ్యక్షుడు పుతిన్ రాజకీయ ప్రత్యర్థి అలెక్సీ నావల్నీ అనుమానాస్పద మృతి సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయన కుటుంబాన్ని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పరామర్శించారు. కాలిఫోర్నియాలోని ఒక హోటల్‌లో నావల్నీ సతీమణి యులియా, కుమార్తె దాశా... బైడెన్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన వారిని ఓదార్చారు. ఈ మీటింగ్ గురించి ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. 'నావల్నీ మృతి వారికి తీరని లోటు. ఆయన ధైర్యం వారిలో కొనసాగుతుంది' అని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే. నావల్నీ మృతితో రష్యాపై అమెరికా కొత్తగా మరిన్ని ఆంక్షలు విధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. తన కుమారుడి మృతదేహాన్ని రహస్యంగా ఖననం చేయాలని రష్యా అధికారులు ఒత్తిడి తీసుకువచ్చారని నావల్నీ తల్లి లియుడ్మిలా వాపోయారు. ఈ మేరకు ఆమె వీడియో సందేశం విడుదల చేశారు. 'ఎలాంటి అంతిమయాత్ర లేకుండా అంతా రహస్యంగా జరగాలని అధికారులు చెప్తున్నారు' అని ఆరోపించారు. దీనిపై రష్యా నుంచి ఎలాంటి స్పందన రాలేదు. తన కుమారుడిని కడసారి చూసేందుకు అవకాశం ఇవ్వాలని ఆమె ఇప్పటికే అధ్యక్షుడు పుతిన్‌ను వేడుకున్న సంగతి తెలిసిందే.

## రష్యా సైన్యానికి సహాయకులుగా భారతీయులు

***యుద్ధానికి దూరంగా ఉండాలని విదేశాంగ శాఖ సూచన***



ఢిల్లీ: భారత్ నుంచి దాదాపు 100 మంది యువకులను మోసపూరితంగా రష్యాకు తరలించి ఉక్రెయిన్‌తో యుద్ధంలోకి దింపారన్న వార్తలపై భారత ప్రభుత్వం స్పందించింది. శుక్రవారం విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ... కొందరు భారతీయులు అక్కడి సైనికులకు సహాయకులుగా ఉండేందుకు అంగీకరిస్తూ కాంట్రాక్టులపై సంతకాలు చేసినట్లు తెలిసిందన్నారు. ఈవిషయంపై తాము మాస్కోతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. అక్కడ పనిచేస్తున్న భారతీయులను విడుదల చేయించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. ఆ సమయంలో భారతీయులు ఉక్రెయిన్-రష్యా యుద్ధానికి దూరంగా ఉండాలని కోరుతున్నట్లు జైస్వాల్ చెప్పారు. మరోవైపు ఏఐఎంఐఎం నేత అసదుద్దీన్ ఓవైసీ కూడా ఈ అంశాన్ని ఇప్పటికే విదేశీ వ్యవహారాల శాఖ దృష్టికి తీసుకొచ్చారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మొత్తం 12 మంది యువకులు దళారుల మాటలు విని మోసపోయి రష్యాకు వెళ్లారని తెలిపారు. వారిలో తెలంగాణ వాసులు ఇద్దరు ఉన్నట్లు పేర్కొన్నారు. మిగిలినవారు కర్ణాటక, గుజరాత్, కశ్మీర్, యూపీలకు చెందినవారన్నారు. రష్యాలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ వీరందరినీ ఏజెంట్లు మోసం చేశారని ఆరోపించారు. బాధిత కుటుంబాలు తనకు మొరపెట్టుకోవడం తో మంత్రి జైశంకర్‌తో పాటు రష్యాలో భారత రాయబారికి కూడా లేఖలు రాశానన్నారు. ప్రభుత్వం చొరవ చూపి వారిని స్వస్థలాలకు తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రముఖ ఆంగ్లపత్రిక ది హిందూ కూడా ఈ అంశంపై ఇప్పటికే కథనం ప్రచురించింది. దీనిని ఓవైసీ తన ఎక్స్‌లో పోస్టు చేశారు. మీడియా కథనాల ప్రకారం ప్రస్తుతం అక్కడ చిక్కుకుపోయిన భారతీయులు మరియుపోల్, ఖర్కీవ్, రోస్తోవ్ ఆన్ డాన్ వంటి చోట్ల ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో కొందరు యుద్ధంలో గాయపడినట్లు వార్తలొస్తున్నాయి. ఈ అంశంపై కర్ణాటక కాంగ్రెస్ మంత్రి ప్రియాంక్ ఖర్గే స్పందిస్తూ వీరందరినీ కొందరు దళారులు అక్కడికి పంపారని తెలిపారు. వాగ్నర్ కిరాయి సైన్యంలో ఈ యువకులను చేర్చారని చెప్పారు. మన పొరుగు దేశమైన నేపాల్ నుంచి కూడా భారీసంఖ్యలో యువకులు రష్యాకు వెళ్లి సైన్యంలో చేరారు. వీరి సంఖ్య 200కు పైగానే ఉంటుంది. ఆరుగురు నేపాలీలు ఇప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. తమ పౌరులను సైన్యంలో చేర్చుకోవద్దని ఇప్పటికే నేపాల్ ప్రభుత్వం మాస్కోకు విజ్ఞప్తి చేసింది.

## రష్యాపై అమెరికా భారీ ఆంక్షలు

**- 500 మంది వ్యక్తులు, సంస్థలు లక్ష్యం**




వాషింగ్టన్: ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రకటించి రెండేళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని యుఎస్ రష్యాపై శుక్రవారం భారీ ఆంక్షలను విధించింది. మాస్కోపై ఒత్తిడి పెంచడంలో భాగంగా ఆ దేశానికి చెందిన 500 మంది వ్యక్తులు, సంస్థలపై ఆంక్షలను జారీ చేసింది. మిర్ చెల్లింపుల వ్యవస్థ, రష్యా ఫైనాన్స్ సంస్థలు, మిలటరీ పరిశ్రమలు, భవిష్యత్తు విద్యుత్ ఉత్పత్తిలను లక్ష్యంగా చేసుకొని ఆంక్షలను జారీ చేసింది. నావల్నీ మరణానికి కారణమైన అధికారులు కూడా ఈ జాబితాలో ఉన్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధానికి, నావల్నీ మరణానికి రష్యాను బాధ్యురాల్ని చేస్తూ ఈ ఆంక్షలు విధించినట్లు అమెరికా అధ్యక్షుడు బైడెన్ తెలిపారు. రష్యా విదేశీ దుందుడుకు చర్యలకు, అంతర్గత అణిచవేతకు పుతిన్ భారీ మూల్యం చెల్లించేలా ఆంక్షలు విధించబడ్డాయని బైడెన్ పేర్కొన్నారు. ఉక్రెయిన్‌కు అమెరికా ఆయుధాలతోపాటు ఇతర విషయాల్లో మరింత సాయం చేయాలని కూడా భావిస్తోంది. యుఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ రష్యాకు చెందిన 300 మందికి పైగా వ్యక్తులు, సంస్థలను టార్గెట్ చేయగా స్టేట్ డిపార్ట్‌మెంట్ 250 మందిని లక్ష్యంగా చేసుకొని ఆంక్షలు విధించారు. మరోవైపు వాణిజ్య శాఖ 90 కంపెనీలను ఆంక్షలు జాబితాలో చేర్చింది. యుద్ధం ప్రారంభమయి ఏడాది పూర్తయిన సందర్భంలో 200 మంది వ్యక్తులు, సంస్థలతోపాటు 90 కంపెనీలను లక్ష్యంగా చేసుకుని ఆంక్షలు విధించారు.


జగన్ కోసం మరో రెండు హెలికాప్టర్లు
ఒక్కో హెలికాప్టర్ అద్దె
నెలకు 2 కోట్లు
ఇప్పటికే స్పెషల్ ఫ్లైట్.. స్పెషల్ హెలికాప్టర్లు
అయినా
జగన్ పేదవాడే